నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
1
నల్లగొండ
బుధవారం సెప్టెంబర్ 25 , 2024 www.navatelangana.com

గిరిజన గురుకుల డిగ్రీ మహిళా కళాశాలలో 25న స్పాట్ కౌన్సిలింగ్

నవతెలంగాణ -దేవరకొండ

దేవరకొండ గిరిజన గురుకుల సంక్షేమ మహిళ డిగ్రీ కళాశాలలో డిగ్రీ ప్రథమ సంవత్సర ప్రవేశాల కోసం ఇంటర్ పూర్తి చేసిన గిరిజన విద్యార్థినులకు స్పాట్ అడ్మిషన్లు నిర్వహించనున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ ఎస్ .శ్వేత మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 25 వ తేదీ నుండి 27 వ తేదీ వరకు వర స్పాట్ అడ్మిషన్స్ జరుగుతాయని ఆసక్తిగల ఎస్టీ విద్యార్థినులు స్పాట్ కౌన్సిలింగ్ కి హాజరుకావాలని కోరారు. అన్ని ఒరిజినల్ సర్టిఫికెట్స్ ,బోనో ఫైడ్, 10 ఫోటోలు, ఆధార్ కార్డు, తీసుకొని రావాలని కోరారు.

గండి పడిందా.. పంట పొలాలు గంగపాలు



నిండుకుండలా ప్రవహిస్తున్న సాగర్ ఎడమ కాలువ కట్ట ఎన్నెస్పీ అధికారుల పర్యవేక్షణ లోపం వల్ల కంపచెట్లతో కోతకు గురై ప్రమాద భరితంగా ఉంది. మండలంలోని సాగర్ ఎడమ కాలువ 68వ కిలోమీటర్ వద్ద కోతకు గురై ప్రమాదకరంగా ఉంది. వచ్చే వర్షాలకు గండి మరింత పెద్దదిగా మారి గండి పడే అవకాశం ఉందని స్థానిక రైతులు వాపోతున్నారు. గండి పడినట్లయితే పంట పొలాలు దెబ్బతినడంతో పాటు పక్కనే ఉన్న తడకమళ్ల చెరువుకు ప్రమాదం పొంచి ఉన్నట్లు ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వెంటనే కాలువకట్టను పరిశీలించి కోతకు గురైన కట్టను మరమ్మతు చేయాలని కోరుతున్నారు.

నవతెలంగాణ రిపోర్టర్ ,పోతురాజు నాగయ్య వేములపల్లి

మిర్యాలగూడను ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుదాం

- ఎమ్మెల్యే బిఎల్ ఆర్

నవతెలంగాణ-మిర్యాలగూడ



తెలంగాణలో మిర్యాలగూడను ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుదామని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు.మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ సిబ్బందితో మంగళవారం ప్రత్యేకంగా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోనే మిర్యాలగూడ మున్సిపాలిటీని నెంబర్ వన్ గా తీర్చిదిద్దాలని, దీనికి అందరూ సహకారం అందించాలని కోరారు. మున్సిపల్ సిబ్బందికి సమస్యలు ఉంటే తమకు నేరుగా చెప్పాలని సబ్ కలెక్టర్ నారాయణ అమిత్ సహకారంతో వాటిని పరిష్కారం కోసం కృషి చేస్తానని చెప్పారు.మున్సిపాలిటీలో గతంలో జరిగిన తప్పిదాలను మరల పునరావృతం కాకుండా చాలా పకడ్బందీగా నిర్వహించాలన్నారు.గాంధీ జయంతి సందర్భంగా స్వచ్ఛభారత్ కార్యక్రమం ఘనంగా నిర్వహించాలని కోరారు. బతుకమ్మ ఉత్సవాల్లో ఆడపడుచులకు ఇబ్బంది లేకుండా చూడాలని సూచించారు. సబ్ కలెక్టర్ అమిత్ నారాయణ మాట్లాడుతూ మున్సిపల్ సిబ్బంది సమస్యలను ప్రత్యేకంగా చొరవ తీసుకొని పరిష్కారాన్ని కృషి చేస్తామన్నారు. అనంతరం విభాగాల వారీగా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ యూసుఫ్, డీఈ వెంకన్న, సానిటరీ ఇన్‌స్పెక్టర్ వెంకటరమణ పర్యావరణ ఇంజనీర్ శ్వేత, రెవెన్యూ అధికారి జ్ఞానేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

నల్గొండకు రెండు తహసీల్దార్ కార్యాలయాలు అవసరం

- ప్రతిపాదనలు పంపండి
- త్వరలో ధరణి స్థానంలో భూమాత
- మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

నవతెలంగాణ- నల్గొండ కలెక్టరేట్



నల్గొండ పట్టణం, గ్రామీణ ప్రాంతాలకు వేర్వేరుగా తహసీల్దార్ కార్యాలయాల ఏర్పాటు అవసరమని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. ఇందుకుగాను ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించాలని కలెక్టర్ సి. నారాయణరెడ్డిని ఆదేశించారు. మంగళవారం తహసీల్దార్ కార్యాలయంలో 117మంది లబ్ధిదారులకు ఆయన కళ్యాణలక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ నల్గొండ నియోజకవర్గానికి సంబంధించి ఇంకా 200 కల్యాణ లక్ష్మి చెక్కులు పెండింగ్ లో ఉన్నాయని, వెంటనే వాటిని పంపిణీ చేసేందుకు చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. నల్గొండ జనాభా రెండు లక్షలు దాటడం, ప్రస్తుత తహసీల్దార్ కార్యాలయంపై పని ఒత్తిడి, కనగల్, తిప్పర్తి మండలాల నుండి నల్గొండ తహసీల్దార్ పరిధిలో గ్రామాలు కలవడం, నల్గొండ జిల్లా కేంద్రం కావటం, వీటన్నింటిని దృష్టిలో ఉంచుకొని నల్గొండ పట్టణం, గ్రామీణ ప్రాంతాలకు వేర్వేరుగా తహసీల్దార్ కార్యాలయాలను ఏర్పాటు చేయాల్సిన అవసరముందన్నారు. నల్గొండకు ప్రత్యేక తహసీల్దార్ కార్యాలయం ఏర్పాటుకు ప్రభుత్వానికి వెంటనే ప్రతిపాదనలు పంపించాలని కలెక్టర్ సి.నారాయణ రెడ్డిని ఫోన్ ద్వారా ఆదేశించారు. ప్రస్తుత తహసీల్దార్ కార్యాలయాన్ని రూ.25 లక్షల ఎంఎల్‌ఏ, ఎస్‌డిఎఫ్ నిధులతో పూర్తిస్థాయిలో ఆధునీకరించేందుకు చర్యలు చేపట్టాలని ఆదేశాలు జారీ చేశారు. అవసరమైన సౌకర్యాలు అన్నింటిని కల్పించాలని, ఇందుకు అంచనాలను రూపొందించాలని పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు.

ధరణి పరిష్కారంలో ముందు వరుసలో నల్గొండ...

జిల్లాలో ధరణి దరఖాస్తుల పరిష్కారం బాగుందని, రాష్ట్రంలోనే నల్గొండ జిల్లా ధరణి దరఖాస్తుల పరిష్కారంలో ముందు ఉందని తెలిపారు. ముఖ్యంగా గత ప్రభుత్వ హయాం నుండి జిల్లా వ్యాప్తంగా 27,000 దరఖాస్తులు పెండింగ్‌లో ఉండగా, జిల్లా కలెక్టర్ చొరవతో వాటిని పరిష్కరించి ఆ సంఖ్యను 4000 కు తీసుకొచ్చినట్టు తెలిపారు. ప్రత్యేకించి ల్గొండ తహసీల్దార్ కార్యాలయానికి సంబంధించి 1400 దరఖాస్తులలో 1100 ఇదివరకే పరిష్కరించినట్టు తెలిపారు. త్వరలో ధరణి స్థానంలో భూమాత పథకాన్ని తీసుకొస్తున్నట్టు తెలిపారు. మంత్రి వెంట ఇన్‌చార్జి ఆర్డీఓ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ శ్రీదేవి, నల్గొండ తహసీల్దార్ శ్రీనివాస్, మున్సిపల్ చైర్మెన్ బుర్రి శ్రీనివాసరెడ్డి, ప్రజాప్రతినిధులు, అధికారులు ఉన్నారు.

రోడ్లకు మరమ్మతులు వెంటనే చేపట్టాలి

- సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు తుమ్మల వీరారెడ్డి

నవతెలంగాణ- కట్టంగూర్



మండలంలోని కల్మేర నుండి నార్కట్ పల్లి మండలం షాపల్లి వరకు ఉన్న రోడ్డు గుంతల మయమై ప్రజల రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఏర్పడుతుందని రోడ్డును మరమ్మత్తులు వెంటనే చేపట్టి ఆగిపోయిన బస్సులు పునరుద్ధరించాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు తుమ్మల వీరారెడ్డి డిమాండ్ చేశారు.మంగళవారం మండలంలోని పరడ గ్రామం లో ఆ పార్టీ 20వ శాఖ మహాసభ అమరవీరుల స్మారక భవనంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కల్మేర నుండి షాపల్లి ఎక్స్ రోడ్ వరకు వేల గుంతలు పడి రోడ్డు అస్తవ్యస్తంగా తయారైందని మరమ్మతులు చేపట్టాలని అనేకమార్లు అధికారులకు , ప్రజా ప్రతినిధులకు విన్నవించినా ఎలాంటి స్పందన లేదన్నారు. రోడ్డు మరమ్మతులు చేపట్టి ఆగిపోయిన నల్లగొండ నుండి నక్కలపల్లి వరకు ఆర్టీసీ బస్సులు పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. అంతకుముందు సీనియర్ సభ్యులు మానవ లింగయ్య జెండా ఆవిష్కరించారు. ఆ పార్టీ అఖిలభారత ప్రధాన కార్యదర్శి సీతారామ్ ఏచూరి, సీనియర్ నాయకులు అనంతరామ శర్మ రాసముల్ల రామచంద్రం, అమరవీరులకు నివాళు లర్పించారు.అనంతరం నూతన గ్రామ శాఖ కమిటీని ఎన్నుకున్నారు. శాఖ కార్యదర్శిగా కాసర్ల భిక్షం రెడ్డి, సహాయ కార్యదర్శిగా దండెంపల్లి నరసింహ లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సమావేశంలో ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు గంజి మురళీధర్, దండెంపల్లి సత్తయ్య, మండల కార్యదర్శి పెంజర్ల సైదులు, మండల కమిటీ సభ్యులు కొండూరు సత్తయ్య, చెడిపల్లి అయ్యన్న, కొండూరు లింగయ్య, కస్పరాజు పిచ్చయ్య, దూదిమెట్ల గురువయ్య, పోతరాజు లింగయ్య పాల్గొన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీలను అమలు చేయాలి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు కందాల ప్రమీల

నవతెలంగాణ -నకిరేకల్



కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన ఆర్ గ్యారంటీ పథకాలను వెంటనే అమలు చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు కందాల ప్రమీల డిమాండ్ చేశారు. మంగళవారం పట్టణంలోని పన్నాల గూడెం 6, 7వ శాఖల మహాసభలు పన్నాల శశికళ, సరికొండ శివ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకొచ్చి 9 నెలలు గడుస్తున్న నేటికి ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను పూర్తిస్థాయిలో అమలు చేయలేదన్నారు. రాష్ట్రంలో 40 లక్షల కుటుంబాలు రేషన్ కార్డు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇందిరమ్మ పథకం కింద ఇండ్లు నిర్మిస్తామని, ఇంటి నిర్మాణానికి ఐదు లక్షలు ఇస్తామని మాయమాటలు చెప్పారని పేర్కొన్నారు. ప్రభుత్వ భూములలో వ్యవసాయం చేసుకుంటున్నా రైతులకు పాస్ పుస్తకం ఇవ్వాలన్నారు. అనంతరం ఆరవ శాఖ కార్యదర్శిగా చెన్న బోయిన నాగమణి, ఏడవ శాఖ కార్యదర్శిగా సరికొండ శివ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ పట్టణ కార్యదర్శి ఒంటెపాక వెంకటేశ్వర్లు, మాజీ ఎంపీపీ సుంకి మనమ్మ, నాయకులు చిన్నబోయిన నాగమణి, బి ఇందిరా, బి సైదులు, కే స్వరూప, ఆర్ ఇందిరా, శారద, సైదిరెడ్డి, జి బాలస్వామి, సుంకి శోభన్, సత్తమ్మ పాల్గొన్నారు.

వెదజల్లే పద్ధతి సాగుతో అధిక దిగుబడులు

నవ తెలంగాణ- కేతపల్లి



వరి వెదజల్లే పద్ధతులతో అధిక దిగబడులు పొందవచ్చని పెద్దపల్లి మండల వ్యవసాయ అధికారి డీ పురుషోత్తం అన్నారు. మంగళవానం మండలం లోని బొప్పారం గ్రామంలో ఐసిఏఆర్ భారతీయ వరి పరిశోధన సంస్థ, రాజేంద్ర నగర్ ఆధ్వర్యం లో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సీఎస్ఆర్ ఫండ్ సహకారంతో నేరుగా విత్తే పద్ధతి వరి సాగు పై చేసే రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ అదేవిధంగా వరిసాగు లాభసాటిగా చేసుకోవటానికి యాంత్రీకరణ లో భాగంగా డ్రోన్ల ద్వారా క్రిమి సంహారకాల పిచికారి ప్రదర్శన కూడా చేశారు. కార్యక్రమంలో టెక్నికల్ ఆఫీసర్ టి వెంకయ్య,సేవా స్ఫూర్తి ఫౌండేషన్ ప్రాజెక్ట్ మేనేజర్ రత్నాకర్, వ్యవసాయ విస్తరణాకారి నాగరాజు యంగ్ ప్రొఫెషనల్ కె. అజయ్ , డ్రోన్ ఆపరేటర్ సతీష్, గ్రామ రైతులు బయ్య రాంచేంద్రు, సుధాకర్ రెడ్డి, జాన్ రెడ్డి, మల్లయ్య,పాల్గొన్నారు.

జిల్లా మంత్రులిద్దరూ దద్దమ్మలు

- నీళ్ల విషయంలో అవగాహన లేని మంత్రులు
- జిల్లాలో పడకేసిన పాలన
- విలేకర్ల సమావేశంలో మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి

నవతెలంగాణ-మిర్యాలగూడ



ఉమ్మడి జిల్లాలో ఉన్న ఇద్దరు మంత్రులు కూడా దద్దమ్మ లాగా ఉన్నారని, కృష్ణ గోదావరి నీళ్ల విషయంలో ఇద్దరు మంత్రులకు అవగాహన లేదని, మంత్రుల నిర్లక్ష్యంతో నీళ్లన్నీ సముద్రం పాలై మన పంటలు ఎండిపోతున్నాయని మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్ రెడ్డి ఆరోపించారు. మంగళవారం స్థానిక బీఆర్ఎస్ కార్యాలయం లో ఎమ్మెల్సీ కోటిరెడ్డి, మాజీ ఎమ్మెల్యే లు నల్లమోతు భాస్కర్ రావు, తిప్పన విజయసింహా రెడ్డి లతో కలిసి విలేకరుల సమావేశంలో మాట్లాడారు. గత తొమ్మిది నెలలుగా రాష్ట్రంతో పాటు ఉమ్మడి నల్గొండ జిల్లాలో పరిపాలన పడకేసిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని తిరోగమనంలో నడుపుతున్నారని, కొత్తగా చేసిందేమీ లేకపోగా ఉన్న వ్యవస్థలను కూడా సరిగా నడపలేకపోతున్నారని ధ్వజమెత్తారు. విద్య,వైద్యం తోపాటు ప్రాజెక్టులకు నీళ్ల ఇవ్వలేకపోతున్నారని, ఉన్న వ్యవస్థలను నాశనం చేసి తెలంగాణ రాష్ట్రం అంటేనే భయపడేలా చేస్తున్నారని విమర్శించారు. ఉన్నవి కూలగొట్టడం తప్పా కొత్తవి నిర్మించే ఆలోచన, తెలివి ఈ ప్రభుత్వానికి లేదన్నారు. 60 ఏళ్లలో కాంగ్రెస్ పాలనలో ఉన్న పరిస్థితులే ఈ తొమ్మిది నెలలో పునరావృత్తమ వుతున్నాయన్నారు. ఖమ్మం జిల్లా మంత్రుల అత్యాశతోనే సాగర్ ఎడమ కెనాల్ కు రెండు చోట్ల గండి పడడం వాస్తవం కాదా అని ప్రశ్నించారు. తాము ఖమ్మంకు నీళ్లు తీసుకుపోవద్దు అనడం లేదని, తాను మంత్రిగా ఉన్నప్పుడు ఖమ్మం తో పాటు జిల్లాకు కూడా నీళ్ల అందించానని గుర్తు చేశారు. మా హయాంలో సాగర్ కాలువకు గండి పడితే ఏడు రోజుల్లో పూర్తి చేశామన్నారు. కానీ ఇప్పుడు 20 రోజులైనా దిక్కు లేదని విమర్శించారు. జిల్లా మంత్రులకు అక్రమ సంపాదన, బ్లాక్‌మెయిలింగ్ తప్ప పరిపాలన మీద సోయిలేదన్నారు. మీరు తెచ్చిన జీవో 33 వల్ల సూర్యాపేట, నల్గొండ జిల్లాలకు ఎక్కువ నష్టం వాటిల్లిందని ఆవేదన వ్యక్తంచేశారు. సుప్రీంకోర్టు లెంపకాయి వేసి అందరికి అవకాశం కల్పించాలని చెప్పి నాలుగు రోజులైనా కౌన్సిలింగ్ ప్రారంభించలేదన్నారు. ఈ ప్రభుత్వం మెడికల్ కళాశాలలో చేరే విద్యార్థులకు అవకాశం కల్పిస్తారా లేదా అని చెప్పాలన్నారు. రాష్ట్రంలో అప్పుడే పోలీసు రాజ్యం మొదలైనందన్నారు. వాళ్ల తప్పులపై ప్రశ్నించినా, సోషల్ మీడియాలో పోస్టు పెట్టినా అక్రమ కేసులు పెడుతున్నారన్నారు. చివరికి మీడియా మీద కూడా కేసులు పెట్టి బెదిరిస్తున్నారన్నారు. చట్ట ప్రకారమే పనిచేయాలని, మంత్రులు ఎమ్మెల్యేలు హుకుం జారీ చేస్తే.. తప్పుడు కేసులు పెడతామంటే ఊరుకోబోమన్నారు. అలా చేస్తేమీరు చిక్కున పడతారని, పక్క రాష్ట్రంలో ఏం జరుగుతున్నాయో అందరు చూస్తున్నారని పోలీసులను ఉద్దేశించి చెప్పారు.జిల్లా మంత్రి వెంకట్ రెడ్డి ఏమన్న పనిచేస్తుండంటే అది కేసులు పెట్టించడం తప్ప వేరే పని ఏమీ లేదన్నారు. జిల్లాలో మీరు వదిలిపెట్టి పోయిన కరువును, ఫ్లోరైసిస్ వ్యాధిని మేము రూపుమాపినం అన్నారు.రాష్ట్రంలో అందరికీ రుణమాఫీ అమలు చేయాలని, వెంటనే రైతు భరోసాని అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ నాయకులు జొన్నలగడ్డ రంగారెడ్డి, కుందూరు వీర కోటి రెడ్డి, నారాయణ రెడ్డి, బాలాజీ నాయక్, యడవెల్లి శ్రీనివాస్ రెడ్డి, రవీంద్ర నాయక్, బిక్షం తదితరులు పాల్గొన్నారు

వ్యక్తి నిర్మాణం ద్వారానే దేశ అభివృద్ధి

- రిజిస్ట్రార్ ఆచార్య అలువాల రవి

నవ తెలంగాణ- నార్కట్ పల్లి



వ్యక్తి నిర్మాణం ద్వారానే దేశ అభివృద్ధి సాధ్యమవుతుందని, ప్రతి పౌరుడు బాధ్యతగా మెలిగి దేశ సామాజిక రాజకీయ ఆర్థిక అంశాలను అర్థం చేసుకొని దేశ అభివృద్ధికి పాటుపడాలని అని మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ అలువాల రవి కోరారు ..మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో జాతీయ సేవ పథక దినోత్సవాన్ని కోఆర్డినేటర్ డా.మద్దిలేటి అధ్యక్షతన మంగళవారం జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రిజిస్ట్రార్ ఆచార్య అలువాల రవి, ప్రకృతి వ్యవసాయ ప్రేమికుడు ఏదుళ్ల అంజిరెడ్డి, ఓ ఎస్ డి ఆచార్య కొప్పుల అంజిరెడ్డి ముఖ్య అతిథులుగా విచ్చేశారు . ఈ సందర్భంగా రిజిస్ట్రార్ మాట్లాడుతూ విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ బుర్ర వెంకటేశం సూచనల మేరకు బాలికల రక్షణ అభివృద్ధి, మాదకద్రవ్యాల నిర్మూలన, యాంటీ ర్యాగింగ్ స్వచ్ఛభారత్ అంశాలు ప్రతిబింబించేలా కార్యక్రమాన్ని రూపొందించినట్టు తెలిపారు.ఈ కార్యక్రమంలో కోఆర్డినేటర్ డా మదిలేటి జాతీయ ,ఏదుల అంజిరెడ్డి మాట్లాడారు. అనంతరం వివిధ కళాశాలల విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. నృత్యం, పాటలు మెహెంది అంశాలలో విద్యార్థులకు పోటీలు నిర్వహించారు. అనంతరం గెలుపొందిన అభ్యర్థులకు సర్టిఫికెట్లు ,బహుమతులను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్పిఓలు డా రామచంద్రుడు, నేలకంఠం, సైదులు నాగరాజు, సుధాకర్ పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

- **క్లాక్‌టవర్ :** పట్టణ కేంద్రంలో గొల్లగూడ, పెద్ద బండ 42వ వార్డులో మంగళవారం కంఠమహేశ్వర స్వామి సురమాంబ దేవి అమ్మవారి బోనాల పండుగ నిర్వహించారు. బోనాలను ఊరేగింపుగా తీసుకొని నైవేద్యాన్ని సమర్పించారు. ఈ కార్యక్రమంలో పబ్బు సాయి సందీప్ గౌడ్ కౌన్సిలర్, మొగుళ్ళ సైదులు, అధ్యక్షులు, డాక్టర్ శేఖర్ గౌడ్, నల్ల నరసింహా గౌడ్, మల్లేష్ గౌడ్ సముద్రాల సైదులు గౌడ్ సముద్రాల నరసింహ గౌడ్ సముద్రాల శంకర్ గౌడ్ కొల్లు సైదులు గౌడ్ చింతల బిక్షపతి చింతల గణేష్ కొత్త అశోక్ సముద్రాల నరేష్ సముద్రాల రాజు సముద్రాల వెంకన్న సముద్రాల శేఖర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.
- **వేములపల్లి :** పోషణ మాసం కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రంలోని జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం విద్యార్థులకు ఐసిడిఎస్ ఆధ్వర్యంలో పోషక ఆహారంపై విద్యార్థినిలకు అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సూపర్వైజర్ రజిని పోషకాహారంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పి హెచ్ ఎస్ భాగ్యలక్ష్మి, ప్రధానోపాధ్యాయులు బి రమేష్, టీచర్స్ ప్రభాకర్ రెడ్డి, వెంకట్ రెడ్డి, ఉపేందర్ ,యాదమ్మ, శాంతకుమారి ,నాగశ్రీ, నాగమణి ,సుధాకర్, అనుష, అంగన్వాడీ టీచర్స్ రోజా, పద్మ ,శశికళ ,శోభారాణి, ఏఎన్ఎం శైలజ, కవిత, ఆశ విఙ్ఞేశ్వరి పాల్గొన్నారు.
- **శాలిగౌరారం :** గర్భిణులు పోషక విలువలున్న చిరుధాన్యాలను ఆహారంగా తీసుకొని రక్తహీనతను అధిగమించాలని మండల వైద్యాధికారి డాక్టర్ సూర్య శిల్ప అన్నారు. మంగళవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో 8వవారం గర్భిణులకు పౌష్టికాహారాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో పౌష్టికాహార గుజలాల్ శేఖర్ బాబు-రమణ దంపతులు సూపర్ వైజర్లు దయామణి, మరియా, లయన్స్ క్లబ్ చార్టర్ ప్రసిడెంట్ బుడిగె శ్రీనివాసులు,క్లబ్ సభ్యులు దునక వెంకన్న, రామడుగు వెంకట్రామ శర్మ, వావిలాల రామలింగయ్య శర్మ, దామెర్ల శ్రీనివాస్,మద్ది వెంకటరెడ్డి, ఎఎన్ఎం లు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.
- **మర్రిగూడ :** మండలంలోని కుదాభక్షపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం ఐసిడిఎస్ ఆధ్వర్యంలో పోషణ మాసం కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా కిశోర బాలికలకు పోషకాహార ప్రాముఖ్యత , రక్తహీనత వలన కలిగే నష్టాల గురించి అవగాహన కల్పించారు. వైద్య సిబ్బంది కిశోర బాలికలకు రక్తహీనత పరీక్షలు చేసి,ఐరన్ టాబ్లెట్లు పంపిణీచేశారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్లు శ్రీలత,యశోద, పాఠశాల ప్రధాన ఉపాధ్యాయురాలు రామ తులసి,ఉపాధ్యాయులు,వైద్య సిబ్బంది అంగన్వాడి టీచర్లు విగ్నేశ్వరి,విజయలక్ష్మి,సుగుణ పాల్గొన్నారు.
- **నార్కట్ పల్లి :** ఇంట్లో వాడుకునే కూరగాయలు, పండ్లు, గింజెలు, నిత్యవసరాల సరుకులతో తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషక ఆహార విలువల్ని పొందచ్చని కామినేని మెడికల్ కాలేజ్ వైస్ ప్రిన్సిపాల్ డా.రంగా రావు పేర్కొన్నారు. మండల పరిధిలోని ఎల్లారెడ్డిగూడెం జెడ్పీహెచ్ఎస్, అంగన్వాడి సెంటర్లలోఆ కళాశాల ప్రిన్సిపాల్ డా. బాబాసాహెబ్ కూడగి ఆధ్వర్యంలో మంగళవారం పోషణమాస కార్యక్రమం నిర్వహించారు .అనంతరం పిల్లలకి, కౌమార బాలికలకి, బాలింతలకు, గర్భిణులకు అరటి పండ్లు,మొలకెత్తిన గింజలు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ మెడిసిన్ డిపార్ట్మెంట్ హెచ్.ఓ.డి డా.మారుతి శర్మ డా. రంగా రావు ,డాక్టర్ అశోక్ దేవ్ డా. మారుతి ప్రసాద శర్మ, డాక్టర్ అశోక్ దేవ్, డా. మోహిత్, డా.కీర్తి రెడ్డి, డా యామిని,డా శ్రీనిజ, ఓం ప్రకాష్, ప్రధానోపాధ్యాయురాలు హిమజా , సిస్టర్స్ అనూష, స్వాతి, మేరీ, కల్యాణీ, టబస్సం, అలివేలు, ఎం.ఎస్.డా బేబీ సరోజినీ, సైదులు, పరశురామ్, హెల్త్ అసిస్టెంట్స్ గడ్డం రమేష్, బద్దం నగేష్ , తదితరులు పాల్గొన్నారు.
- **మిర్యాలగూడ రూరల్ :** పట్టణంలోని మహర్షి దయానంద వృద్ధాశ్రమంలోని వృద్ధులకు పండ్లు, ఆశ్రమ నిర్వాహకులకు రూ.5వేలు లయన్స్ క్లబ్ మిర్యాలగూడ ఆధ్వర్యంలో డాక్టర్ ధరణికోట హనుమంతరావు జయంతి సందర్భంగా ఆమె భార్య మంజుల, కుటుంబ సభ్యులు అన్వేష్ అందజేశారు. కార్యక్రమంలో లింగయ్య, బిఎం.నాయుడు, శ్రీనివాస్ నాయుడు, కనకయ్య, మల్లికార్జున్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.
- **శాలిగౌరారం :** మండలంలోని వల్లాల మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ రాగిణితో పాటు 15 మంది ఉపాధ్యాయులు వివిధ పాఠశాలలకు బదిలీ అయ్యారు. మంగళవారం పాఠశాల ఆవరణలో బదిలీ పై వెళ్లిన ఉపాధ్యాయులకు ఘనంగా వీడ్కోలు సన్మాన సమావేశం పాఠశాల ప్రిన్సిపాల్ సంధ్యారాణి అధ్యక్షతన నిర్వహించారు. గ్రామ మాజీ సర్పంచ్ షేక్ ఇంతియాజ్ అహ్మద్,ఉపాధ్యాయ, సంఘాలు, లయన్స్ క్లబ్ ప్రతినిధులు ఉపాధ్యాయులను సన్మానించారు. .ఈ కార్యక్రమం లో వల్లాల మాజీ సర్పంచ్ షేక్ ఇంతియాజ్ అహ్మద్,పీఆర్‌టీయూ, యూటీఎఫ్ మండల అధ్యక్షులు పున్న శ్రీనివాస్,రవి కుమార్,లయన్స్ క్లబ్ ప్రతినిధులు మారం వేణుగోపాల్ రెడ్డి, బుడిగె శ్రీనివాసులు,ఉపాధ్యాయులు పులి చిరంజీవి, శీలం భద్రయ్య ప్రదీప్ కుమార్ తదితర ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లి దండ్రులు విద్యార్థులు పాల్గొన్నారు.
- **నకిరేకల్ :** అక్టోబర్ 12న విజయదశమి పండుగ నిర్వహించాలని శ్రీ గాయత్రి వైదిక బ్రాహ్మణ పరిషత్ నియోజకవర్గ అధ్యక్షుడు పగిడిమర్రి వెంకటేశ్వర శర్మ కోరారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ అక్టోబర్ 2న ఎంగిలిపువ్వు బతుకమ్మ, 3 న దుర్గాదేవి నవరాత్రుల ఉత్సవాలు ప్రారంభమవుతాయన్నారు. 10న దుర్గాష్టమి సద్దుల బతుకమ్మ అక్టోబర్ 31న నరక చతుర్దశి నివాళులు, ధనలక్ష్మి పూజలు, దీపావళి పండుగ, నవంబర్ 1 తేదీన కేదారేశ్వర స్వామి నోములు ఉన్నాయని పేర్కొన్నారు.
- **మిర్యాలగూడ :**గర్భిణీలు సమతుల్య ఆహారం తీసుకోవాలని ఐసిడిఎస్ సూపర్వైజర్ సిహెచ్. పద్మ అన్నారు. మంగళవారం నందిపాడు సెకండ్ సెంటర్ అంగన్వాడి కేంద్రంలో పోషణ మాసం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గర్భిణీలకు, బాలింతలకు ప్రతిరోజు గర్భిణీ స్త్రీ సమతుల్య ఆహారం తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్పీ లక్ష్మమ్మ, ఆశ నాగమ్మ అంగన్వాడి టీచర్ ఎం.నాగమణి ,గర్భిణులు, బాలింతలు ,తదితరులు పాల్గొన్నారు.



ఆయిల్ ఫామ్ సాగుకు ప్రోత్సాహం

నవతెలంగాణ-మిర్యాలగూడ

ఆయిల్ ఫామ్ సాగుకు ప్రభుత్వ ప్రోత్సాహం ఉందని నల్లగొండ జిల్లా ఉద్యానవన, పట్టు పరిశ్రమ శాఖాధికారి వివిఎస్ సాయిబాబా అన్నారు. మిర్యాలగూడ మండల పరిషత్ కార్యాలయం అవరణలోని రైతువేదికలో ఉద్యానవన, పట్టుపరిశ్రమ శాఖ, పతంజలి ఫుడ్స్ లిమిటెడ్ ఆధ్వర్యంలో ఆయిల్ ఫామ్ తోటలపై మంగళవారం నిర్వహించిన అవగాహన సదస్సులో అసిస్టెంట్ డైరెక్టర్ శ్రీనివాస్ మాట్లాడుతూ ఆయిల్ ఫామ్ సాగుకు ప్రభుత్వ సబ్సిడీ ఉందని, అదేవిధంగా మార్కెటింగ్ సౌకర్యాన్ని కల్పిస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ హార్టికల్చర్ ఆఫీసర్ నసిమా, శ్యాంసుందర్ రెడ్డి, రవినాయక్, మురళి నల్లగొండ, సూర్యాపేట జిల్లాల పతంజలి హెడ్ బి.యాదగిరి, జిల్లా మేనేజర్ రవీందర్ రెడ్డి, ఫీల్డ్ ఆఫీసర్ సుధాకర్ రైతులు పాల్గొన్నారు.

మార్కెట్‌చైర్మెన్ పదవి ఆర్యవైశ్యులకు కేటాయించాలి

నవతెలంగాణ-మిర్యాలగూడ

మార్కెట్ చైర్మన్ పదవి ఆర్యవైశ్యులకు కేటాయించాలని, ప్రముఖ రైస్ మిల్లర్ పారిశ్రామికవేత్త మాశెట్టి శ్రీనివాస్ కు చైర్మెన్ పదవి ఇవ్వాలని కోరుతూ పట్టణానికి చెందిన ఆర్య వైశ్యులు, రైస్ మిల్లర్లు, వ్యాపారస్తులు కొందరు మంగళవారం సాయంత్రం ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డికి వినతి పత్రం అందజేశారు. చైర్మెన్ పదవి కేటాయించే సమయంలో ఆర్యవైశ్యులకు అవకాశం కల్పించి న్యాయం చేయాలని, మా శెట్టి శ్రీనివాస్ సతీమణికి చైర్మెన్ పదవి ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాశెట్టి శివ, గుంటూరు వెంకటేశ్వర్లు, కర్నాటి మట్టపల్లి, పైడిమర్రి సురేష్, పైడిమరి రంగనాథ్, కుకడపు రామ్మూర్తి, కర్నాటి లక్ష్మీనారాయణ, మిల్లర్స్ అసోసియేషన్ మిర్యాలగూడ ఉపాధ్యక్షులు సంతోష్ రెడ్డి, నీలా పాపారావు, జాయిని రాములు, గణేష్, కర్నాటి ప్రసాద్, మంచుకొండ మోహన్, అరుణ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



మత విద్వేషాలను రెచ్చగొడుతున్న బీజేపీ

నవతెలంగాణ-శాలిగౌరారం



కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం యువతకు ఉద్యోగాలు కల్పించకుండా మత విద్వేషాలను రెచ్చగొడుతున్నదని డీవైఎఫ్ఐ జిల్లాకార్యదర్శి మల్లం మహేశ్ అన్నారు. మంగళవారం స్థానికంగా నిర్వహించిన ఆ సంఘం మండల సమావేశంలో అయన మాట్లాడారు. బీజేపీ ప్రభుత్వం పదేండ్ల నుండి యువతకు ఎటువంటి భవిష్యత్తు కార్యాచరణ లేకుండా వారికోసం ప్రత్యేక బడ్జెట్ కేటాయించకుండా మోసం చేసిందన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే యువతకు ఉద్యోగాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఆ సంఘం మండల నాయకులు బట్ట చిన్న సైదులు ,చలకాని కుమార్ ,చింత ప్రసాద్ బట్ట సాయి కుమార్ ,జూలూరు అరవింద్ పాల్గొన్నారు

వాటర్ ట్యాంక్‌ను కూల్చిన వారిపై చర్యలు తీసుకోవాలి

నవతెలంగాణ -చిట్యాల



మండలంలోని వట్టిమర్తి గ్రామంలో కృష్ణా వాటర్ ట్యాంక్ ను కూల్చిన వారి పై చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్, అవిశెట్టి శంకరయ్య డిమాండ్ చేశారు. నీళ్ల ట్యాంక్ సగబాగాన్ని కూల్చిన ప్రదేశాన్ని ఆ పార్టీ బృందం, గ్రామస్తులతో కలిసి పరిశీలించింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నకిరేకల్ మాజీ శాసన సభ్యులు నర్రా రాఘవరెడ్డి కోరిక మేరకు కృష్ణా వాటర్ పంపిణీ కోసం ఆనాటి రాజ్యసభ సభ్యులు పి.మధు మంజూరు చేసిన రూ.3లక్షల సహకారం తో ఈ ట్యాంక్‌తో పాటు మరో రెండు ట్యాంక్ లను నిర్మించారని తెలిపారు. గతంలో ఈ స్థలంలో మంచి నీటి చేత బావి ఉండేదని తెలిపారు.ట్యాంకును కూల్చినవారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఆ సానీకట గ్రామ శాఖ నాయకులు బూరుగు విజయకుమార్, కార్యదర్శి బూరుగు శ్రీను, నర్రా బిక్షం రెడ్డి, వివిధ పార్టీల నాయకులు నర్రా నరేందర్ రెడ్డి, బూరుగు వెంకన్న, భాస్కర్, గోపి,జాలి అంజయ్య,దండ రాంరెడ్డి, బూరుగు సత్తయ్య పాల్గొన్నారు.

2

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక

సూర్యాపేట

బుధవారం | సెప్టెంబర్ 25, 2024 | www.navatelangana.com

జెమిలీ విధానం రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధం

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మట్టిపల్లి సైదులు



నవతెలంగాణ-మోతె

జెమిలీ ఎన్నికల విధానం రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధమని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మట్టిపల్లి సైదులు అన్నారు. మంగళవారం మండల పరిధిలోని మామిళ్ళగూడెం విభాలపురం గ్రామాలలో వెంకట్‌రెడ్డి మణెమ్మ అధ్యక్షతన నిర్వహించిన గ్రామ కార్యదర్శుల ఎన్నికలో ఆయన పాల్గొని మాట్లాడారు. దేశంలో బీజేపీ ప్రభుత్వం మూడవసారి అధికారంలోకి వచ్చిన తర్వాత మాజీ రాష్ట్రపతి రామ్నాథ్ కోవింద్ నాయకత్వంలో ఉన్నంత స్థాయి కమిటీ ఒకే దేశము ఒకేఎన్నిక తీసుకురావడం వల్ల దేశంలో ఐక్యతకు ఫెడరల్ స్ఫూర్తికి విఘాతం కలిగే అవకాశం ఉన్నదని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి ములుగు గోపాల్ రెడ్డి మండల కమిటీ సభ్యులు గుంట గాని ఏసు నాగం మల్లయ్య చర్లపల్లి మల్లయ్య గుగులోతు కృష్ణ బూడిద లింగయ్య భానోతుల చిరాం నాయకులు సయ్యద్ మియా రమేష్ చారి పాల్గొన్నారు.

పారిశుధ్య కార్యక్రమాలను సక్రమంగా నిర్వహించాలి

జెడ్పీ సీఈఓ అప్పారావు



నవతెలంగాణ-అర్వపల్లి

గ్రామాల్లో పారిశుధ్య కార్యక్రమాలను సక్రమంగా నిర్వహించాలని జెడ్పీ సీఈఓ అప్పారావు అన్నారు. మండల కేంద్రంలోని జాజిరెడ్డిగూడెం గ్రామాన్ని ఆయన స్వచ్ఛత హీ సేవా కార్యక్రమంలో భాగంగా సందర్శించి పరిశీలించారు. ప్రజల ఆరోగ్యమే ముఖ్యమని ప్రతి ఒక్కరూ పనిచేయాలన్నారు. గ్రంథాలయాన్ని పల్లె దావకానను పరిశీలించారు గ్రామంలో నిర్వహించిన ర్యాలీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. అనంతరం గ్రామపంచాయతీ సిబ్బందిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి డిపిఓ నారాయణరెడ్డి, ఎండిఓ పవన్, డాక్టర్ నగేష్, ఏపీవో ఉపేందర్, కార్యదర్శి, నెహ్రూ నాయక్, ఉపాధి సిబ్బంది, వైద్య సిబ్బంది పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రభుత్వాస్పత్రి.. 100 పడకలయ్యేనా..?



- 30 పడకలకే పరిమితమైన కోదాడ ప్రభుత్వాస్పత్రి
- 16 మంది డాక్టర్లకు.. ముగ్గురితోనే కాలమెళ్లదీస్తున్న వైనం
- కుర్చీలు లేక చెట్ల కిందే సేద తీరుతున్న రోగులు
- నెల రోజుల్లో 100 పడకల ఆస్పత్రి పనులు మొదలు పెడతామన్న ముగ్గురు మంత్రులు
- ఏడు నెలలు గడుస్తున్నా ఆ ఊసే ఎత్తని దుస్థితి



ఫైల్ ఫొటో..

నవతెలంగాణ-కోదాడ టౌన్

సూర్యాపేట జిల్లా కోదాడ పట్టణంలోని 30 పడకల ప్రభుత్వ ఆసుపత్రి సమస్యలకు నిలయంగా మారి.. అరకొర వసతులతో పేదలకు నాణ్యమైన వైద్యం అందించలేని స్థితికి చేరింది. 80 వేలకు పైగా ఉన్న కోదాడ పట్టణ ప్రజలకు 30 పడకల ఆస్పత్రి సరిపోవడం లేదంటూ.. 100 పడకల హాస్పిటల్ నిర్మించాలని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే వైద్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ, నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు , కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి సమక్షంలో 30 పడకలు ఉన్న హాస్పటల్‌ను 100 పడకల ఆస్పత్రిగా మారుస్తూ.. ఫిబ్రవరి 7న రూ.26 కోట్ల వ్యయం అంచనాతో శంకుస్థాపన చేశారు. ఒక నెలలోనే వంద పడకల హాస్పిటల్ పనులు మొదలు పెడతామని ముగ్గురు మంత్రులు చెప్పి ఏడు నెలలు గడుస్తున్నా దాని ఊసే ఎత్తడం లేదు. వర్షాకాలం అవ్వడం చేత సీజనల్ వ్యాధులతో రోజు రోజుకు రోగుల సంఖ్య భారీగా పెరిగి కోదాడ ప్రభుత్వాస్పత్రిలో వైద్యం అందకపోవడంతో సూర్యాపేటకు, ఖమ్మం ప్రభుత్వ హాస్పిటల్స్‌కు వెళ్తూ.. ఇటు ప్రైవేటు హాస్పిటల్స్ చుట్టూ తిరుగుతూ, డబ్బులు గుల్ల చేసుకుంటూ అప్పుల పాలవుతున్నారు. అయిన కానీ వైద్యాధికారులు మరియు ప్రజా ప్రతినిధులు మాత్రం తమకు ఏమి పట్టనట్టుగా వ్యవహరిస్తున్నారు.

నిత్యం 350 మంది పైగా వస్తున్న రోగులు.. ముగ్గురే డాక్టర్లు

ప్రతి రోజూ ప్రభుత్వ హస్పిటల్లో 350 మందికి పైగా ఓపిలు రావడం చేత, నిత్యం ఈ వైద్యశాల రద్దీగా ఉంటోంది. దీనికి తోడు జాతీయ రహదారి పక్కనే ఉండడం వలన, రోడ్డు ప్రమాదాలు కూడా ఎక్కువగానే జరుగుతుంటాయి. ఇటు ఓపిలను మరియు రోడ్డు ప్రమాదాలలో గాయపడిన వారిని, మరియు పోస్టు మార్టం రూంలో శవపరీక్షలు సైతం చూసేందుకు, ముగ్గురు డాక్టర్లే ఉన్నారు. ఇక నైట్ డ్యూటీలో కూడా ఈ ముగ్గురు డాక్టర్లే ఉండడం, వారిలో ఒకరు సూపరింటెండెంట్ కావడం చేత ఇక రోగులను చూడడానికి డాక్టర్లకు, ఒక పెద్ద సవాల్‌గా మారింది. కొన్ని కొన్ని సందర్భాల్లో అయితే రోగులు ప్రాణాలు కూడా కోల్పోయే పరిస్థితి నెలకొంటోంది.

8 నెలలుగా నిరుపయోగంగా ఉన్న అల్ట్రా సౌండ్ స్కానర్..

ఎడాది క్రితం రూ.5 లక్షలకు పైగా ఖర్చు చేసి అల్ట్రా సౌండ్ స్కానర్‌ను ఏర్పాటు చేశారు. దీనికోసం రేడియాలజిస్ట్ కూడా నియమించి రోగులకు స్కానింగ్ సేవలు అందుబాటులోకి తీసుకవచ్చారు. ఆ తరువాత రేడియాలజిస్ట్ వేరే చోటుకు బదిలీ అవ్వడంతో 8 నెలల పాటు అల్ట్రా సౌండ్ స్కానర్ నిరుపయోగంగా మారింది. ఎవరికైనా స్కానర్ సదుపాయం కావాలంటే ప్రైవేట్ హాస్పటల్‌కి వెళ్ళాలని ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బందే సూచనలు చేయడంతో పూర్తి స్థాయిలో వైద్యం అందక రోగులు అయోమయ పరిస్థితిలో పడుతున్నారు.

అనస్తీషియా డాక్టర్ మరియు, గైనకాలజిస్ట్ లేక గర్భిణీలకు తీవ్ర అస్వస్థతలు

ఇక కోదాడ ప్రభుత్వ ఆసుపత్రికి, చుట్టూ పక్కల గ్రామాల నుంచి అత్యధికంగా, గర్భిణీ స్త్రీలు కూడా వస్తుంటారు. అయినా కానీ ఇక్కడ గైనకాలజిస్ట్ ఒక్కరూ కూడా లేకపోవడం, ఏదైనా ఆపరేషన్ చేయాలన్న మత్తు డాక్టర్ కూడా లేకపోవడంతో ఇక్కడ డాక్టర్లు కరువయ్యారు. ఇలా అరకొర వసతులతతోటి కోదాడ ప్రభుత్వ ఆసుపత్రిని నడిపిస్తూ, రోగుల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారు.

సిబ్బంది, కుర్చీల లేమితో రోగులకు తిప్పలు..

నిత్యం వస్తున్న రోగులు, వారి కుటుంబ సభ్యులతో కలిపి మొత్తం 600 మందికి పైగా రాకపోకలు జరుగుతున్న ఈ కోదాడ ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులు కూర్చునేందుకు, కనీసం కుర్చీలు లేకపోవడంతో హాస్పిటల్ బయట ఉన్న చెట్ల కింద సేద తీరుతున్నారు. ఇక ఇంత మంది ప్రజలు నిత్యం రాకపోకలు జరుగుతుంటే 20 మంది స్వీపర్లకు గాను 7 గురు స్వీపర్లే ఉండడం చేత పని భారం కూడా ఎడుగురు స్వీపర్లపైనే అదనంగా పడుతుందని స్వీపర్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ఆస్పత్రిలో సిబ్బంది కొరత ఉన్న మాట వాస్తవమే: సూపరింటెండెంట్ డాక్టర్ దశరథ నాయక్

కోదాడ ప్రభుత్వ ఆసుపత్రిలో సిబ్బంది కొరత ఉన్న మాట వాస్తవమే. ఈ విషయాన్ని పైఅధికారులకు తెలియజేశాము. అధికారులు ఇప్పటికే డాక్టర్స్ నియమకానికి నోటిఫికేషన్ కూడా ఇచ్చారు.

రైతాంగానికి బాసటగా ప్రభుత్వం

- గండి పూడ్చే పనులను పరిశీలించిన మంత్రి ఉత్తమ్
- పంటలు ఎండిపోతున్నాయని రైతులు తెలపడంతో అధికారులపై ఆగ్రహం



నవతెలంగాణ-కోదాడరూరల్

రైతాంగానికి కాంగ్రెస్ ప్రభుత్వం బాసటగా నిలుస్తోందని రాష్ట్ర భారీ నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. మంగళవారం మండల పరిధిలోని కాగిత రామచంద్రాపురం 132 కిమీ వద్ద సాగర్ ఎడమకాల్వ కట్టకు పడిన గండి మరమ్మతు పనులను ఆయన ఎమ్మెల్యే పద్మావతి రెడ్డితో కలిసి పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. పదేండ్ల బీఆర్ఎస్ ప్రభుత్వ నిర్లక్ష్యమే ప్రస్తుత సాగర్ కాలువ కట్ట గండ్లకు కారణమన్నారు. లోపభూయిష్టమైన నిర్వహణ ఫలితమే ఇంతటి నష్టం సంభవించిందని అన్నారు. లష్కర్లతో పాటు ఇంజనీర్లను, సిబ్బంది నియామకాలు చేపట్టకుండా నీటిపారుదలశాఖను నిర్వీర్యం చేసి నేడు వరదలపై బురద రాజకీయాలు చేయడం సిగ్గుచేటన్నారు. పనులలో అలసత్వం వహించిన అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. నిర్మాణ పనులు ఎందుకు ఆలస్యం జరిగిందని ప్రశ్నించారు. రైతులుకు ఇబ్బంది లేకుండా పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. పంటలు ఎండిపోతున్నాయని రైతులు తెలపడంతో అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. గండి పడిన ప్రాంతం వరకు సాగునీరు అందించాలని, తుదిదశ పనులను పూర్తి చేయటంలో ఎందుకు ఆలస్యమవుతుందని అధికారులను ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కొందరు రైతులు నీటి సరఫరా లేక తమ పంటలు ఎండిపోకున్నాయని ఆందోళన చేపట్టగా.. బుధవారం ఉదయం నీటి విడుదల చేస్తామని పేర్కొన్నారు. రెండు రోజుల్లో నీటిపారుదలశాఖకు చెందిన 700 మంది ఏఈఈలకు ముఖ్యమంత్రి నియామక పత్రాలు అందజేస్తారని, త్వరలో 1800 మంది లష్కర్లను నియమిస్తామని వివరించారు. అనంతరం 133.5 కిమీ వద్ద జరుగుతున్న పనులను పరిశీలించి ఆలస్యానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. అక్కడి నుంచి ఫోన్ లో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తో నీటి విడుదల అంశంపై మాట్లాడారు. అక్కడ నుంచి 128.24 కిలో మీటర్ వద్ద నిర్మించిన క్రాస్ బండ్ వద్దకు చేరుకుని సైఫాన్ ద్వారా దిగువకు ప్రవహిస్తున్న నీటి తీరును ఆయన పరిశీలించారు. ఈ కార్యక్రమం లో జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్, ఎన్నెస్పీ సీఈ రమేష్ బాబు, ఎస్ ఈ శివధర్మతేజ, ఈఈ రాంకిషోర్, డీఈ రఘు, ఏఈ సత్యనారాయణ, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బీ వెంకటరెడ్డి, వివిధ శాఖల అధికారులు, నాయకులు పాల్గొన్నారు.



చెడు అలవాట్లకు లోనుకావద్దు

- డీఎస్పీ శ్రీధర్ రెడ్డి



నవతెలంగాణ-మునగాల

విద్యార్థులు చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని కోదాడ డీఎస్పి శ్రీధర్ రెడ్డి సూచించారు. మంగళవారం ఆకుపాముల గ్రామ శివారులోగల మహాత్మ జ్యోతి రావు పూలే బీసీ వెల్ఫేర్ స్కూల్ మరియు జూనియర్ కాలేజ్ విద్యార్థులకు సామాజిక అంశాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మైనర్లు బైక్‌లు నడపరాదని చెప్పారు. అనుమతి లేకుండా క్యాంపస్‌ను దాటి బయటికి వెళ్లరాదన్నారు. రోడ్ల వెంట అనవసరంగా తిరగ వద్దని, చెడ్డ వ్యక్తులతో స్నేహం చేయకూడదని తెలిపారు. ఎవరైనా గంజాయిని అమ్మినా స్వీకరించినా పోలీస్‌లకి తెలియజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మునగాల ఎస్ఐ ప్రవీణ్ కుమార్, ఎపిటి గోపాల్ కృష్ణ, నవీన్, లోకే ష్, వీరయ్య, మధు, బ్రహ్మాచారి, అనిరుణ్ పాల్గొన్నారు.

పీడీఎస్‌యూ అర్ధ శతాబ్దోత్సవ కరపత్రం విడుదల

నవతెలంగాణ-సూర్యాపేట కలెక్టరేట్



పీడీఎస్‌యూ అర్ధ శతాబ్ది ఉత్సవ సభల కరపత్రాలను సంఘం జిల్లా అధ్యక్షులు పుల్లూరి సింహాద్రి మంగళవారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విడుదల చేసి మాట్లాడారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలో అక్టోబర్ 4న హైదరబాద్‌లో ఠాగూర్ ఆడిటోరియం, ఉస్మానియా యూనివర్సిటీలో 24న జరిగే పీడీఎస్‌యూ అర్ధ శతాభోత్సవ సభను పూర్వ, ప్రస్తుత కార్యకర్తలు జయప్రదం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ ప్రధాన కార్యదర్శి పిడమర్తి భరత్ పి డి.ఎస్.యు నాయకులు షారోని, పవిత్ర, రాజేశ్వరి, సౌమ్య మహేష్, నవీన్, తరుణ్, దేవదాస్ తదితరులు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి



నవతెలంగాణ-నూతనకల్

సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ ఎల్ చరణ్ నాయక్ అన్నారు. మంగళవారం మండల పరిధిలోని తాళ్ల సింగారం ఎడవల్లి ఎర్రపాడు గ్రామాలలో సీజనల్ వ్యాధులపై నిర్వహించిన అవగాహన సదస్సులో పాల్గొని మాట్లాడారు. వర్ష కాలంలో వర్షాలు పడడం వలన మన ఇంటి పరిసరాలలో నీరు నిల్వ ఉండడం వలన దోమల స్థావరాన్ని ఏర్పాటు చేసుకొని అవి కుట్టడం వలన మలేరియా, డెంగ్యూ,చికెన్ గున్యా వ్యాధి వస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్య ఆరోగ్య సిబ్బంది ఆశా కార్యకర్తలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

ఘనంగా ఎన్ఎస్ఎస్ దినోత్సవ వేడుకలు



నవతెలంగాణ-తుంగతుర్తి

మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఘనంగా ఎన్ఎస్ఎస్ దినోత్సవ వేడుకలను కళాశాల ప్రిన్సిపాల్ రాజమోహన్ రావు ఎన్ఎస్ఎస్ పిఓలు పుల్లయ్య, గణేష్‌ల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్జన దశలో జాతీయ సేవా పథకం ప్రతి విద్యార్థి జీవితానికి బంగారు భవిష్యత్తుకు పునాదులు వేస్తుందన్నారు. స్వచ్ఛతాహి సేవ కార్యక్రమంలో భాగంగా కళాశాల ఆవరణంలో పరిశుభ్రతను వాలంటీర్లచే నిర్వహించి పండ్లు అందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు మధుకర్, భగత్ సింగ్, నాగయ్య, రాంబాబు, ప్రవీణ్, ప్రదీప్, నాగేశ్వరరావు, అనిత, దయాకర్, సంతోష్, సోనిప్రియ పాల్గొన్నారు.

విద్యుద్ఘాతంతో కౌలు రైతు మృతి

నవతెలంగాణ-మఠంపల్లి



విద్యుద్ఘాతంతో కౌలు రైతు మృతి చెందిన ఘటన మండల పరిధిలోని రఘునాథపాలెంలో చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. రఘునాథపాలెం గ్రామానికి చెందిన త్రిపురం సతీష్ రెడ్డి(36) తాను కౌలుకు తీసుకున్న పొలంలో విద్యుత్ మోటర్‌ను ఆన్ చేసే క్రమంలో విద్యుత్ షాక్‌కు గురై మృతి చెందాడు. సతీష్‌రెడ్డికి భార్య ఇద్దరు చిన్న పిల్లలు ఉన్నారు. మృతుని కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని ప్రజా ప్రతినిధులు, రైతులు కోరుతున్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యనందించాలి

- జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్



నవతెలంగాణ-చివ్వెంల

ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యను అందించి ఆంగ్ల భాషలు నేర్చుకోవడంలో విద్యార్థులకు ఉన్న భయాలను తొలగించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ అన్నారు. మండలంలోని బీబీ గూడెంలో ఉన్న శ్రీ చైతన్య పాఠశాలలో 5 మండలాల డివిజన్ స్థాయి జాలి ఫోనిక్ శిక్షణలో ఉపాధ్యాయులను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. శిక్షణలో నేర్చుకున్న మెలకువలను తరగతి గదిలో అమలుపరచడం ద్వారా ఆంగ్ల పదజాలము, మాతృభాషలో దాని అర్థము, ఉచ్చారణ, ఫోనిక్స్, కమ్యూనికేషన్ స్కిల్స్ విద్యార్థులకు పెంపొందించాలని పేర్కొన్నారు. ఈ శిక్షణ విజ్ఞానంతో పాటు వినోద దాయకంగా ఉందని అన్నారు. ఇది విద్యార్థుల అభ్యసనను మెరుగుపరుస్తుందని భావి విద్యార్థులు భవిష్యత్తు అవసరాలను స్థానికంగా, దేశీయంగా అంతర్జాతీయంగా అందించగల సమర్థులు కావాలని ఆంగ్ల భాషలో ఉన్న విషయాన్ని తెలుగులో ఉన్న విషయాన్ని ఆంగ్లంలోకి అనువాదం చేయగల సమర్థత రావాలని కలెక్టర్ ఆకాంక్షించారు. తరగతి గది బోధనలు విప్లవాత్మకమైన మార్పులు జాలి ఫోనిక్ శిక్షణ ద్వారా వస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్, క్వాలిటీ కో ఆర్డినేటర్ దేవరశెట్టి జనార్ధన్, కోర్సు కో ఆర్డినేటర్ గోపాలరావు, జాలి ఫోనిక్స్ రిసోర్స్ పర్సన్స్ డాక్టర్ ఎస్ వి గోమతి, హర్ష బాన్సలి అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజలకు మెరుగైన సేవలు

- మున్సిపల్ చైర్ పర్సన్ పెరుమాళ్ల అన్నపూర్ణ



నవతెలంగాణ-సూర్యాపేట

ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు కృషి చేస్తున్నామని మున్సిపల్ చైర్ పర్సన్ పెరుమాళ్ళ అన్నపూర్ణ అన్నారు. మంగళవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో జరిగిన మున్సిపల్ సాధారణ సమావేశంలో ఆమె మాట్లాడారు. గతంలో ప్రభుత్వం నుండి పట్టణ ప్రగతి, ఎస్‌డీఎఫ్ నిధులు సూర్యాపేట మున్సిపాల్టీకి మంజూరు అయ్యాయని పనులు చేసిన కాంట్రాక్టర్లకు బిల్లులు రాక అభివృద్ధి పనులు నిలిచి పోయాయని పేర్కొన్నారు. ప్రభుత్వం వెంటనే నిధులు మంజూరు చేసి సూర్యాపేట అభివృద్ధికి తోడ్పాటు అందివ్వాలన్నారు. ఈ సందర్భంగా అజెండాలో పొందుపర్చిన 13 అంశాలను కౌన్సిల్ సభ్యులు ఆమోదించారు. కౌన్సిలర్‌లు పట్టణంలో అండర్ గ్రౌండ్ డ్రయినేజ్ సమస్యలు గురించి కౌన్సిల్ దృష్టికి తీసుకొని రాగ సమావేశానికి హాజరు అయిన పబ్లిక్ హెల్త్ డి.ఈ రమాదేవి మాట్లాడుతూ ఇండ్ల నుండి ప్రజలు చెత్త, ప్లాస్టిక్ కవర్లు, వేయడం వల్ల మురికి నీరు మ్యానువల్స్ నుండి బయటకు వస్తున్నాయని తెలిపారు. అండర్ గ్రౌండ్ డ్రయినేజ్ కు సమస్యలు ఉంటే నేరుగా తన దృష్టికి తీసుకుని రావాలని కోరారు. ప్రైవేట్ హాస్పిటల్స్‌లలో, ల్యాబ్‌లలో, మెడికల్ షాప్ లలో ఇష్టం వచ్చి నట్లు అమౌంట్ వసూలు చేస్తున్నారని డాక్టర్ ఫీజు 400-500 వసూలు చేసి సామాన్యునికి వైద్యం అందుక అప్పుల పాలు అవుతున్నారని వారు స్పష్టంచేశారు. ఈ సందర్భంగా డీఎంఎచ్ఓ కార్యాలయం నుండి హాజరైన డాక్టర్ పి.జయమనోహరి మాట్లాడుతూ అధికారుల దృష్టికి తీసుకొని పోయి సమస్య పరిష్కరిస్తామన్నారు. పట్టణంలో మిషన్ భగీరథ నీటి సరఫరా సరిగా కావడం లేదని దీనిపై సమాచారం ఇవ్వాలని కౌన్సిలర్లు అడగగా.. మిషన్ భగీరథ డీ.ఇ.రాజేందర్ మాట్లాడుతూ పట్టణానికి సరిపడ నీరు సరఫరా విషయంలో విద్యుత్ సమస్య తలెత్తడంతో పాటు, మంచి నీటి



పైపులైన్‌లు లీకేజీల వల్ల సమస్యలు ఏర్పడుతున్నాయని వివరించారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ బి.శ్రీనివాస్, వైస్ చైర్పర్సన్ పుట్టా కిషోర్, మున్సిపల్ ఇఇ కిరణ్, కౌన్సిలర్లు కక్కిరేణి శ్రీనివాస్, పల్స మహాలక్ష్మి, షఫీ ఉల్లా, రాపర్తి శ్రీను, బైరు శైలేందర్, బచ్చుల కురి శ్రీను, తాహెర్, జహీర్, అంగిరేకుల రాజశ్రీ, జ్యోతి శ్రీవిద్య, గండూరీ పావని, మాలోతు కమల, సలిగంటి సరిత పాల్గొన్నారు.

కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ విధానాన్ని రద్దు చేయాలి



- సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు ఎం ముత్యాలు

నవతెలంగాణ-కోదాడరూరల్

తెలంగాణ రాష్ట్రంలో వివిధ ప్రభుత్వ సెక్టార్లలో పనిచేస్తున్న కాంట్రాక్టు, ఔట్సోర్సింగ్ కార్మికులను ప్రభుత్వ గుర్తించి వారిని వెంటనే ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు ఎం ముత్యాలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం పట్టణంలోని కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని టిఎస్ఆర్టిసి డిపో మేనేజర్ శ్రీహర్షకి మెమోరాండం అందించి మాట్లాడారు. కొన్ని సంవత్సరాలుగా ఏ ప్రభుత్వం వచ్చినా ఆ ప్రభుత్వ శాఖలలో ప్రజలకు ఉపయోగపడే పనులను చేస్తూ ఆ ప్రభుత్వాన్ని ఒక స్థాయిలో నిలబెట్టి పనిచేస్తున్న ఔట్సోర్సింగ్ కార్మికులకు కనీస వేతనాలు కరువయ్యాయని వారన్నారు. వారికి కనీస వేతనం 26 వేల రూపాయలు వేతనాన్ని అమలు చేయాలన్నారు. గత ప్రభుత్వం కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ వ్యవస్థను రద్దుచేసి కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తిస్తామని మోసం చేసిందన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 9 నెలలు అవుతున్నా నేటికీ కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికుల గురించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడే పరిస్థితి లేదన్నారు. తక్షణం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు కాంట్రాక్టర్ కార్మికులకు పిఎఫ్ ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని గుర్తింపు కార్డు ఇవ్వాలని సీనియారిటీ బట్టి వారిని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని వారు అన్నారు. కాంట్రాక్ట్ కార్మికులకు కనీస వేతనాలు అమలు అయ్యేంత వరకు సిఐటియు ఆధ్వర్యంలో కార్మికులను చైతన్యం చేసి వారి సమస్యల పరిష్కారం కోసం, రాబోయే రోజుల్లో ఐక్య ఉద్యమాలు చేస్తామని వారన్నారు.ఈ కార్యక్రమంలో సరోజమ్మ, సైదమ్మ ,కుడుముల మరియమ్మ, కందుకూరి ,సుగుణమ్మ,ఎస్ నాగమ్మ, కే చైతన్య, వెంకటమ్మ పాల్గొన్నారు.

కాంగ్రెస్ హామీలను అమలు చేయాలి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి



నవతెలంగాణ-సూర్యాపేట

కాంగ్రెస్ నాయకులు ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీ పథకాలను ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి అన్నారు. సోమవారం స్థానిక 9వ వార్డులో జరిగిన సీపీఐ(ఎం) శాఖ మహాసభలో ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 9 నెలలు అవుతున్నా నేటికీ ప్రజలకు ఇచ్చిన ఏ ఒక్క వాగ్దానం పూర్తిస్థాయిలో అమలు కాలేదన్నారు. రాష్ట్రంలో 40 లక్షల కుటుంబాలు రేషన్ కార్డు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నా కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. జమిలీ ఎన్నికల విధానానికి కేంద్ర క్యాబినెట్ ఆమోదం తెలపడం సరైన విధానం కాదన్నారు. 2029 నుంచి ఒకే దేశం- ఒకే ఎన్నిక విధానాన్ని ఎన్డీఏ ప్రభుత్వం కేంద్ర క్యాబినెట్ లో ప్రవేశపెట్టడం ఫెడరల్ స్ఫూర్తికి విరుద్ధమన్నారు. కేంద్ర ప్రభుత్వం తక్షణమే తన నిర్ణయాన్ని మార్చుకొని మెజార్టీ ప్రజల, రాజకీయ పార్టీల నిర్ణయాన్ని గౌరవించాలని కోరారు. ఈ మహాసభకు పిట్టల రాణి అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు ఎల్గూరి గోవింద్ ,పార్టీ వన్ టౌన్ కార్యదర్శి వల్లపు దాసు సాయికుమార్, పట్టణ నాయకురాలు శశిరేఖ, భాగ్యమ్మ, ఎల్లమ్మ పాల్గొన్నారు.

మునగాల: తుఫాన్ ప్రభావంతో నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మేదరమట్ల వెంకటేశ్వరరావు డిమాండ్ చేశారు. మంగళవారం మండల కేంద్రంలో సుందరయ్య భవన్‌లో పార్టీ గ్రామశాఖ మహాసభ నిర్వహించారు. అంతకు ముందు సీతారాం ఏచూరి, ఉప్పల కాంతారెడ్డి, గట్టు వెంకట్రామయ్య, ఎరగాని నారాయణ, చిత్రపటాలకు పూలమాలవేసి జోహార్లు అర్పించారు. అనంతరం నూతన గ్రామశాఖ కార్యదర్శులుగా కిన్నెర వెంకన్న. గడ్డం వినోద్‌లు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వెంకటేశ్వరరావు మాట్లాడారు. ఇటీవల రాష్ట్ర వ్యాప్తంగా కురిసిన వర్షాలకు రైతాంగం తీవ్ర నష్టాల పాలై య్యారని గుర్తుచేశారు. ఈ శాఖ మహాసభలో సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు దేవరం వెంకట రెడ్డి, మండల కార్యదర్శి చంద్రయ్య, జిల్లా కమిటీ సభ్యులు జిల్లేపల్లి నరసింహారావు, మండల కార్యదర్శి వర్గ సభ్యులు బచ్చల కూరి స్వరాజ్యం,మహిళా సంఘం నాయకురాలు ఉప్పల పిచ్చమ్మ, గడ్డం వెంకన్న, కిన్నెర వెంకన్న, గ డ్డం వినోద్, దేవరం శ్రీనివాసరెడ్డి, రణబోతు శ్రీనివాస్ రెడ్డి,లంజపల్లి వెంకయ్య,ఇటికాల వెంకయ్య, వెంకయ్య, లపంగి గోపాళం పాల్గొన్నారు.

పీఏసీఎస్ తాత్కాలిక సీఈఓగా మౌలాలి



నవతెలంగాణ-కోదాడరూరల్

మండల పరిధిలోని యర్రవరం గ్రామంలోని సహకార సంఘ కార్యాలయంలో తాత్కాలిక సీఈవోగా ఎస్కే మౌలాలి పదవి బాధ్యతలు మంగళవారం చేపట్టారు. ఈ సందర్భంగా పీఏసీఎస్ కార్యాలయంలో చైర్మన్ నలజాల శ్రీనివాస్‌రావు అధ్యక్షతన కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మెన్ మాట్లాడుతూ గతంలో రుణమాఫీలో జరిగిన అవకతవకల మీద కంప్యూటర్ ఆపరేటర్ పాముల వెంకటేశ్వర్లు, కార్యదర్శి హుస్సేన్‌ని విధుల నుండి తాత్కాలికంగా తొలగిస్తూ ఉత్తర్వుల ద్వారా ఆదేశాలు జారీ చేసినట్టు తెలిపారు. అదేవిధంగా నూతనంగా తాత్కాలిక కార్యదర్శిగా ఎస్కే మౌలాలికి, కంప్యూటర్ ఆపరేటర్‌గా నీరజ్ కుమార్‌ని నియమిస్తు తీర్మానం చేశారన్నారు. మూడు గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, ప్రజా ప్రతినిధులు నాయకులు సమక్షంలో స్థానిక ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి సహకారంతో నీటపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి వద్దకు అందరిని తీసుకొన వెళ్లి సమస్య పరిష్కరి స్తామన్నారు. ఈ కార్యక్రమంలోవైస్ చైర్మన్ కొప్పుల సుభాష్ రెడ్డి,గుగులోతు రవి, అన్నెం రవీందర్ రెడ్డి, బండారి శ్రీను, మంగమ్మ, ఆశీర్వాద, నాన్ రాజు పాల్గొన్నారు.

పారిశుధ్యంపై విద్యార్థులకు అవగాహన



నవతెలంగాణ-హుజూర్‌నగర్

పట్టణంలోని గ్రీన్‌వుడ్ కృష్ణవేణి మరియు ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో మంగళవారం మున్సిపాలిటీ కమిషనర్ ఆధ్వర్యంలో స్వచ్ఛ సేవా కార్యక్రమాలను నిర్వహించారు. మునిసిపాలిటీ సిబ్బంది మరియు పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులతో కలిసి పిచ్చి మొక్కలను తొలగించారు. ఈ సందర్భంగా కమిషనర్ యాకుబ్ పాషా మాట్లాడుతూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకున్నట్లయితే అంటు వ్యాధులకు దూరంగా ఉండవచ్చు అన్నారు. పాఠశాలలో నెలలో ఒకసారైనా స్వచ్ఛ సేవ కార్యక్రమాలు నిర్వహించు కున్నట్లయితే పాఠశాల పరిసరాలు ఎంతో పరిశు భ్రంగా ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు లతీఫ్ గ్రీన్ వుడ్ పాఠశాల కరస్పాండెంట్ మర్రెడ్డి శానిటరీ ఇన్స్పెక్టర్ అశోక్ పిడి జనార్దన్ రెడ్డి పాల్గొన్నారు.

జిల్లా స్త్రీ, శిశు సంక్షేమ శాఖ అధికారికి సన్మానం

నవతెలంగాణ-భువనగిరికలెక్టరేట్

యాదాద్రి భువనగిరి జిల్లా స్త్రీ , శిశు సంక్షేమశాఖ అధికారిగా పదవీ భాద్యతలు స్వీకరించిన నర్సింహారావును వికలాంగుల హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాటా్లడుతూ జిల్లాలోని మహిళా, శిశు, వికలాంగులు, వయోవృద్ధులు సంక్షేమానికి అందరి సహకారం అవసరమన్నారు.ఈ సందర్భంగా వికలాంగుల హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు ధరణికోట నర్సింహా, బాలల హక్కుల పరిరక్షణ వేదిక జిల్లా నాయకులు కొడారి వెంకటేష్,వీహెచ్‌పీఎస్ నాయకులు సింగారం రమేష్, మచ్చఉపేందర్, లాలయ్య తదితరులు జిల్లా స్త్రీ, శిశు సంక్షేమ శాఖ అధికారిని కలిసి శుభాకాంక్షలు తెలిపారు.



సీజనల్ వ్యాధుల పట్ల జాగ్రత్త ఉండాలి

నవతెలంగాణ-బొమ్మలరామారం

బొమ్మలరామారం మండలంలో చీకటిమామిడి గ్రామంలోని మహాత్మా జ్యోతిబాపూలే పాఠశాలలో మంగళవారం మెడికల్ క్యాంపు నిర్వహించారు. ఈ సందర్భంగా 200 మంది విద్యార్థులకు మందులు పంపిణీ చేశారు.సీజనల్‌వ్యాధుల పట్ల పరిసరాలు పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సుమలత, క్రాంతికుమార్, హెల్త్ అసిస్టెంట్ ప్రవీణ్, ఆయుష్ ఫార్మాసిస్ శంకర్, ఆశా వర్కర్లు జయశ్రీ, పర్వతమ్మ, అనురాధ, గీత, సుజాత, అరుణ, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.



ప్రజారోగ్యాన్ని దెబ్బ తీసే కాలుష్య కంపెనీలు ఏర్పాటుచేయొద్దు

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్
- పార్టీ ఆధ్వర్యంలో పరిశ్రమ స్థల పరిశీలన

నవతెలంగాణ-రామన్నపేట

రామన్నపేటలో అంబుజా సిమెంట్ ప్రాజెక్టును నెలకొల్పి మండల పరిసర ప్రాంత గ్రామాల ప్రజల ఆరోగ్యాన్ని దెబ్బతీసే ప్రయత్నం ఆదాని చేయొద్దని, అలాంటి ప్రతిపాదనను వెంటనే విరమించుకోవాలని సీపీఐ (ఎం) జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్ డిమాండ్ చేశారు. మంగళవారం రామన్నపేట - కొమ్మాయిగూడెం గ్రామ రెవెన్యూ పరిధిలో రైల్వేస్టేషన్‌కు ఆనుకొని ఆదాని సంస్థ ఆధ్వర్యంలో నెలకొల్పే అంబుజా సిమెంట్ పరిశ్రమ కోసం కొనుగోలు చేసిన స్థలాన్ని పార్టీ మండల నాయకత్వంతో కలిసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డ్రైపోర్ట్ పేరుతో రైతులను నమ్మించి 300 ఎకరాల పైచిలుకు భూములు కొనుగోలు చేసి ఇప్పుడు సిమెంట్ పరిశ్రమ ఏర్పాటుకు ప్రజాభిప్రాయ సేకరణ నోటిఫికేషన్ జారీ చేయడంతో ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. రామన్నపేట ప్రాంతం ఇప్పటికే మూసి కాలుష్య ముప్పుతో అల్లాడుతుందని, చౌటుప్పల్, చిట్యాల మండల వ్యర్థ రసాయన పరిశ్రమలతో ప్రజారోగ్యం, వ్యవసాయం, పర్యావరణం దెబ్బతింటుందని విమర్శించారు. ఈ పరిస్థితిలో సిమెంట్ పరిశ్రమ నెలకొల్పితే చుట్టూ పదిహేను కిలోమీటర్ల మేర వాయు కాలుష్యంతో ప్రజలు అనారోగ్యం పాలై ఇబ్బదులు పడే ప్రమాదముందన్నారు. సిమెంట్ గ్రైండింగ్ పరిశ్రమ నెలకొల్పటం మూలంగా చుట్టూరా వ్యవసాయ భూములు కూడా దెబ్బతినే ప్రమాదముందని, వాయు కాలుష్యంతో పాటు శబ్ద కాలుష్యం కూడా ఏర్పడుతుందని పేర్కొన్నారు.పరిసర మండలాల గ్రామాల్లో చాటింపు చేసి గ్రామాల్లోనే ప్రజాభిప్రాయాన్ని సేకరించాలని సూచించారు. ప్రజాభిప్రాయ సేకరణ సమయాన్ని పొడిగించాలని, ప్రజలందరికీ అవగాహన కల్పించాలన్నారు.లేనిపక్షంలో ప్రజలను సమీకరించి ఆందోళనను ఉధృతం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మేక అశోక్‌రెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు జల్లెల పెంటయ్య, మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం, వనం ఉపేందర్, మండల కార్యదర్శి వర్గ సభ్యులు కూరేళ్ళ నరసింహ చారి, బోయిని ఆనంద్, గాదె నరేందర్, బల్గూరి అంజయ్య, పార్టీ పట్టణ కార్యదర్శి మునికుంట్ల లెనిన్, మాజీ ఎంపీటీసీ బడుగు రమేష్, నాయకులు కందుల హనుమంతు, గొరిగే సోములు, ఎర్ర కాటమయ్య శానాగొండ వెంకటేశ్వర్లు, ఆముదఆంజనేయులు, ఎర్రరవీందర్, సత్తయ్య, మేడి గణేష్, వెంకట్‌రెడ్డి, సాగర్ల శేఖర్, పొట్లచెర్వు నాగయ్య తదితరులు పాల్గొన్నారు.



ప్రజాఉద్యమ నాయకులు బోడిగె లక్ష్మయ్య మృతి బాధాకరం

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండి.జహంగీర్

నవతెలంగాణ-రామన్నపేట

పోరాటం అంటే ముందుండే నాయకుడు, సమస్య యొక్క అంతు చూసే వరకు వదలని ప్రజా ఉద్యమకారుడు, ఐలూ మాజీ కేంద్ర కమిటీ సభ్యులు, సీనియర్ న్యాయవాది బొడిగె లక్ష్మయ్య మరణం బాధాకరమని సీపీఐ (ఎం) జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మేక అశోక్‌రెడ్డి అన్నారు. అనారోగ్యంతో మృతి చెందిన బొడిగ లక్ష్మయ్య భౌతికకాయాన్ని మంగళవారం ఆయన స్వగ్రామమైన శోభనాద్రిపురం గ్రామంలో సందర్శించి, పూలమాలలు వేసి నివాళు లర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘ నాయకుడుగా పనిచేస్తూ సీపీఐ(ఎం)లో కీలకంగా వ్యవహరించి పార్టీ బలోపేతానికి ఆయన కృషి చేశారన్నారు.మొదటి ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శిగా ఆయన అద్వితీయంగా పనిచేశారన్నారు. నిరంతరం ప్రజా సమస్యల పోరాటంలో ఉండేవారని తెలిపారు.మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం నిరంతరం పరితపించిన నాయకుడు బొడిగె లక్ష్మయ్య అన్నారు.రాష్ట్ర సాధన జరగాల్సిందేనని, తెలంగాణ ఉద్యమ జెండాను మోసారన్నారు. బార్ కౌన్సిల్ సభ్యులు, ఐలూ రాష్ట్ర అధ్యక్షులు కొల్లి సత్యనారాయణ నివాళులర్పించి మాట్లాడుతూ బొడిగె లక్ష్మయ్య మరణం న్యాయవాద లోకానికి తీరని లోటన్నారు. ఈ కార్యక్రమంలో నార్మాక్స్ మాజీ చైర్మెన్ గంగుల కృష్ణారెడ్డి, కల్లుగీత కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు భావాండ్లపల్లి బాలరాజు, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చెరుకు సుధాకర్‌గౌడ్, నాయకులు ఎస్‌కె.చాంద్, సీపీఐ(ఎం) పట్టణ కార్యదర్శి మునికుంట్ల లెనిన్, మాజీ వైస్ఎంపీపీ పబ్బతి లింగయ్య, సీనియర్ న్యాయవాది యాపాల కృష్ణారెడ్డి, ఐలూ సీనియర్ నాయకులు అనంతుల శంకరయ్య, ఐలూ జిల్లా అధ్యక్షులు మామిడి వెంకట్‌రెడ్డి, నాయకులు జల్లెల పెంటయ్య, పాల్వంచ జగతయ్య, పులిభిక్షం ఎర్ర రవీందర్, బొడిగే శ్రీనివాస్, సీపీఐ(ఎం) మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం, మండల నాయకులు కూరెళ్ల నర్సింహాచారి, వనం ఉపేందర్, బల్గూరి అంజయ్య, బోయిని ఆనంద్, గండిబోయిన విజయభాస్కర్, బడుగు రమేష్, మేడి గణేష్, శాఖ కార్యదర్శి లింగస్వామి ప్రశాంత్ పాల్గొన్నారు.



దుర్గా కమిటీ వ్యవస్థాపక కార్యవర్గం ఎన్నిక

నవతెలంగాణ-భూదాన్ పోచంపల్లి

దుర్గా కమిటీ వ్యవస్థాపక కార్యవర్గం ఎన్నికల.శ్రీ లక్ష్మీనారాయణ స్వామి దేవాలయంలో వివిధ యువజన సంఘాల కాలనీ వాసుల ఆధ్వర్యంలో మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.అధ్యక్షులుగా అంకం సాయి, ఉపాధ్యక్షులుగా మిర్యాల భాస్కర్, వంగూరి భానుచందర్,ప్రధాన కార్యదర్శిగా కట్కూరి లింగస్వామి , కోశాధికారి చెరుకు వెంకటేష్, సహాయ కార్యదర్శిగా చెరుకు శ్రీకాంత్, చేరాల శ్రీకాంత్, శెట్టి మణిశంకర్, సహాయ కోశాధికారిగా తన్నీరు ధీరజ్ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.గౌరవ సలహాదారులుగా మోటే రాజు, అంకం వినోద్, కొయ్యడ శ్రీనివాస్, వంగూరిపాండు, గునిగంటి వెంకటేష్, చింతల ప్రకాశ్, నక్క శేఖర్, డబ్బీకార్ శ్రీను, చెక్క పోశాలు, కొడే మల్లేష్, బత్తుల బాలాజీ, సబ్బుగాని శంకర్, వంగూరి క్రాంతి, పుప్పాల రవి, చేరాలకిరణ్, చేరాల సుధీర్‌లను ఎన్నుకున్నారు.కార్యవర్గ సభ్యులుగా చెక్క శ్రీకాంత్, వంగూరి రాము, నక్క శివ కుమార్, బాత్క నరేష్, గడ్డం సుమన్,గుణిగంటి శంకర్, బొడిగె సాయి, చేపూరి శ్రీనాథ్, మైల మధు, డబ్బీకార్ అభిషేక్, బల్ల శ్రీకాంత్,గౌరవ సభ్యులుగా మోటే మహేష్, నక్క శ్రీనివాస్, దేనమోని రాజు, గడ్డమీది నాగరాజు, వంగూరి బాలరాజు, పొనమోని ధనంజి, గోశికకార్తీక్, వంగూరిశివ, ముగులోజు శివకుమార్ లను ఎన్నుకోవడం జరిగింది. సభ్యులుగా బోడ సత్యనారాయణ, అంకం నవీన్, తంగెళ్ల బాలకృష్ణ, కస్తూరి అనిల్, గంజి ఉపేందర్, చేరాల నిఖిల్, బాలమైసి నవీన్, జొర్రిగల రాకేష్, పుప్పాల సతీష్, గుండు సురేష్, బల్ల శ్రీను, బోడ రాజు ఎన్నికయ్యారు.

సీపీఐ(ఎం) పట్టణ కార్యదర్శిగా సతీష్‌కుమార్

నవతెలంగాణ-బీబీనగర్

పట్టణానికి చెందిన,సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు ఓవల్దాస్ సతీష్‌కుమార్ ఆ పార్టీ పట్టణ కార్యదర్శిగా ఎన్నికయ్యారు.మంగళవారం ఆ పార్టీ కార్యాలయంలో పట్టణ ఏడవ మహాసభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ పార్టీ మండల కార్యదర్శి గాడి శ్రీనివాస్ మాట్లాడుతూ మండలకేంద్రంలో పేరుకుపోయిన సమస్యల పరిష్కారం కోసం ఉద్యమిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



సంక్షిప్త వార్తలు

రాజపేట: ప్రతి ఒక్కరూ పరిసరాల పరిశుభ్రతలో భాగస్వామ్యం కావాలని అప్పుడే కొన్ని వ్యాధులు దరి చేరవని ఎంపీడీవో నాగవేణి అన్నారు. మంగళవారం రాజాపేట ప్రాథమిక ఆరోగ్యకేంద్రం వద్ద స్వచ్ఛత హి సేవా పక్షోత్సవాల కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఎంపీఓ కిషన్, వైద్య సిబ్బంది గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రాజపేట:మండలంలోని బొందుగుల, రేణికుంట,బేగంపేట,వెంకటాపురం, రాజపేట గ్రామాలలో మంగళవారం బీజేపీ సభ్యత్వ నమోదు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు ఏసిరెడ్డి రాజశేఖర్‌రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శ అశోక్ గౌడ్, మండల అధ్యక్షులు దాచేపల్లి రాజు,ప్రధాన కార్యదర్శి గాండ్ల నర్సింగరావు, బూరుగు శేఖర్‌రెడ్డి, మాయ కోటిరాజు, రాజ్యం నగేష్, వట్టెం శ్రీకాంత్, మెండు భగవాన్ రెడ్డి, కొత్త ప్రసాద్, కర్రే శ్రీశైలం, ముత్యం రాజు, మండల సభ్యత ప్రముఖు దాచేపల్లి శ్రీనివాస్ పాల్గొన్నారు.

బొమ్మలరామారం: హైదరాబాద్‌లో మంగళవారం నిర్వహించిన రాష్ట్ర స్థాయి డీలర్ల సమావేశానికి మండలం నుండి రేషన్‌డీలర్లు బయల్దేరి వెళ్లారు.తరలిన వారిలో ్ష.ఈ కార్యక్రమంలో రేషన్ డీలర్ల సంఘం జిల్లా ఉపాధ్యక్షులు సూర్వి వెంకటేశం గౌడ్,డీలర్ల మండల శాఖ అధ్యక్షులు ధీరావత్ దశరథ,రేషన్ డీలర్లు ప్రకాష్, శివకుమార్, బేతాళ శ్రీనివాసులు, గోవింద్ గౌడ్, ప్రకాష్ గౌడ్, సిద్ధగాని మురళి, స్వయంప్రభ, సునీత, ఆంజనేయులు ,శివకుమార్, జంగయ్య ,యాదగిరి, టాను నాయక్, తదితరులు ఉన్నారు.

భువనగిరికలెక్టరేట్ : రాష్ట్రంలో పాడిరైతులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం తెలంగాణ పాలఉత్పత్తిదారుల సంఘం, టి.జి విజయ డెయిరీ పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో ఈ నెల 26న హైదరాబాద్‌లోని ధర్నాచౌక్ వద్ద జరుగు పాడిరైతుల ధర్నాను జయప్రదం చేయాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి మాటూరి బాలరాజుగౌడ్ మంగళవారం ఒక ప్రకటనలో కోరారు.హైదరాబాద్‌లోని ఇందిరాపార్క్ ధర్నాచౌక్ వద్ద నిర్వహించే ధర్నా కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు.

భువనగిరిఅర్బన్ :సిద్ధార్థ, శివ సాయి ఐటీఐలో వాకిన్ అడ్మిషన్లు ప్రారంభమైనవిని ఆ కళాశాల ప్రిన్సిపాల్ కట్టమోహన్‌రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. విద్యార్థిని, విద్యార్థులు ఇంటర్ ,డిగ్రీ ఫెయిలైన విద్యార్థులు తమ విద్య సంవత్సరం వృథా కాకుండా ఐటీఐలో ఈనెల 28వరకు చేరేందుకు చివరి అవకాశం ఉన్నదన్నారు.

సంస్థాన్‌నారాయణపురం: మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మంగళవారం జాతీయ సేవా పథకం విద్యార్థుల ఆధ్వర్యంలో ఎన్ఎస్ఎస్ వేడుకలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో ఆకళాశాల ప్రిన్సిపాల్ మాధశ్వరి, ప్రోగ్రాం అధికారులు మాదవి, వి.ముత్యాలు, అధ్యాపకులు, గ్రంథ పాలకులు మంగ్యా నాయక్ ఆఫీస్ సిబ్బంది, వాలంటీర్స్ పాల్గొన్నారు.

యాదగిరిగుట్ట: ఎన్ఎస్ఎస్‌తో విద్యార్థులకు వ్యక్తిత్వ వికాసం, మంచిస్వభావం మెరుగుపడతాయని ఆ కళాశాల ప్రిన్సిపాల్ పి.మంజుల, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ పి .రాంబాబు తెలిపారు. మంగళవారం ప్రభుత్వ జూనియర్ కళాశాల యాదగిరిగుట్ట ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో ఎన్ఎస్ఎస్ డే జాతీయ సేవా పథక దినోత్సవ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు.ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, ఇతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

ఆలేరుటౌన్: ప్రసిద్ధ కైలాసపుర శ్రీ వాసవి రేణుక బసవలింగేశ్వర దేవాలయంలలో భాద్రపదమాస చివరి మంగళవారపు ప్రత్యేక పూజా సందర్భాన్ని పురస్కరించుకొని ఆశ్రమం వ్యవస్థాపక అధ్యక్షులు, భక్తి రత్న అవార్డు గ్రహీత డాక్టర్ వంగపల్లి అంజయ్య స్వామి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.. నల్లగొండ జిల్లా రజక సంఘం నాయకుడు రెడ్డిపల్లి సైదులు వెంకటలక్ష్మి దంపతులు ముఖ్య అతిథులుగా శ్రీ జగన్మాత రేణుకా క్రియేషన్స్ ప్రొడక్షన్ నెంబర్ వన్ ,రాజా మార్కండేయ, చిత్ర నిర్మాత సామ శ్రీధర్, హీరోయిన్ దేవిక, ప్రత్యేక పాత్రలో నటించిన శ్రీనివాస నాయుడు ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఆర్యవైశ్య నాయకులు పులిగిల్ల సత్యనారాయణ, యాదాద్రి జిల్లా, ఈసీ పౌల్ట్రీ ఫెడరేషన్ మండల్ అధ్యక్షుడు చాడ కరుణాకర్ రెడ్డి ,సునీత దంపతులు తదితరులు పాల్గొన్నారు.

మంత్రి కోమటిరెడ్డిని విమర్శించే స్థాయి మాజీ ఎమ్మెల్యేకు లేదు

నవతెలంగాణ-బొమ్మలరామారం

మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డిని విమర్శించే స్థాయి మాజీ ఎమ్మెల్యే గొంగడి సునీతకు లేదని మాజీ సర్పంచ్ తిరుమల కవిత వెంకటేష్‌గౌడ్ అన్నారు.మండలకేంద్రంలో మంగళవారం ఆయన విలేకర్లతో మాట్లాడారు. కాంగ్రెస్ చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలతో ప్రజల్లో మరింత ఆదరణ పెరుగుతుందని, తెలిపారు. రానున్న రోజుల్లో బీఆర్ఎస్ బతికే పరిస్థితి ఇక్కడ కనిపించకపోవడంతోనే ఆ పార్టీ నేతలకు ఏం చేయాలో తెలియని అయోమయంలో ఇష్టం వచ్చినట్టు పిచ్చిమాటలు మాట్లాడు తున్నారన్నారు.ఇకనైనా గొంగడి సునీత తన వైఖరి మార్చుకొని ప్రజా సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలన్నారు.



బొమ్మలరామారంలో..

ఆలేరుటౌన్: ఆర్ అండ్ బి , సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డివెంకట్ రెడ్డిపై ఆలేరు మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్‌రెడ్డి అనుచిత వ్యాఖ్యలు మాను కోవాలని కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు ఎంఎ. ఎజాజ్ హితవు పలికారు. మండల కేంద్రంలోని ఆ పార్టీ కార్యాలయంలో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహి ంచారు.మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి కృషితో రాష్ట్రం అభివృద్ధి పథంలో నడుస్తుందన్నారు. మల్లన్నసాగర్ ప్రాజెక్టు నీళ్లు విడుదల చేశారన్నారు.పదేండ్లలో చేయలేని అభివృద్ధి ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ఆధ్వర్యంలో జరుగుతుందన్నారు. ఈ సమా వేశంలో మార్కెట్ డైరెక్టర్లు ఎగిడి యాదగిరి, సముద్రాలసత్యం, గంధమల అశోక్, నీలం వెంకటస్వామి,ఎమ్మెస్ విజయ్‌కుమార్, కే. సాగర్‌రెడ్డి, ఎగ్గిడిశ్రీశైలం, ముదిగొండశ్రీకాంత్, దూడలరమేష్, బీజాని భాస్కర్, కలకుంట్ల లోకేష్,నమిలేరాజయ్య, జట్టసిద్దులు, సంతోష్ పాల్గొన్నారు.

ధరణిలో ప్రతి కేసును పరిష్కరిస్తున్నాం

- అదనపు కలెక్టర్ బెన్‌షాలోమ్

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

ధరణిలో ప్రతి కేసును పరిష్కరిస్తున్నట్లు జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టరు పి.బెన్ షాలోమ్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ధరణిలో ఇప్పటి వరకు 7800 దరఖాస్తులను పరిష్కరించడం జరిగిందని, మిగిలిన 4700 దరఖాస్తులను త్వరలోనే వేగంగా పరిష్కరిస్తామని తెలిపారు.



బాధిత కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే

నవతెలంగాణ-మోత్కూర్

మున్సిపాలిటీ పరిధిలోని పారునంది వెంకటరమణశర్మ ఇటీవల మృతి చెందడంతో మంగళవారం మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్, వెంకటరమణ శర్మ చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబసభ్యులను పరామర్శించారు, అనంతరం బీఆర్ఎస్ నాయకులు మొరిగాల శ్రీను, కొన్ని రోజుల నుండి అనారోగ్యంతో బాధపడుతుండడంతో వారిని పరా మర్శించారు. ఆయన వెంట మార్కెట్ మాజీ చైర్మెన్ కొనతం యాకూబ్ రెడ్డి, తీపిరెడ్డి మేఘరెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పొన్నబోయిన రమేష్, రచ్చ లక్ష్మీనర్సింహారెడ్డి, గజ్జి మల్లేష్, జంగ శ్రీను, కూరెళ్ల పరమేష్ పాల్గొన్నారు.

పీఆర్టీయూటీఎస్ మండల శాఖ అధ్యక్షునిగా లింగాచారి

నవతెలంగాణ-రామన్నపేట

మండలకేంద్రంలో మంగళవారం పీఆర్టీయూటీఎస్ మండల శాఖ సమావేశం నిర్వహి ంచారు.జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జాలిగామ రామ్మో హన్‌రావు, ధర్మాలకు వెంకటయ్య పర్యవేక్షణలో మండల అధ్యక్షులుగా కే.లింగాచారి, ప్రధాన కార్యదర్శిగా అబ్దుల్ రహీం ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్టు ఎన్నికల అధికారులు మాధవరెడ్డి, బిక్కునాయక్ తెలిపారు.ఈ సమావేశంలో రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు ఉమ్మడి నల్లగొండ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కోమటిరెడ్డి నర్సింహారెడ్డి, ముదిరెడ్డి నిరంజన్‌రెడ్డి, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు ఉపేందర్‌జీ, విజయ్‌కుమార్, చొల్లేటి రాజన్‌బాబు, జిల్లా మండల శాఖ కార్యవర్గసభ్యులు పాల్గొన్నారు.



ఒక దేశం ఒక ఎన్నిక సరికాదు

నవతెలంగాణ-భువనగిరి అర్బన్

ఒక దేశం ఒక ఎన్నిక విధానానికి కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలపడం సరైన విధానం కాదని సీపీఐ(ఎం)పట్టణ కార్య దర్శి మాయ కృష్ణ అన్నారు.మంగళవారం పట్టణ కేంద్రంలో ఉన్న రాం నగర్ శాఖా మహాసభ బూస కృష్ణ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ ఒకేదేశం ఒకే ఎన్నిక ప్రజా స్వామ్యానికి విరుద్ధమన్నారు. దేశంలో ప్రతిపక్ష పార్టీలన్నీ ఈ విధానాన్ని వ్యతిరేకిస్తున్న ఎన్డీఏ ప్రభుత్వం మొండిగా వ్యవహరించడం సరికాదన్నారు. ఈ మహాసభలో శాఖ నూతన కార్యదర్శిగా బందెల ఎల్లయ్యను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో. సిపిఎం పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు గంధ మల్ల మాతయ్య, వనం రాజు, శాఖ సభ్యులు మేడబోయిన జంగయ్య ఎనబోయిన సంజీవ, పోకల దయానంద్, గోలి శంకర్ పాల్గొన్నారు.



దాడికి పాల్పడిన 8మంది నిందితుల అరెస్టు


నవతెలంగాణ-చౌటుప్పల్‌రూరల్

చౌటుప్పల్ పట్టణంలో సోమవారం సాయంత్రం 9వ వార్డు కౌన్సిలర్, సీపీఐ(ఎం) పట్టణ నాయకులు దండ హిమబిందు భర్త దండ అరుణ్ కుమార్‌పై దాడి అంజన సాయి మెడోస్ కాలనీలో జరిగిన కత్తిపోటు దాడిలో ఐదుగురు ఆస్పత్రిపాలయ్యారని, దాడికి పాల్పడిన 8 మంది నిందితులను అరెస్టు చేశామని చౌటుప్పల్ టౌన్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ మన్మధకుమార్ మంగళవారం తెలిపారు.ఈ కేసులో ఎంతటి వారైనా చట్టాన్ని ఉల్లగించే చర్యలు చేపడితే ఉపేక్షించేది లేదన్నారు.త్వరలో పూర్తి వివరాలు వెల్లడిస్తామన్నారు.

కూలిన 300 ఏండ్ల నాటి ఆలయం గోడ

నవతెలంగాణ-రాజపేట

రాజపేట మండలకేంద్రంలో 300 సంవత్సరాల కాలం నాటి శ్రీ వెంకటేశ్వరస్వామి వారి ఆలయం మఠంగోడ సోమవారం సాయంత్రం భారీ వర్షానికి కూలింది. అదే సమయంలో సాయంకాలం ఆలయంలో దీపారాధన కోసం వచ్చిన వంశపారంపర్య ఆలయ అర్చకస్వాములు మఠంల రామేశ్వర్ దాస్ మహంత్ ఈ విషయాన్ని గమ నిం చా ర ు . ఈ సంఘటన తెలిసిన భక్తులు గ్రామస్తులు బాధను వ్యక్తం చేస్తూ ఆందోళన చెందు తున్నారు. వచ్చే నెల అక్టోబర్ 4వ తేదీ నుండి ఆలయ పునర్నిర్మాణ పనులను చేపట్టేందుకు ఇటీవలనే సిద్ధమైనట్లు తెలిపారు.



ఘనంగా ఆత్మీయ సమ్మేళనం

నవతెలంగాణ-భువనగిరి

భువనగిరి ప్రభుత్వ పాఠశాల గంజ్ పదవ తరగతి 2002-2003 మంగళవారం ఘనంగా ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులను సన్మానించారు నాటి జ్ఞాపకాలను నెమరేసుకున్నారు.ఈసందర్భంగా సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



మండలస్థాయి క్రీడల్లో టేకులసోమారం విద్యార్థుల ప్రతిభ

నవతెలంగాణ-వలిగొండ రూరల్

మండలకేంద్రంలో జరిగిన మండల స్థాయి పాఠశాల క్రీడలలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కు చెందిన విద్యార్థులు అండర్17 కబడ్డీ బాలికల విభాగంలో, అండర్14 వాలీబాల్ బాలుర విభాగంలో ప్రథమ బహుమతి గెలుపొంది అక్టోబర్ నెలలో జరగబోయే జిల్లా స్థాయి క్రీడలకు ఎంపికయ్యారని వ్యాయామ ఉపాధ్యా యులు ఎక్కలదేవి మల్లేశం తెలిపారు.మండల స్థాయిలో గెలుపొందిన విద్యార్థులను పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఐ.కనకదుర్గ,అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మెన్ పద్మ, ఉపాధ్యాయ బృందం వీరిని అభినందించారు.

నిధులివ్వకపోవడంతో గ్రామపాలన వ్యవస్థ అస్తవ్యస్తం

- మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

నవతెలంగాణ-రామన్నపేట

ఒక ఏడాదికాలంగా గ్రామ పంచాయతీల నిర్వహణకు నిధులు లేకపోవడంతో గ్రామ కార్యదర్శులు పారిశుద్ధ్యం మెరుగుదలకు, మంచినీటి పైపుల లీకేజీలను మరమ్మతు చేయడానికి, ఇతర ఖర్చులకు రూ.లక్షలు అప్పులు తెచ్చి పెట్టాల్సిన పరిస్థితి ఏర్పడిందని,గ్రామపాలన అస్తవ్యస్తంగా మారిందని మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య ఆరోపించారు.మంగళవారం మండలంలోని శోభనాథపురం గ్రామంలో మృతి చెందిన ప్రముఖ న్యాయవాది బొడిగే లక్ష్మయ్య భౌతికకాయంపై ఆయన పూలమాలలేసి నివాళులర్పించారు.అనంతరం మండలకేంద్రంలో స్థానిక నాయకులతో కలిసి ఆయన విలేకర్లతో మాట్లాడారు.ఎన్నికలకు ముందు ఆచరణకు సాధ్యం కానీ హామీలు ఇచ్చి రేవంత్‌రెడ్డి మహిళలను మోసం చేశారన్నారు. ఆరు గారంటీల అమల్లో రేవంత్‌రెడ్డి ప్రభుత్వం విఫలమైందన్నారు.మహిళలకు నెలకు రూ.2500 ఆర్థికసహాయం,కల్యాణలక్ష్మీ పథకం కింద లక్ష పదహారు రూపాయలతో పాటు తులం బంగారం, విద్యార్థినులకు స్కూటీలు ఇవ్వడం మర్చిపోవడం దారుణమన్నారు.రైతుల పంట రుణాలను సరిగ్గా అమలు చేయలేకపోయారని, గందరగోళంగా తయారు చేశారని విమర్శించారు. ప్రభుత్వాస్పత్రుల్లో వైద్యులకొరతతో పాటు మందుల కొరత తీవ్రంగాఉందన్నారు.ఎన్నికలలో ఇచ్చిన హామీల నుండి ప్రజల దృష్టిని మరల్చేందుకే రేవంత్‌రెడ్డి ప్రభుత్వం హైడ్రాను తీసుకొచ్చి డ్రామా ఆడుతుందని ఆరోపించారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల ప్రధానకార్యదర్శి పోచబోయిన మల్లేశం, పార్టీ మాజీ మండల అధ్యక్షులు బందెల రాములు, మాజీ ఎంపీటీసీలు సాల్వేర్ అశోక్, పున్న వెంకటేశం, నాయకులు బొక్క మాధవరెడ్డి, మిర్యాల మల్లేశం, బద్దుల రమేష్, బట్టే కృష్ణమూర్తి, జాడసంతోష్, బాలగోని శివ, ఆవుల నరేందర్, జాలఅమరేందర్‌రెడ్డి, బొడ్డుపల్లి రాజు తదితరులు పాల్గొన్నారు.



బీర్ల ఐలయ్యకు మంత్రి పదవి ఇవ్వాలని ప్రత్యేక పూజలు

నవతెలంగాణ-రాజపేట

ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యకు మంత్రి పదవి రావాలంటూ కాంగ్రెస్ మండల నాయకులు మేడిశెట్టి సురేష్ మంగళవారం యాదగిరిగుట్టపై శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారికి ప్రత్యేక పూజలు చేశారు.అనంతరం బీర్ల ఐలయ్యను కలిసి శ్రీ స్వామివారి పూలమాలతో సత్కరించి అభిషేక లడ్డూ ప్రసాదం అందజేశారు. బీర్ల ఐలయ్యకు మంత్రి పదవి ఇవ్వడం వల్ల ఆలేరు నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందుతుందన్నారు.

పీఆర్టీయూటీఎస్ మండలాధ్యక్షునిగా సురేంద్రమోహన్

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

పట్టణంలో పెన్షనర్స్ భవన్‌లో పీఆర్టీయూటీఎస్ మండల కమిటీ సర్వసభ్య సమావేశం కె.చంద్రశేఖర్‌రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు.అనంతరం నూతన మండల కమిటీని ఎన్నుకున్నారు. మండల అధ్యక్షులుగా ఎం.సురేంద్రమోహన్, ప్రధాన కార్యదర్శిగా పి.ఇస్తారి,మండలకమిటీ అసోసియేట్‌గా రమేష్, మహిళా ఉపాధ్య క్షులుగా వై.శోభ, డి.రాంచంద్రం, మహిళా కార్యదర్శిగా సి.స్రవంతి, కె.కన కయ్యలను ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు జాలిగామ రామ్మోహన్‌రావు, జిల్లా ప్రధాన కార్యదర్శి ధర్మారపు వెంకటయ్య, పైళ్ల కర్నాకర్‌రెడ్డి, ఉపేందర్‌రావు, మందసోమరాజు, మోట సత్య నారాయణ, కోమటిరెడ్డి నర్సింహారెడ్డి, నిరంజన్‌రెడ్డి, వీరారెడ్డి, కదారినర్సింహారెడ్డి,కొండల్‌రెడ్డి, శశికుమార్, సురేందర్‌రెడ్డి, వెంకటరామిరెడ్డి, కృష్ణయ్య, ముత్యంరాములు, చిత్తరంజన్‌రెడ్డి,హీర్యానాయక్,సైదునాయక్, సురేందర్‌రెడ్డి, కృష్ణయ్య, ఆనంద్, కోమటిరెడ్డి మోహన్‌రెడ్డి పాల్గొన్నారు.



ట్రిబుల్‌ఆర్ అలైన్‌మెంట్‌ను మార్చాలని వినతి

నవతెలంగాణ-చౌటుప్పల్‌రూరల్

చౌటుప్పల్ మండల మున్సిపాలిటీట్రిబుల్‌ఆర్ అలైన్‌మెంట్‌ను మార్చాలని కోరుతూ బాధిత రైతులు, ప్లాట్ల యజమానులు మంగళవారం బీఆర్ఎస్ మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావు, మెదక్ ఎంపీ మాధవనేని రఘునందన్‌రావు లకు హైదరా బాదులో వేర్వేరుగా కలిసి వినతిపత్రం అందజేశారు. వినతిపత్రం అందజేసిన వారిలో సింగిల్‌విండో చైర్మెన్ చింతలదామోదర్‌రెడ్డి, మాజీ సర్పంచ్ జాల మల్లేష్‌యాదవ్, బీజేపీ నాయకులు సురేందర్‌రెడ్డి,ఆలే నాగరాజు, రాజశేఖర్‌రెడ్డి,జాల జంగయ్య,చింతల తిరుమల్‌రెడ్డి,జాల శ్రీశైలం, గుండుబోయిన వేణుయాదవ్ తదితరులు ఉన్నారు.



గ్రామపంచాయతీ వాటర్‌మెన్లకు శిక్షణ

నవతెలంగాణ-చౌటుప్పల్‌రూరల్

చౌటుప్పల్ మండలంలో గ్రామపంచాయతీ వాటర్ సహాయకులకు మంగళవారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో జిల్లా స్థానిక సంస్థల అడిషనల్ కలెక్టర్ పి. గంగాధర్ శిక్షణ శిబిరాన్ని ప్రారంభించి మాట్లాడారు.అడిషనల్ కలెక్టర్ పి.గంగాధర్ మాట్లాడుతూ గ్రామ పంచాయతీ సహాయ కులు చేతి పంపు ఎలా పని చేస్తుందో తెలుసుకుని ఉండాలన్నారు. శిక్షణ అధికారులు రామనరసయ్యసిహెచ్ మల్లయ్యలచే నాలుగు రోజులపాటు మండల పరిషత్ కార్యాలయంలో వాటర్ సహాయకులకు శిక్షణ ఉంటుందన్నారు.ఈ కార్యక్రమంలో భువనగిరి డివిజన్ మిషన్‌భగీరథ ఇంజనీర్ కరుణాకరన్,లక్ష్మీనారాయణ చౌటుప్పల్ డివిజన్ ఉపకార్యనిర్వాహక ఇంజనీర్ దీందయాల్‌రావు, చౌటుప్పల్ డివిజన్ పంచాయతీ అధికారి ప్రతాప్‌నాయక్,అసిస్టెంట్ ఇంజనీర్ విశాల్‌రెడ్డి ,మండల పంచాయతీ అధికారి అంజిరెడ్డి పాల్గొన్నారు



చౌటుప్పల్‌లో...

సంస్థాన్‌నారాయణపురం:నీటి సరఫరాలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని జెడ్పీ సీఈఓ ఎస్.శోభారాణి సూచించారు. మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన గ్రామీణ మంచినీటి సహాయకుల శిక్షణా కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మొక్కలు నాటారు.పీహెచ్‌సీని సందర్శించి వైద్య పరీక్షలు చేయించు కున్నారు.ఈ కార్యక్రమంలో ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఈ వై.కృష్ణయ్య, డిప్యూటీ ఈఈ,ఏఈ, ఎంపీడీఓ పాల్గొన్నారు



సంస్థాన్‌నారాయణపురంలో..

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
4
నల్లగొండ, సూర్యాపేట
యాదాద్రిభువనగిరి
బుధవారం | సెప్టెంబర్ 25, 2024 | www.navatelangana.com

పొట్టి శ్రీరాములు పేరు మారిస్తే తిరుగుబాటు తప్పదు

నవతెలంగాణ-తుంగతుర్తి

హైదరాబాద్ నడిబొడ్డున ఉన్న పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయానికి పొట్టి శ్రీరాములు పేరు మార్చి సురవరం ప్రతాపరెడ్డి పేరును పెట్టాలని రాష్ట్ర ప్రభుత్వం క్యాబినెట్‌లో నిర్ణయించడాన్ని తుంగతుర్తి మండల ఆర్యవైశ్య సంఘం తీవ్రంగా ఖండిస్తుందని ఆర్యవైశ్య జిల్లా పొలిటికల్ చైర్మన్ తాటికొండ సీతయ్య అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. భాషా ప్రయుక్త రాష్ట్రలు ఏర్పడడానికి ఆమరణ నిరాహారా దీక్ష చేసి సాధించిన మహానీయుని పేరు మార్చాలనే ప్రభుత్వ దుష్ట తలంపు సరికాదని అన్నారు. ఈ సమావేశం ఆర్య వైశ్య మండల అధ్యక్షులు ఓరుగంటి శ్రీనివాస్,కార్యదర్శి ఈగ నాగన్న, కోశాధికారి మాశెట్టి వెంకన్న, తల్లాడాకేదారి, తల్లాడశ్రీను,బండారు నాగన్న, తల్లాడ బిక్షం తదితరులు పాల్గొన్నారు.

పత్తి పంటను పరిశీలించిన జిల్లా వ్యవసాయ అధికారి

నవతెలంగాణ-తుర్కపల్లి

తుర్కపల్లి మండలం మండలం మాదాపూర్ రైతు వేదికలో రైతు నేస్తం, రైతు రుణమాఫీ కుటుంబ సభ్యుల నిర్ధారణ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి గోపాల్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా రైతు నేస్తం కార్యక్రమంలో భాగంగా ఇన్సూరెన్స్ ద్వారా శాస్త్రవేత్తలు వరిలో సుడిదోమ, ఆకుపచ్చ తెగులు, అపరాల సేద్యం గురించి వివరించారు. కొండాపూర్ గ్రామంలో పంట నమోదును పరిశీలించారు.రైతులకు వరి పత్తి పంటలకు అవసరమైన యాజమాన్య పద్ధతులను వివరించారు. ఈ కార్యక్రమంలో యాదగిరిగుట్ట డివిజనల్ అధికారి శాంతినిర్మల, మండల వ్యవసాయ అధికారి శ్రీ ఉమా, వ్యవసాయ విస్తరణ అధికారులు పృథ్వీ తిరుమల్ రావు, రాకేష్, దివ్య, ఉమా, జెస్సి, రైతులు పాల్గొన్నారు.

జనావాసాల మధ్య బయోమెడికల్ వ్యర్థాలు పారబోత

- స్థానిక హాస్పిటల్‌పై చర్యలు తీసుకోవడంలో విఫలం
- మున్సిపల్ శాఖ, వైద్యశాఖ నిర్లక్ష్యం

నవతెలంగాణ-భువనగిరి

భువనగిరి పట్టణం కిసాన్‌నగర్ జనావాసాల మధ్యనే బయో మెడికల్ వ్యర్థాలను గుర్తు తెలియని వ్యక్తులు పారబోశారు. ఆ యొక్క బయో మెడికల్ వ్యర్థాలలో పాత ఓంకార్ టాకీస్ ప్రక్కన ఉన్న శ్రీ వెంకటేశ్వర హాస్పిటల్ యొక్క ప్రెస్క్రిప్షన్ లెటర్లు ఉన్నాయి.మంగళవారం తెల్లవారుజామున పెద్దఎత్తున జనవాసాల మధ్యన బయో మెడికల్ వ్యర్థాలు పారవేయడంతో చుట్టుపక్కల ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తూ మున్సిపల్ అధికారులకు ఫిర్యాదు చేశారు. యొక్క బయో మెడికల్ వ్యర్థాలు మున్సిపల్ సిబ్బంది శ్రీ వెంకటేశ్వర వెటర్నరీ హాస్పిటల్ నుండి తీసుకువచ్చి పారవేశారన్న ఆరోపణలు ఉన్నాయి.బయో మెడికల్ వ్యర్థాలను తొలగించడానికి ప్రత్యేకమైన సంబంధిత ఇండస్ట్రీస్ వారికి అప్పగించే ఒప్పందం చేసుకున్న తర్వాతనే వైద్యశాలలకు అనుమతిస్తారు.ఈ ప్రయివేట్ ఆస్పత్రి ఒప్పందం చేసుకున్న తర్వాత అనుమతి ఇచ్చారా లేక ఒప్పందం కాలపరిమితి ముగిసిందా అనే అనుమానాలు ఉన్నాయి.

బయో మెడికల్ వ్యర్థాలతో అనారోగ్యాలు

బయోమెడికల్ వ్యర్థాలతో ప్రజలు తీవ్రమైన అనారోగ్య పాలవుతారు. జనవాసాల మధ్య పారవేయడం ప్రభుత్వ చట్టాల ప్రకారం నేరం. శ్రీ వెంకటేశ్వర హాస్పిటల్‌పై ఇటీవల ఇండియన్



మెడికల్ అసోసియేషన్ (ఐఎంఏ) వారు హాస్పటల్ వద్దకు వెళ్లి ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా హాస్పిటల్‌లో నిర్వహిస్తున్నారని నిరసన తెలిపి జిల్లా వైద్య అధికారులకు హాస్పటల్ పై ఫిర్యాదు చేశారు. జిల్లా వైద్యాధికారులతో లోపాయకరంగా అవగాహన కుదుర్చుకొని అనుమతులు ఉండేటట్లు చేసుకున్నట్లు పలు ఆరోపణలు ఉన్నాయి . మధ్యవర్తులకు పెద్ద ఎత్తున మూల్యం చెల్లించినట్లు సమాచారం. ప్రజలకు అనారోగ్యం కలిగించే విధంగా చెత్తాచెదారాన్ని బయో మెడికల్ వ్యర్థాలను ఆ ఆస్పత్రివారే నిర్లక్ష్యంగా మున్సిపల్ సిబ్బందికి లేక ప్రయివేట్ వ్యక్తులకు అప్పజెప్పి ఇండ్ల మధ్యనే వేస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి. ప్రజల ప్రాణాలతో ఆరోగ్యంతో చెలగాటమాడుతున్నారు.

బయో మెడికల్ వ్యర్థాలు

బయోమెడికల్ వ్యర్థాలు ఘన లేదా ద్రవంగా ఉండవచ్చు. విస్మరించబడిన రక్తం , షార్ప్‌లు, అవాంఛిత మైక్రోబయోలాజికల్ కల్చర్‌లు మరియు స్టాక్‌లు, గుర్తించదగిన శరీర భాగాలు (విచ్ఛేదనం ఫలితంగా ఉన్న వాటితో సహా), ఇతర మానవ లేదా జంతువుల కణజాలం, ఉపయోగించిన పట్టీలు మరియు డ్రెస్సింగ్‌లు, విస్మరించిన చేతి తొడుగులు, ఇతర వైద్య సామగ్రి వంటివి అంటు వ్యర్థాలకు ఉదాహరణలు. రక్తం,శరీర ద్రవాలతో సంబంధంలో, పైన వివరించిన లక్షణాలను ప్రదర్శించే ప్రయోగశాల వ్యర్థాలు. వేస్ట్ షార్ప్‌లలో కలుషితమైన (ఉపయోగించని విస్మరించబడిన) సూదులు, స్కాల్‌పెల్స్ , లాన్‌సెట్‌లు మరియు చర్మంలోకి చొచ్చుకుపోయే సామర్థ్యం ఉన్న ఇతర పరికరాలు ఉంటాయి.బయోమెడికల్ వ్యర్థాలు జీవసంబంధ, వైద్య వనరులు మరియు వ్యాధుల నిర్ధారణ, నివారణ లేదా చికిత్స వంటి కార్యకలాపాల నుండి ఉత్పన్నమవుతాయి. బయోమెడికల్ వ్యర్థాల యొక్క సాధారణ జనరేటర్లు (లేదా ఉత్పత్తిదారులు) ఆస్పత్రులు, ఆరోగ్య క్లినిక్‌లు , నర్సింగ్‌హోమ్‌లు, ఇతరములు ఉన్నాయి. బయోమెడికల్ వ్యర్థాల వల్ల జీవ రసాయన ప్రమాదాలు ఎదుర్కునే అవకాశం ఉంది గాలి ద్వారా వ్యాప్తి చెందే వ్యాధులు ప్రజలకు అంటుకునే అవకాశం ఉంది. కిసాన్‌నగర్ లో పడవేసిన వ్యర్థాలలో ఇంజెక్షన్లు, నిడిల్సు గ్లూకోజ్ ఐవీ సెట్స్, రక్తంతో కూడిన దూది, వాడి పడేసిన కాటన్, మందుల కాలి సీసాలు, మందుల డబ్బాలు, వెంకటేశ్వర హాస్పటల్ ప్రిస్క్రిప్షన్, బ్లడ్ టెస్ట్ రిపోర్టులు, ల్యాబ్ మెడికల్ బిల్లులు ఉన్నాయి. బయో మెడికల్ వేస్టేజ్ తీసుకపోయే కంపెనీలతో ఒప్పందం చేసుకున్న తర్వాతనే వైద్యశాలలకు పర్మిషన్ వస్తుంది. ప్రస్తుతం యాదాద్రి భువనగిరి జిల్లాలో రోమా ఇండస్ట్రీస్ కంపెనీతో పలు వైద్యశాలలు ఒప్పందం చేసుకున్నాయి. వీరు ఒప్పందం చేసుకున్నారు లేక ఒప్పందం కాల పరిమితి అయిపోయిందో అనే అనుమానాలు ఉన్నాయి. ఊరంతా ఒక దారయితే ఉలిపిరి కట్టది మరోదారి అన్నట్లు వర్షాకాలంలో పరిశుభ్రత పై ప్రత్యేక చర్యలు తీసుకోవాలని స్థానిక సంస్థలకు రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. రాష్ట్రంలో స్వచ్ఛభారత్ పెద్ద ఎత్తున జరుగుతుంటే ఆ సమయంలో ఇలాంటి ప్రమాదకరమైన వ్యర్థాలను ఇండ్ల మధ్యనే వేయించడం అ వైద్యశాలకే చెల్లింది. అడుగడుగున వైద్యశాల నిర్లక్ష్యం కనబడుతుంది. ప్రజల ఆరోగ్యాలతో చెలగాటమాడుతున్న ఈ వైద్యశాలను జిల్లా వైద్యాధికారులు వెంటనే సీజ్ చేయాలి.జనవాసాల మధ్య నిర్లక్ష్యంగా బయో మెడికల్ వ్యర్థాలను పారవేసిన హాస్పటల్ పై జిల్లా వైద్యశాఖ, మున్సిపల్ శాఖ విచారణ జరిపి వెంటనే చర్యలు తీసుకొని హాస్పిటల్ సీజ్ చేయాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు.

వ్యర్థాలను ఎత్తివేసిన మున్సిపల్



భువనగిరి పట్టణం కిసాన్ నగర్ మాజీ కౌన్సిలర్ ఇంటి పక్కన ఆస్పటల్ సంబంధించిన బయో మెడికల్ వ్యర్థాలను పారవేసిరని మున్సిపల్ సానిటరీ ఇన్స్పెక్టర్కు ఫిర్యాదు అందడంతో అక్కడికి వెళ్లి హుటాహుటిన తీసివేయించారు.

విచారణ జరిపి నోటీసులందిస్తాం
శానిటరీ ఇన్‌స్పెక్టర్ ప్రసాద్

హాస్పిటల్స్ వారు బయో మెడికల్ వ్యర్థాలను పారవేయడం ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకం.ఈ విషయాన్ని పూర్తిస్థాయిలో విచారణ జరిపి సంబంధిత హాస్పటల్ నోటీసులు అందజేస్తాం.

విచారణ జరిపి చర్యలు తీసుకోవాలి.

అడ్డుగా ఉన్నాడని భర్తను హత్య చేసిన భార్య !

- ప్రమాదవశాత్తూ మృతి చెందినట్టుగా చిత్రీకరించిన వైనం
- వారం తర్వాత కొడుకు అసలునిజం చెప్పడంతో కేసు నమోదు

నవతెలంగాణ-సూర్యాపేట రూరల్



వివాహేతర బంధానికి అడ్డుగా ఉన్నాడని కట్టుకున్న భర్తనే ఓ మహిళ గొడ్డలితో నరికి హత్యచేసిన ఘటన సూర్యాపేట మండల పరిధిలో హనుమా నాయక్ తండాలో గత మంగళ వారం రాత్రి చోటుచేసుకొని ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. రూరల్ సీఐ తెలిపిన వివరాల ప్రకారం.. సూర్యాపేట మండల పరిధిలోని హనుమానాయక్ తండాకు చెందిన ధరావత్ కౌసల్య(42), సైదా(45)లు భార్యాభర్తలు. కౌసల్య అదే తండాకు చెందిన మరొకరితో వివాహేతర సంబంధం పెట్టుకొని తన బంధానికి భర్త సైదా అడ్డువస్తూ గొడవ పడుతున్నాడనే నెపంతో మంగళవారం రాత్రి సుమారు 11:30 గంటల సమయములో భర్త సైదాను గొడ్డలితో నరికడంతో సైదా అక్కడికక్కడే మృతి చెందాడు. ఆమెపై అవమానం రాకుండా పథకం ప్రకారం మృతుడు బాగా త్రాగి వచ్చి తూలి చెక్క బల్ల అంచుపై పడగా గాయము అయి చనిపోయినాడని అందరినీ నమ్మించినది. ఇట్టి హత్యను నేరస్థురాలి చిన్న కొడుకు వినోద్ చూడగా.. ఆమె అతన్ని బ్రతిమిలాడి హత్య విషయము బయట తెలిస్తే తాను జైలుకు పోతానని మీరు బ్రతకడము కష్టం అవుతుందని చెప్పింది. వినోద్ ఇట్టి విషయము ఎవరికి చెప్పలేదు. ఆ మరుసటి రోజు మృతుని దహన సంస్కారాలు పూర్తి చేశారు. ఆదివారం కౌసల్య తన చిన్న కొడుకు వినోద్‌తో గొడవ పెట్టుకోగా వినోద్ తన తండ్రిని తల్లి హత్య చేసిన విషయం తన అన్న సాయికుమార్‌తో చెప్పాడు. సాయి కుమార్ సోమవారం సూర్యాపేట రూరల్ పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. సూర్యాపేట రూరల్ ఎస్ఐ బాలునాయక్ కేసు నమోదు చేయగా, శ్రీ సన్ ప్రీత్ సింగ్ సూచనల మేరకు, డీఎస్పీ రవి ఆధ్వర్యంలో సూర్యాపేట రూరల్ సీఐ సురేంధర్ రెడ్డి దర్యాప్తు చేసి మంగళవారం నిందితురాలు ధరావత్ కౌసల్యను అరెస్ట్ చేసి, హత్యకు ఉపయోగించిన గొడ్డలిని సీజ్ చేసి రిమాండ్‌కు పంపినట్టు తెలిపారు.

ద్విచక్ర వాహనదారునిపై దారిదోపిడీ

నవతెలంగాణ-నేరేడుచర్ల



ద్విచక్రవాహనంపై వెళుతున్న ఓ యువకునిపై దాడి చేసి నగదు దోచుకెళ్లిన ఘటన మండల పరిధిలోని పెంచికల్ దీన్న కల్లూరు గ్రామల మధ్యలో సోమవారం రాత్రి చోటుచేసుకుంది. ఎస్ఐ రవీందర్ తెలిపిన వివరాల ప్రకారం.. కల్లూరు గ్రామానికి చెందిన సిరికొండ నవీన్(31) అనే వ్యక్తి నేరేడుచర్లలో ఓ పెయింటింగ్ షాప్ నడుపుతున్నాడు. రోజు మాదిరిగానే సోమవారం రాత్రి 9 గంటల సమయంలో షాప్ బంద్ చేసుకొని వచ్చిన కలెక్షన్ డబ్బులు రూ.8వేలను తీసుకొని బైక్‌పై తన గ్రామానికి వెళ్తుండగా.. మార్గం మధ్యలో పెంచికలదిన్నె గ్రామ శివారు దగ్గరకు వచ్చేసరికి ఇద్దరు గుర్తు తెలియని వ్యక్తులు బండిపై వచ్చి కల్లూరు వెళ్ళేది ఇటు వైపేనా అని, దారి చూపించు అని నవీన్‌ను అడగగా నవీన్ తన యొక్క బండిని ఆపి ఇటు వైపే వెళ్లేదని దారి చూపించినాడు. అంతలోనే బండి దిగి ఒక వ్యక్తి ఎక్కడికి వెళుతున్నావ్‌రా అని చేతితో మూతిపై గుద్దాడు. అంతలోనే వేరొక బండిపై మరో ఇద్దరు వ్యక్తులు వచ్చి నలుగురు కలిసి గట్టిగా పట్టుకుని పాయింట్ జేబులో ఉన్న ఎనిమిది వేల రూపాయలు గుంజుకొని వారి బండ్లపై కొంచెం దూరం వెళ్లి మరల తిరిగి వెనకకు వచ్చి నవీన్ జేబులో ఉన్న సెల్ ఫోన్‌ను గుంజుకొని పగలగొట్టి పారిపోయారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు ఎస్సైతెలిపారు.



ఫ్లైఓవర్ వద్దంటూ ఎమ్మెల్యేకు వినతి

నవతెలంగాణ-తిరుమలగిరి

ఫ్లైఓవర్ వద్దు.. రోడ్డె ముద్దు అనే అంశంపై మంగళ వారం మండల కేంద్రంలోని బాలాజీ ఫంక్షన్ హాల్లో అఖిలపక్ష సమావేశం నిర్వహిం చారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే మందుల సామేలు హాజరై మాట్లాడారు. ఫ్లై ఓవర్ నిర్మించడం వల్ల పలు వ్యాపారస్తులకు, ఇంటి యజమానులకు, చిరు వ్యాపారులకు నష్టం వాటిల్లుతుందని ఫ్లైఓవర్ నిర్మాణం కేంద్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు నిర్ణయించిందన్నారు. ఈ అంశంపై ఎమ్మెల్యే మందుల సామెలుకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు సుంకరి జనార్ధన్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎల్సోజు నరేష్, అఖిలపక్ష కమిటీ నిర్వాహకులు, మాజీ ఎంపీపీ కొమ్మినేని సతీష్, బత్తుల శ్రీను, తన్నీరు రాంప్రభు, రామచంద్రయ్య గౌడ్, గుండా భాస్కర్, చేను శ్రీను, కిరణ్ కుమార్ పాల్గొన్నారు.

విద్యార్థులకు మెరుగైన విద్యతో పాటు, నాణ్యమైన భోజనాన్ని అందించాలి



- విద్యార్థుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు
- కలెక్టర్ సి.నారాయణరెడ్డి

నవతెలంగాణ -నల్గొండ కలెక్టరేట్

రెసిడెన్షియల్ పాఠశాలలు, కేజీబీవీలు, సంక్షేమ వసతి గృహాలు, అదేవిధంగా ప్రభుత్వ పాఠశాలల్లో అందిస్తున్న మధ్యాహ్న భోజనం విషయంలో పూర్తి నాణ్యత ఉండాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి ఆదేశించారు.మంగళవారం ఆయన నల్గొండ జిల్లా కేంద్రంలోని బోయవాడ పట్టణ రెసిడెన్షియల్ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసి 6, 7 వ తరగతి విద్యార్థులతో ముఖాముఖి మాట్లాడారు. విద్యార్థులకు అందిస్తున్న చదువు, భోజనం, అల్పాహారం, ఇతర సౌకర్యాలను అడిగి తెలుసుకున్నారు. అల్పాహారాన్ని తక్కువగా ఇస్తున్నారని, దోమల సమస్య ఉందని, దుప్పట్ల కొరత ఉందని, ప్రత్యేకించి నోట్ బుక్కులు యూనిఫారమ్ కావాలని విద్యార్థులు కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. ఇందుకు జిల్లా కలెక్టర్ స్పందిస్తూ ఎట్టి పరిస్థితులలో మెనూ పాటించాలని, మెనూ ప్రకారం కాకుండా తగ్గించి భోజనం పెట్టినట్లయితే సంబంధితులపై కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు. అనంతరం జిల్లా కలెక్టర్ పాఠశాల వంటగదిని తనిఖీ చేయడమే కాకుండా, మంగళవారం విద్యార్థులకు వడ్డించే ఆహార పదార్థాలను తనిఖీ చేశారు. ప్రభుత్వం ఇచ్చిన మెనూ ప్రకారమే అల్పాహారం, భోజనం వడ్డించాలని వారం రోజుల్లో పూర్తిస్థాయిలో మార్పు రావాలని, లేనట్లయితే చర్యలు తీసుకుంటామన్నారు. ఆయన వెంట ఎంఈఓ అరుంధతి, ఇన్‌చార్జి స్పెషల్ ఆఫీసర్ ప్రభాకర్ ఉన్నారు.

ప్రత్యేక సవరణతో ఓటరు జాబితా
పేర్ల చేర్పులూ.. తొలగింపులు త్వరగా పూర్తి చేయాలి

ఓటరు జాబితా ప్రత్యేక సవరణ ముందస్తు కార్యక్రమంలో భాగంగా ఓటరు జాబితాలో ఓటర్ల పేర్ల చేర్పులు, తొలగింపులను పూర్తి జాగ్రత్తగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ సి. నారాయణరెడ్డి ఆదేశించారు. మంగళవారం రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి అన్ని జిల్లాల కలెక్టర్లతో ఓటరు జాబితా ప్రత్యేక సవరణ ముందస్తు కార్యక్రమంలో భాగంగా నిర్వహిస్తున్న ఇంటింటి పరిశీలన,పట్టభద్రుల,ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల పై హైదరాబాద్ నుండి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన అనంతరం జిల్లా కలెక్టర్ ఆర్డీవోలతో ఇదే విషయంపై సమీక్ష నిర్వహించారు. ఎన్నికల సంఘం నియమ నిబంధనలు ప్రకారం ఫారం 6,7,8 లను పరిశీలించి పరిష్కరించాలని చెప్పారు. ఓటరు జాబితాలో చనిపోయిన, శాశ్వతంగా వలస వెళ్లిన వారి పేర్ల తొలగింపు,అలాగే చేర్పులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. పోలింగ్ కేంద్రాల హేతుబద్ధీకరణ లో భాగంగా బిఎల్వోలు నూటికి నూరు శాతం పోలింగ్ కేంద్రాలను, పోలింగ్ కేంద్రాల లొకేషన్లను పరిశీలించి ఫోటో అప్లోడ్ చేయాలని తెలిపారు. హైదరాబాద్ నుండి రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి కార్యాలయం అధికారులు పాల్గొనగా,జిల్లా నుండి స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ టి.పూర్ణ చంద్ర, అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్,మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్, స్పెషల్ కలెక్టర్ నటరాజ్, నల్గొండ ఇన్చార్జి ఆర్డీవో శ్రీదేవి, చందూరు ఆర్డీవో సుబ్రహ్మణ్యం, తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలలు పరిశుభ్రంగా ఉండాలి

- కలెక్టర్ హనుమంత్ కే.జెండగే

నవతెలంగాణ-వలిగొండ



పాఠశాలలు పరిశుభ్రంగా ఉండాలని కలెక్టర్ హనుమంతుకె.జెండగే అన్నారు. మంగళవారం కలెక్టరు వలిగొండ మండలం టేకులసోమారం జిల్లా పరిషత్ పాఠశాలను ఆకస్మికంగా సందర్శించారు. తొమ్మిది, పదవ తరగతులకు సంబంధించి సైన్స్, సోషల్ సబ్జెక్టులపై విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు.చదువులో వెనుకబాటు ఉన్న పిల్లల పట్ల ప్రత్యేక తరగతుల తీసుకోవాలని సూచించారు.పాఠశాలలో చేపట్టిన అమ్మ ఆదర్శపాఠశాల పనులను పరిశీలించారు. పాఠశాలలో నీరు నిల్వ ఉండకుండా చూడాలని, స్కూల్ ఆవరణలో ఇంకుడు గుంత ఏర్పాటు చేసుకోవాలన్నారు.డ్రయినేజీవ్యవస్థను బాగు చేయించాలని, వారంలోగా పెండింగ్ పనులు పూర్తి చేయించాలని ఆదేశించారు.ఆయన వెంట మండల అభివృద్ధిఅధికారి జితేందర్‌రెడ్డి, మండల పంచాయతీ అధికారి కేదారేశ్వర్, ప్రధానోపాధ్యాయురాలు కనకదుర్గ తదితరులు ఉన్నారు.

పత్తి సాగులో యాజమాన్య పద్ధతులను అవలంబించాలి

- వ్యవసాయ విశ్వవిద్యాలయం ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ అనిల్‌కుమార్



నవతెలంగాణ-రామన్నపేట

సమయానుకులంగా వర్షాలు కురుస్తున్నందున పత్తి వరి సాగు చేస్తున్న రైతులు వివిధ రకాల యాజమాన్య పద్ధతులను సరైన పద్ధతిలో అవలంబించాలని ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణా రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం, ఏరువాక కేంద్రం ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ బి.అనిల్‌కుమార్, శాస్త్రవేత్త డా.కే.మమత సూచించారు.మంగళవారం మండలంలోని అధిక సాంద్రత పత్తి సాగు చేస్తున్న పంటలను, సాధారణ పత్తి, వరి చేళ్లను వారు పరిశీలించి మాట్లాడారు.సమయానుకూలంగా యూరియా, పోటాస్ ఎరువులను అందించాలన్నారు. పత్తిలో రసం పీల్చే పురుగుల నివారణకు సస్యరక్షణ చర్యలు వ్యవసాయ అధికారుల సలహాలు, సూచనలతో నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ఏజాజ్ అలీ ఖాన్, వ్యవసాయ విస్తరణ అధికారి కిరణ్, రైతులు పాల్గొన్నారు.

మహిళలు సమాజ అభివృద్ధికి ప్రదాతలు

- మహిళలపై జరుగుతున్న దాడులను తిప్పి కొడదాం
- ఐద్వా జిల్లా ప్రధానకార్యదర్శి పాలడుగు ప్రభావతి



నవతెలంగాణ-క్లాక్‌టవర్

సమాజంలో సగభాగముగా ఉన్న మహిళలు సమాజ అభివృద్ధికి ఎంతో కృషి చేస్తున్నారని మహిళలు లేనిదే సమాజం ముందుకు పోదని, మహిళలపై జరుగుతున్న అఘత్యాలను తిప్పి కొడదామని ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు ప్రభావతి అన్నారు. మంగళవారం కనగల్లు మండల



కేంద్రంలో ఎండి. సుల్తానా అధ్యక్షతన ఆ సంఘం మండల మహాసభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఢిల్లీ నడివీధులలో ప్రాణాలు కాపాడాల్సిన డాక్టర్‌ను అత్యంత ఘోరంగా లైంగికదాడి జరిపిన నిందితులను కఠినంగా శిక్షించడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారన్నారు. రోజురోజుకు మహిళలపై హత్యలు ,లైంగికదాడులు, వేధింపులు, కిడ్నాప్లు పెరిగిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. దేశం తలదించుకునే ఈ చర్యలను పాలక ప్రభుత్వాలు ఖండించకపోవడం చర్యలు తీసుకోకపోవడం ఏమిటని ప్రశ్నించారు. మహిళల సంక్షేమం కొరకు ప్రభుత్వాలు పాటుపడడం లేదని అన్నారు. ఎన్నికలలో మహిళలకు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. మహిళ పొదుపు సంఘాలకు రావలసిన పావలా వడ్డీ రుణాలు ఇవ్వాలన్నారు మహిళలకు ప్రతి గ్రామంలో బిల్డింగులు నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేశారు. అనంతరం మండలనూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షురాలుగా కుతాడి రాములమ్మ, ప్రధాన కార్యదర్శిగా ఎండి.సుల్తానా ఉపాధ్యక్షురాలు సుజాత ఉపాధ్యక్షురాలుగా సుజాత పార్వతమ్మ గడ్డం పార్వతమ్మ అరుణ లను ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమంలో మండల నాయకులు పద్మ యశోద లక్ష్మి నాగమ్మ వరలక్ష్మి సుజాత తదితరులు పాల్గొన్నారు.



- జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండ శ్రీశైలం

జమిలీ ఎన్నికలు ఫెడరల్ స్ఫూర్తి కి విరుద్ధం

నవతెలంగాణ - చండూరు

జమిలీ ఎన్నికల విధానాన్ని కేంద్ర క్యాబినెట్ ఆమోదం తెలపడం సరైనది కాదని, ఫెడరల్ స్ఫూర్తికి విరుద్ధమని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండ శ్రీశైలం అన్నారు. మంగళవారం చండూరు మండల కేంద్రంల ఆ పార్టీ మండల మహాసభకు సీనియర్ నాయకులు చిట్టి మల్ల లింగయ్య అధ్యక్షత వహించారు.ఈ సందర్భంగాఆయన మాట్లాడుతూ,2029 నుంచి ఒకే దేశం- ఒకే ఎన్నిక విధానాన్ని ఎన్డీఏ ప్రభుత్వం కేంద్ర క్యాబినెట్ లో ప్రవేశ పెట్టడం ఫెడరల్ స్ఫూర్తికి విరుద్ధమన్నారు. దేశంలో ప్రతిపక్ష పార్టీలని జమిలీ ఎన్నికల పద్ధతి అనుకూలం కాదని చెప్తు వస్తున్నప్పటికీ బీజేపీ ప్రభుత్వం మొండిగా వ్యవహరిస్తుందని విమర్శించారు. గత ఏడాది పది రాష్ట్రాల శాసనసభ ఎన్నికలు జరిగాయని, వీటికి2028 మళ్లీ ఎన్నికలు జరగవలసి వస్తుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేసి ప్రజా సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. డిండి ఎత్తిపోతల పథకం డిపిఆర్‌ను ఆమోదించి వెంటనే పనులు పూర్తి చేయాలని, పర్యావరణ అనుమతులు, అటవీ శాఖ అనుమతులు ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు జెర్రిపోతుల ధనుంజయ గౌడ్, చిట్టి మల్ల లింగయ్య, వెంకటేశం, కొత్తపల్లి నరసింహ, గౌసియా బేగం, బల్లెం స్వామి ఈరటి వెంకన్న, లింగస్వామి, సైదులు, స్వామి, లక్ష్మమ్మ, లింగమ్మతదితరులు పాల్గొన్నారు.

పల్లె వెలుగు బస్సు ను నడిపించాలి

మునుగోడు : మునుగోడు నియోజకవర్గం లోని ప్రతి గ్రామానికి పల్లె వెలుగులు బస్సులు నడిపించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు బండ శ్రీశైలం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు . మంగళవారం మండలంలోని గూడపూర్ , కొరటికల్ గ్రామాలలో నిర్వహించిన గ్రామ శాఖ మహాసభలో ఆయన మాట్లాడారు. మునుగోడు నియోజకవర్గంలో గ్రామానికి మధ్య ఉన్న రోడ్లు గుంతల మయంగా మారడంతో రోడ్ల వెంట ప్రయాణం చేయడానికి అంతరాయంగా ఆ రోడ్ల నిర్మాణంకు నిధులు కేటాయించి మరమ్మతులు చేయించాలని కోరారు.ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి మిర్యాల భరత్ , మండల కమిటీ సభ్యులు వేముల లింగస్వామి ,గూడపూర్ గ్రామ కార్యదర్శి పగడాల కాంతయ్య , కొరటికల్ గ్రామ కార్యదర్శి బోడిసె శివ , కట్ట కల్వకుంట్ల గ్రామ కార్యదర్శి పగిళ్ల మధు , పలివెల గ్రామ కార్యదర్శి పూల శ్రీను , కల్వలపల్లి గ్రామ కార్యదర్శి ఒంటెపాక అయోధ్య , కిష్టాపురం గ్రామ కార్యదర్శి పర్సనబోయిన లింగస్వామి, చల్మెడ గ్రామ కార్యదర్శి కొంక రాజయ్య, కొంపెల్లి గ్రామ కార్యదర్శి పగిళ్ల సైదులు పాల్గొన్నారు.



కార్యకర్తలకు అండగా బీఆర్ఎస్

నవతెలంగాణ-తుంగతుర్తి

కార్యకర్తలకు అండగా బీఆర్ఎస్ ఉంటుందని, పార్టీ సభ్యత్వం ఉన్న ప్రతి కార్యకర్తకూ ప్రమాద బీమా సౌకర్యం కల్పించామని మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్ అన్నారు. మంగళవారం తిరుమలగిరిలోని మాజీ ఎమ్మెల్యే నివాసంలో ప్రమాద బీమా చెక్కులను బాధితులకు అందజేసి మాట్లాడారు. ఈ మేరకు తుంగతుర్తి మండల పరిధిలోని మంచి తండా గ్రామపంచాయతీ పరిధిలోని సీతారాం తండాకు చెందిన లకావత్ సోముల గత కొద్ది రోజుల క్రితం అనారోగ్యంతో మరణించడంతో అతని భార్య జయమ్మకు రెండు లక్షల రూపాయల చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు తాటికొండ సీతయ్య మాజీ ఎంపిటిసి మాన్సింగ్ నాయక్. గోపగాని వెంకన్న మల్లికార్జున్. తడక మల్ల రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
నమ్మదగ్గ తెలుగు దినపత్రిక
నల్లగొండ, సూర్యాపేట
యాదాద్రిభువనగిరి
బుధవారం | సెప్టెంబర్ 25, 2024 | www.navatelangana.com

సేవా భావాన్ని పెంపొందించుకోవాలి

నవతెలంగాణ- దేవరకొండ

విద్యార్థులు సేవా భావాన్ని పెంపొందించుకోవాలని తద్వారా సమాజంలో క్రియాశీల పాత్ర పోషించే అవకాశం కలుగుతుందని డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ రమావత్ రవి అన్నారు. మంగళవారం స్థానికమునగాల కొండలరావు ప్రభుత్వ డిగ్రీ కళాశాల లో జాతీయ సేవా పథకం దినోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు .సేవా భావం ఉన్నతమైన స్థానంలో నిలపడానికి దోహదం చేస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కె.పృథు, ఎన్ఎస్ఎస్ ఆఫీసర్లు డాక్టర్ వి. మకట్ లాల్, ,ఎస్కే ఆరిఫా, అధ్యాపక అధ్యాపకేతర బృందంతో పాటు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

మున్సిపల్ పారిశుధ్య కార్మికులకు ఉచిత హెల్త్ క్యాంప్

నవతెలంగాణ- దేవరకొండ

స్వచ్ఛతా హి సేవ-2024 కార్యక్రమంలో భాగంగా దేవరకొండ మున్సిపాలిటీలో పనిచేసే కార్మికులకు, వివిధ విభాగాల సిబ్బందికి మంగళవారం మున్సిపల్ కార్యాలయ ఆవరణలో ఉచిత హెల్త్ క్యాంపు నిర్వహించారు. బొడ్డుపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య బృందం ఆధ్వర్యంలో బీపి, షుగర్, హిమోగ్లోబిన్, రక్త పరీక్షలు నిర్వహించారు.అనంతరం మందులు పంపిణీచేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ ఆలంపల్లి నరసింహ ,మున్సిపల్ కమిషనర్ భాస్కర్ రెడ్డి , డాక్టర్ విజయ, డాక్టర్ అలియా అంజుమ్, సి హెచ్ ఓ మనోహర్, హెచ్ ఇ ఓ గురు స్వామి, మున్సిపల్ సానిటరీ ఇన్స్పెక్టర్ శంకర్, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ సక్రు నాయక్, మెప్మా టీఎంసీ జగమంతు, తదితరులు పాల్గొన్నారు.

నిర్లక్ష్యంపై ఆగ్రహం

- అధికారులపై కొరడా జలిపించిన కలెక్టర్
- ఎంపీడీవో, పంచాయతీ కార్యదర్శి సస్పెన్షన్
- మరో పంచాయతీ కార్యదర్శి విధుల నుండి తొలగింపు
- విధుల పట్ల నిర్లక్ష్యం వహించే వారిని ఉపేక్షించేది లేదు
- అధికారులను హెచ్చరించిన కలెక్టర్
- మండల ప్రత్యేక అధికారులతో ప్రత్యేక వీడియో కాన్ఫరెన్స్



నవతెలంగాణ -నల్లగొండ కలెక్టరేట్

పారిశుధ్య కార్యక్రమాలలో భాగంగా అన్ని గ్రామ పంచాయతీలకు గడ్డి కోత యంత్రాలను కొనుగోలు చేయాలని ఆదేశించినప్పటికీ 37 గ్రామపంచాయతీలకు గాను కేవలం 10 గ్రామపంచాయతీలకు మాత్రమే గడ్డి కోత యంత్రాలను కొనుగోలు చేసి 27 గ్రామపంచాయతీలకు కొనుగోలు చేయకుండా నిర్లక్ష్యం వహించడం, అలాగే మొక్కల పెంపకం, కంపోస్ట్ షెడ్, పారిశుధ్య కార్యక్రమాలను సక్రమంగా నిర్వహించకపోవడం వంటి కారణాలవల్ల నల్గొండ జిల్లా, గుర్రంపోడు మండల ఎంపీడీవో మంజులను జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి సస్పెండ్ చేశారు.మంగళవారం జిల్లా కలెక్టర్ జిల్లా కలెక్టర్ కార్యాలయం నుండి మండల ప్రత్యేక అధికారులు, మండల స్థాయి అధికారులతో వివిధ అంశాలపై నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ సందర్భంగా గుర్రంపోడు మండలంలో పారిశుధ్య కార్యక్రమాలపై సమీక్ష సందర్భంగా నిర్లక్ష్యం పై గుర్రంపోడు ఎంపీడీవోను సస్పెండ్ చేశారు. గడ్డి కోత యంత్రాల కొనుగోలు చేయకపోవడం, మొక్కల పెంపకం, పారిశుధ్య కార్యక్రమాలు, కంపోస్ట్ షెడ్ నిర్వహణ పట్ల నిర్లక్ష్యం వహించినందుకుగాను గుర్రంపోడు ఎంపీడీవోను సస్పెండ్ చేస్తున్నట్లు తెలిపారు.అలాగే పెద్దవూర మండలం, పులిచర్ల గ్రామ ఔట్సోర్సింగ్ గ్రామపంచాయతీ కార్యదర్శి కే. నాగరాజు మంగళవారం అనధికారికంగా విధులకు గైర్హాజరు కావడం, మండల ప్రత్యేక అధికారి గ్రామ సందర్శనలో అందుబాటులో లేకపోవడం, గ్రామంలో పారిశుధ్యం, చెత్త సేకరణ, ప్లాంటేషన్ తదితర విషయాలపట్ల నిర్లక్ష్యం కారణంగా ఉద్యోగం నుండి తొలగిస్తున్నట్లు తెలిపారు. అంతేకాక దామరచర్ల మండలం, వాచ్య తాండ జూనియర్ గ్రామపంచాయతీ కార్యదర్శి కే.స్వప్న పారిశుద్యం, మొక్కల పెంపకం తదితర వాటిపట్ల నిర్లక్ష్యం కారణంగా విధుల నుండి సస్పెండ్ చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ వెల్లడించారు. పారిశుధ్య నిర్వహణ, సీజనల్ వ్యాధులు, మొక్కల పెంపకం, తదితర అంశాల పట్ల జాగ్రత్తగా ఉండాలని పదేపదే చెప్పడం తో పాటు, రాతపూర్వకంగా ఉత్తర్వులు జారీ చేసినప్పటికీ నిర్లక్ష్యం వహించడం జరిగిందని, విధుల పట్ల నిర్లక్ష్యం వహించే వారిని ఉపేక్షించేది లేదని ఆయన స్పష్టం చేశారు. పారిశుధ్య లోపం కారణంగా సీజనల్ వ్యాధులు ప్రభలెందుకు అవకాశం ఉందని, ముఖ్యంగా డెంగ్యూ, చికెన్ గున్యా, మలేరియా వంటి జ్వరాలు సోకేందుకు ఆస్కారం ఉందని, దోమల వల్ల ఈ వ్యాధులన్నీ వస్తాయని, దోమలు పెరగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని అన్నారు. ప్రత్యేకించి దోమల నివారణకు పాగింగ్ తో పాటు, గ్రామాలలో ముళ్లపొదలు పిచ్చి మొక్కలు తొలగించేందుకు తప్పనిసరిగా ప్రతి గ్రామపంచాయతీకి గడ్డి కోత యంత్రాలను కొనుగోలు చేయాలని, నీరు నిల్వ ఉండే చోట ఆయిల్ బాల్స్ ను వేయాలని, మురికి కాలువలను ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలని ఆయన మరోసారి తెలిపారు.మండల ప్రత్యేక అధికారులు గ్రామాలు సందర్శించినప్పుడు తప్పనిసరిగా గ్రామంలో శానిటేషన్ తో పాటు, అంగన్వాడి, పాఠశాలలు అన్నింటిని పరిశీలించాలని, వనమహోత్సవం కింద పెంచిన మొక్కలు వీటన్నిటిని తనిఖీచేయాలని ఆదేశించారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ టి. పూర్ణచంద్ర,మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, మండలాల ప్రత్యేక అధికారులు, జిల్లా అధికారులు, అధికారులు, ఈ వీడియో కాన్ఫరెన్స్ కు హాజరయ్యారు.

డ్రగ్స్, సైబర్ నేరాలు, షీటీమ్స్‌పై అవగాహన

నవతెలంగాణ-కోదాడటౌన్



ఎస్పీ ఆదేశాల మేరకు కోదాడ డీఎస్పీ మామిళ్ళ శ్రీధర్ రెడ్డి, ఇన్స్పెక్టర్ రాము పట్టణంలోని కిట్స్ మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో షీ టీమ్స్, సైబర్ నేరాలు, డ్రగ్స్‌పై పోలీసు కళాబృందంతో విద్యార్థినులకు అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ రాము మాట్లాడుతూ విద్యార్థులు, యువత సైబర్ మోసగాళ్ళ వల్ల మోసాలకు గురి కావద్దని, సైబర్ మోసాలపై 1930 టోల్ ఫ్రీ నంబర్‌కు పిర్యాదు చేయాలని అన్నారు. అలాగే వేధింపులపై 100కు సమాచారం ఇవ్వాలని తెలిపారు. అలాగే యువత చెడు వ్యసనాల బారిన పడొద్దు అన్నారు. షీ టీమ్స్ మహిళా ఎస్ఐ నీలిమ మాట్లాడుతూ మహిళల రక్షణపై పటిష్టంగా పనిచేస్తున్నామని, ఆకతాయిలా ఆటలు సాగవని, మహిళలను ఆడపిల్లలను గౌరవించాలని తెలియజేశారు సమస్యలు ఉంటే షీటీం నెంబర్ 8712686056 కు సమాచారమివ్వాలన్నారు. అనంతరం కళాశాల చైర్మన్ నీలా సత్యానారాయణ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ డాక్టర్ నాగార్జున రావు, ప్రిన్సిపల్ గాంధీ, కోదాడ షీ టీం ఏఎస్ఐ కృష్ణమూర్తి, హెడ్ కానిస్టేబుళ్లు గోవిందు, యల్లారెడ్డి, కానిస్టేబుల్ యాకూబ్, మహిళ కానిస్టేబుల్ సాయి జ్యోతి, మహిళ సాధికారిత కేంద్రం డిస్ట్రిక్ట్ మిషన్ కోఆర్డినేటర్ చైతన్య, సఖి సెంటర్ అడ్మినిస్ట్రేటర్ హేమలత,భరోసా సెంటర్ మౌనిక, శృతి, కళాబృందం ఇంచార్జ్ యల్లయ్య, గోపయ్య, గురులింగం, క్రిష్ణ, చారి పాల్గొన్నారు.

అంగన్వాడీ కేంద్రాలను సందర్శించిన డీడబ్ల్యూఓ



నవతెలంగాణ-తిరుమలగిరి

తిరుమలగిరి మున్సిపాలిటీ పరిధిలో ఉన్న అంగన్వాడీ కేంద్రాలు తిరుమలగిరి 1, తిరుమలగిరి 7 బీసీ కాలనీ, జంగాల కాలనీ కేంద్రాలను మంగళవారం జిల్లా సంక్షేమ అధికారి (డి డబ్ల్యు ఓ) నర్సింగరావు ఆకస్మికంగా సందర్శించడం జరిగింది. ఈ మేరకు రికార్డులన్నీ తనిఖీ చేసి, ఫుడ్ బ్యాలెన్స్ లు చెక్ చేయడం జరిగింది.మెనూ పాటిస్తున్నారా లేదా అని అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో ఆయన వెంట అంగన్వాడి సూపర్వైజర్ కందుకూరు మంగమ్మ తదితరులు పాల్గొన్నారు.

పవర్లూమ్ కార్మికులకు ఇండ్లస్థలాలు ఇవ్వాలి



- ఎండి సలీం

నవతెలంగాణ -క్లాక్‌టవర్

ఇండ్లు లేని నిరుపేద పవర్లూమ్ కార్మికులకు 120 గజాల స్థలం ఇచ్చి రాష్ట్ర ప్రభుత్వం ఐదు లక్షలు కేంద్ర ప్రభుత్వం ఐదు లక్షల రూపాయలు ఇంటి నిర్మాణానికి ఇవ్వాలని సీపీఐ(ఎం) పట్టణ కార్యదర్శి ఎండి సలీం డిమాండ్ చేశారు. మంగళవారం పట్టణంలోని 17, 35 వార్డుల ఆ పార్టీ శాఖ మహాసభ పద్మనగర్ లో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జీవనోపాధి కోసం వివిధ ప్రాంతాల నుండి పట్టణానికి వలస వచ్చి అద్దె ఇండ్లలో నివాసం ఉంటూ పవర్లూమ్ కార్మికులుగా జీవనోల పొందుతున్న వీరికి ఇండ్లు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. కుటుంబంలో ఒక మనిషి మరణిస్తే ఎక్కడ ఉంచి దహన సంస్కారాలు చేయాలో అర్థం కాని స్థితిలో కొట్టుమిట్టాడుతున్నారన్నారు. అర్హత కలిగిన వారందరికీ ఇండ్లు, ఇండ్ల స్థలాలు, పెన్షన్లు, రేషన్ కార్డులు, అంత్యోదయ కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అంతకుముందు జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారామ్ ఏచూరి, సీనియర్ నాయకులు అనంతరామ శర్మ అమరవీరుల కు నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు దండెంపల్లి సత్తయ్య పాల్గొని ప్రసంగించారు. అనంతరం సీపీఎం శాఖ కార్యదర్శి గా గంజి నాగరాజు, సహాయ కార్యదర్శి ఎస్ కె. జానీ లని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సీనియర్ సభ్యులు పెండెం రాములు అధ్యక్షతన జరిగిన మహాసభలో శాఖ సభ్యులు మేడిపల్లి సత్తయ్య, పొట్టబత్తుల దశరథ, పెండెం బుచ్చి రాములు, దేవులపల్లి గిరిబాబు, దొమ్మటి యాదగిరి, బిమనపల్లి వీరయ్య , నిమ్మనగోటి సైదులు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సంక్షేమం, అభివృద్ధి

- బీర్ల ఐలయ్యకు క్షమాపణలు చెప్పాలి

నవతెలంగాణ-యాదగిరిగుట్ట రూరల్



కాంగ్రెస్ ప్రభుత్వంతోనే బడుగు, బలహీన వర్గాలకు సంక్షేమం, అభివృద్ధి ఫలాలు అందుతున్నాయని పీఏసీఎస్ డైరెక్టర్, పార్టీ యాదగిరిగుట్ట మండల వర్కింగ్ ప్రెసిడెంట్ యేమాల ఏలేందర్‌రెడ్డి అన్నారు. మంగళవారం యాదగిరిగుట్ట మాసాయిపేటలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యను విమర్శించే స్థాయి కర్రె వెంకటయ్యకు లేదన్నారు.స్థాయిని మరచి విమర్శలు చేయడం తగదని, నోరు అదుపులో పెట్టుకోవాలని,భేషరతుగా వెంటనే క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. రైతు రుణమాఫీ, గ్యాస్ సబ్సిడీ, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం వంటి పథకాలతో సంక్షేమం అభివృద్ధిలో ముందంజలో ఉందన్నారు.,సంక్షేమం, అభివృద్ధిని చూసి ఓర్వలేక బీఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్‌పై విమర్శలు చేస్తున్నారని తెలిపారు.మల్లాపురంలో మెడికల్ కాలేజీ నిర్మించే బాధ్యత మంత్రి కోమటిరెడ్డి వెంకటిరెడ్డి, బీర్ల ఐలయ్య తీసుకున్నారని తెలిపారు.వంగపల్లిలో అండర్‌పాస్ పనులు శరవేగంగా జరుగుతున్నాయని పేర్కొన్నారు.



తెలంగాణ గుజరాత్ వ్యాపారుల మధ్య ఘర్షణ

- నల్లగొండ పట్టణంలో పోలీస్ స్టేషనుకు చేరిన పంచాయతీ

నవతెలంగాణ- నల్గొండ కలెక్టరేట్

నల్లగొండ పట్టణంలో తెలంగాణ, గుజరాత్ వ్యాపారుల మధ్య ఘర్షణ చోటు చేసుకుంది. ఇరు వర్గాలకు చెందిన వ్యాపారులు బాహ బాహికి దిగడంతో పంచాయతీ పోలీస్ స్టేషన్ కు చేరుకుంది. సంచలనం కలిగించిన ఈ సంఘటనకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. నల్లగొండ జిల్లా కేంద్రంలోని తెలంగాణకు చెందిన వ్యాపారులు, గుజరాత్ కు చెందిన మార్వాడి వ్యాపారులు సెల్ ఫోన్ దుకాణాలు నిర్వహిస్తున్నారు. తెలంగాణ వ్యాపారుల కంటే తక్కువ ధరకు మార్వాడీ వ్యాపారస్తులు కొత్త సెల్ ఫోన్లు అమ్మడమే కాకుండా, తక్కువ ధరలో రిపేర్లు చేస్తున్నారు. ఈ క్రమంలో మార్వాడి వ్యాపారస్తుల వల్ల తమ దుకాణాలలో వ్యాపారం జరగడంలేదని తెలంగాణ వ్యాపారస్తులు గత కొంతకాలంగా ఆరోపిస్తున్నారు. సోమవారం మార్వాడి దుకాణంలో సెల్ ఫోన్ మెకానిక్ గా పనిచేస్తున్న మొహిద్ వ్యక్తిపై తెలంగాణ వ్యాపారి దుకాణంలో పనిచేస్తున్న సమీర్ అనే వ్యక్తుల మధ్య ఘర్షణ చోటు చేసుకుంది. వీరిద్దరి మధ్య ఘర్షణ చిలికి చిలికి గాలివానలా మారి ఇరువర్గాలు ఒకరిపై ఒకరు భాహాబాయికి దిగారు. మార్వాడి వ్యాపారులు తమ పొట్ట కొడుతున్నారని తెలంగాణ వ్యాపారస్తులు ఆరోపిస్తున్నారు. దేశంలో ఏ ప్రాంతంలోనైనా బ్రతికే హక్కు ఉందని దీన్ని ఎవరు విస్మరించవద్దని మార్వాడి వ్యాపారస్తులు పేర్కొంటున్నారు. దీంతో ఇరువు వర్గాల పంచాయితీ మంగళవారం టూ టౌన్ పోలీస్ స్టేషన్ కు చేరుకుంది. తనపై దాడి చేసిన సమీర్ పై కేసు నమోదు చేయాలని మోహిద్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసినట్లు టూ టౌన్ ఎస్ఐ నాగరాజు చెప్పారు.

మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీతకు క్షమాపణ చెప్పాలి

నవతెలంగాణ-యాదగిరిగుట్ట



ఆలేరు మాజీ శాసన సభ్యురాలు గొంగిడి సునీత మహేందర్‌రెడ్డి పై అనుచిత వ్యాఖ్యలు చేసిన కాంగ్రెస్ నాయకులు తక్షణం క్షమాపణ చెప్పాలని బీఆర్ఎస్ మండల ప్రెసిడెంట్ కర్రె వెంకటయ్య డిమాండ్ చేశారు. మంగళవారం గుట్టలో ఆయన విలేకర్లతో మాట్లడూతూ గొంగిడి సునీత మహేందర్‌రెడ్డిని విమర్శించే స్థాయి కాంగ్రెస్ మండల ప్రెసిడెంట్ బాలరాజ్‌గౌడ్‌కు లేదన్నారు.స్థాయిని మరిచి విమర్శలు చేయడం తగదన్నారు.మొన్న జరిగిన అసెంబ్లీ సమావేశాల్లో యాదగిరిగుట్ట దేవస్థానానికి నయా పైసా తేలేని ఎమ్మెల్యే ఐలయ్య చేతగానితనానికి నిదర్శనమని చెప్పుకొచ్చారు.సీఎం రేవంత్‌రెడ్డితో కొట్లాడి యాదగిరిగుట్ట అభివృద్ధికి నిధులు తీసుకొచ్చే దమ్ము బీర్ల ఐలయ్యకు లేదన్నారు.కెసిఆర్ హయాంలో యాదగిరిగుట్ట ఎంతో అభివృద్ధి చెందిందని తెలంగాణ ప్రజలందరికీ మాజీ సీఎం కేసీఆర్ ఒక పవిత్ర పుణ్యక్షేత్రాన్ని అందించారన్నారు. ఈ సమావేశంలో పీఏసీఎస్ చైర్మెన్ ఇమ్మడి రాంరెడ్డి,బీఆర్ఎస్ పట్టణ సెక్రెటరీ జనరల్ పాపట్ల నరహరి, నాయకులు రేపాక స్వామి, బీరయ్య, ఆరె శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు.

సామాజిక సేవ అలవరచుకోవాలి : డా.బెల్లి యాదయ్య

నవ తెలంగాణ- నకిరేకల్



ఎవరికోసం వాళ్ల కాకుండా వ్యవస్థ కోసం ప్రతిఒక్కరూ పాటుపడటంలోనే జీవన సాఫల్యం దాగుందని, విద్యార్థిని విద్యార్థులు చదువుతోపాటు సామాజిక సేవను అలవరచుకోవాలని ప్రభుత్వ డిగ్రీ కళాశాల నకిరేకల్ ప్రధానాచార్యులు డా.బెల్లి యాదయ్య అన్నారు. మంగళవారం పట్టణంలోని స్థానిక ప్రభుత్వ కళాశాలలో జాతీయ సేవా పథక దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కళాశాలల్లో , విశ్వవిద్యాలయాల్లో విద్యనభ్యసించే యువకులంతా పల్లెల్లోకి వెళ్లడం కోసమే జాతీయ పథకం రూపొందించబడిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్. ఎస్.ఎస్. ప్రోగ్రాం ఆఫీసర్ హరిత, అధ్యాపకులు నాగు, ప్రవీణ్ రెడ్డి, శ్రీనివాస్, శ్రీనివాసాచారి, శంకర్, నర్సింహాచారి, శివశంకర్, శ్రీను, ఉపేందర్, సతీశ్, కార్యాలయ సిబ్బంది వెంకన్న, సయ్యద్, కార్తిక్, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

కస్తూరిబా పాఠశాలలో డీఈఓ తనిఖీ

నవతెలంగాణ -హాలియా

కస్తూరిబా పాఠశాలను మంగళవారం నల్లగొండ డీఈఓ బొల్లారం బిక్షపతి ఆకస్మికంగా తనిఖీ చేశారు. మధ్యాహ్న భోజన నాణ్యత ఉపాధ్యాయుల పనితీరు విద్యార్థుల ప్రతిభ పట్ల ఆయన ఆరా తీశారు. ఉపాధ్యాయులు విద్యార్థుల ఉన్నతికి కృషి చేయాలన్నారు. ఉపాధ్యా యులు పాఠశాలకు సమయపాలన పాటించాలని ఆయన అన్నారు. ఆయన వెంట మండల విద్యాధికారి బాలునాయక్ స్పెషల్ ఆఫీసర్ హైమావతి ఉన్నారు.

ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కృషి చేయాలి

- టీఎస్ యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి సిరికొండ అనిల్ కుమార్

నవతెలంగాణ నేరేడుచర్ల

ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కృషి చేయాలని, విద్యారంగానికి అధిక మొత్తంలో బడ్జెట్ కేటాయింపులు జరపాలని టీఎస్‌యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి సిరికొండ అనిల్ కుమార్ అన్నారు. సోమవారం నేరేడుచర్లలో జరిగిన పాలకవీడు మండల టీఎస్ యుటిఎఫ్ మండల మహాసభలో ముఖ్యఅతిథిగా పాల్గొని ఆయన మాట్లాడారు. అనంతరం జరిగిన మహాసభలో టీఎస్ యుటిఎఫ్ పాలకవీడు అధ్యక్ష కార్యదర్శులుగా రెడ్డిపల్లి శ్రీనయ్య, బుడిగ అక్కయ్యలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు.

విద్యార్థులకు సామాజిక అవగాహనా సదస్సు

నవతెలంగాణ-చిలుకూరు

విద్యార్థులు నిరంతరం సామాజిక అవగాహన కలిగి ఉండాలని కోదాడ డీఎస్పి ఎం శ్రీధర్ రెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని ఆకుపాముల వద్ద మహాత్మ జ్యోతిరావు పూలే కళాశాలలో జరిగిన అవగాహనా సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరైన మాట్లాడారు. సమాజంలో అసాంఘిక కార్యకలాపాలపై జరుగుతున్న అంశాలను వివరిస్తూ భవిష్యత్తులో విద్యార్థినీ విద్యార్థులు ఇలాంటి ప్రలోభాలకు వెళ్ళవద్దని పలు రకాల సూచనలు సూచించారు విద్యార్థిని విద్యార్థులు శ్వాసక్తితో ఎదిగి సమాజంలో గొప్ప వ్యక్తులుగా ఎదగాలన్నారు ఈ కార్యక్రమంలో ఏటీపీ గోపాలకృష్ణ నరేష్ అధ్యాపక బృందం అప్పారావు నవీను అనిల్ సుధాకర్ సురేష్ లోకేష్ వీరయ్య మధు బ్రహ్మచారి తదితరులు పాల్గొన్నారు.

సేవా స్ఫూర్తితో ముందుకు సాగాలి

నవతెలంగాణ-కోదాడ టౌన్

విద్యార్థులు సేవా స్ఫూర్తితో ముందుకు సాగాలని ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి, తెలుగు లెక్చరర్ వేముల వెంకటేశ్వర్లు సూచించారు. మంగళవారం స్థానిక కెఆర్ఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ సేవా పథక ఆవిర్భావ దినోత్సవం వేడుకల్లో ఆయన మాట్లాడారు. ఇట్టి కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ ఎన్ఎస్ఎస్ చైర్పర్సన్ ఎస్.రమణారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఎన్ఎస్ఎస్‌లో విద్యార్థులు భాగస్వాములు కావడం ద్వారా 'నాకోసం కాదు-మీకోసం' అనే నినాదంతో... విద్యార్థులు తరగతి గదికే పరిమితం కాకుండా, సేవలో భాగస్వాములవ్వాలన్నారు. ఎన్ఎస్ఎస్ డే సందర్భంగా పాటల పోటీలు, వక్తృత్వ పోటీలు, వ్యాసరచన పోటీలు నిర్వహించగా అందులో గెలుపొందిన ప్రతి ఒక్కరికి సర్టిఫికెట్స్ ప్రదానం చేశారు.

సంఘ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

నవతెలంగాణ-కోదాడరూరల్



ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలి అని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు తుమాటి వరప్రసాద్ రెడ్డి అన్నారు. మంగళవారం మండల పరిధిలోని కాపుగల్లు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘ సర్వసభ్య సమావేశము అధ్యక్షులు నంబూరి సూర్యం అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని సంఘ కార్యదర్శి జానీమియా ప్రారంభించగా, నంబూరి సూర్యం సభకు అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమం లో సంఘ డైరక్టర్లు నల్లూరి రమేష్,ముత్తవరపు వీరయ్య, మల్లెల ఆదినారాయణ ,బాలెబోయిన వెంకటేశ్వర్లు, మల్లెల రోశయ్య, జిల్లా వెంకటేశ్వర్లు ,గుండెబోయిన వీరబాబు ,ఏజండ్ల సులోచన ,పొలంపల్లి అచ్చమ్మ కాపుగల్లు మాజీ సర్పంచ్ తొండపు సతీష్ ,గ్రామ పెద్దలు,మహిళలు సంఘ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్ విగ్రహం ధ్వంసం చేసిన వారిని శిక్షించాలి



నవతెలంగాణ-భూదాన్‌పోచంపల్లి

అంబేద్కర్ విగ్రహం ధ్వంసం చేసి నాలుగు రోజులవుతున్న దుండగలను పట్టుకోలేదని,వెంటనే అరెస్టు చేసి శిక్షించాలి ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు దుబ్బ రామకృష్ణ డిమాండ్ చేశారు. మంగళవారం మీసాల గణేష్ ఆధ్వర్యంలో దళిత సంఘాలు, ఎమ్మార్పీఎస్,అనుబంధ సంఘాలు మండల కేంద్రంలో ధర్నా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో బహుజన ప్రజాశక్తి వ్యవస్థాపక అధ్యక్షులు నల్లలక్ష్మణ్, మాజీ ఎంపీపీ మడుగుల ప్రభాకర్,వైస్‌ఎంపీపీ వెంకటేష్, సింగిల్ విండో చైర్మెన్ కందాల భూపాల్‌రెడ్డి, పార్టీ సుధాకర్, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు పాముకుంట్ల బసవయ్య, కంజర్ల గణేశ్, చాపాక భిక్షపతి, సిలువేరు బాల నర్సింహ, మీసాల ప్రశాంత్,కొమ్ము చంటి,మీసాల తరుణ్, కొమ్ము రాకేష్, గుని శ్రీకాంత్, పోతగళ్ల దానయ్య, కరుగళ్ల కుమార్, ఎడ్ల లింగస్వామి, కుక్క కుమార్ ,పోతగల శ్రీను, నల్ల నాగేష్,చెరుకు వెంకటేష్, పాముకుంట్ల దయాకర్, పెద్దల సుధాకర్,కొమ్ము అఖిల్, కొమ్ము చరణ్ పాల్గొన్నారు.

వరల్డ్ వైడ్ బుక్ ఆఫ్‌రికార్డ్ బ్రేక్ చేసిన నారాయణపురంవాసి

- 15.80 సెకండ్లలోనే భారత దేశ రాష్ట్రాలు,రాజధానుల పేర్లను చెప్పిన కుర్రాడు

నవతెలంగాణ-సంస్థాన్ నారాయణపురం



మండలకేంద్రానికి చెందిన డాక్టర్.రాపర్తి నవీన్‌కుమార్,శ్వేత దంపతులు కుమారుడు రాపర్తి మను శ్రీరామ్భారతదేశ రాష్ట్రాలు,రాజధానుల పేర్లను 15.8 సెకండ్లలో చెప్పి వరల్డ్‌వైడ్ బుక్ ఆఫ్ రికార్డులో చోటు దక్కించుకున్నారు.మనుశ్రీరామ్ మిర్యాలగూడ పట్టణంలో సంస్కృతి పాఠశాలలో 4వ తరగతి చదువుతున్నాడు ఎనిమిది సంవత్సారాల ఈ బుడతడు.వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ వారు ఆన్లైన్ ద్వారా నిర్వహించిన పోటీల్లో గెలుపొందిన మను శ్రీరామ్‌కు సంస్థ నిర్వాహకులు కొరియర్ ద్వారా అవార్డును పంపించారు.మను శ్రీరామ్‌ను కుటుంబ సభ్యులతో పాటు పలువురు ప్రముఖులు అభినందిస్తున్నారు.

ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి సమాజ సహకారం చాలా అవసరం

నవతెలంగాణ- మిర్యాలగూడ రూరల్

ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి సమాజ సహకారం చాలా అవసరమని మండల విద్యాధికారి ఎం బాలాజీ నాయక్ పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని రాయినిపాలెం ప్రాథమికోన్నత పాఠశాలలో దాతల సహకారంతో విద్యార్థులకు టై , షూ, బెల్ట్ , మైక్ బహూకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాల అభివృద్ధికి దాతలు ముందుకు రావడం అభినందనీయమని పేర్కొన్నారు. 8 వేల విలువ గలిగిన టై, షూ, బెల్ట్, లను కాకనూరి విజయకుమార్, 4500 రూపాయల విలువ గలిగిన మైక్ సెట్ ను ధూపాటి వెంకటేశ్వర్లు బహూకరించగా వారిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు రాఘవేంద్ర ప్రసాద్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీధర్ రెడ్డి, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ అధ్యక్షురాలు మందా రజిత, గ్రామ పెద్దలు పోలగాని శ్రీనివాస్, ఉపాధ్యాయులు నాగార్జున రెడ్డి సీతారాం వెంకటయ్య, విజయభాస్కర్, రాధా,కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ప్లాస్టిక్ రహిత సమాజమే లక్ష్యం

- **నెహ్రూ యువ కేంద్ర జిల్లా అధికారి ప్రవీణ్ సింగ్**

నవ తెలంగాణ- నార్కట్ పల్లి

ప్లాస్టిక్ రహిత సమాజమే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని నెహ్రూ యువ కేంద్ర జిల్లా అధికారి ప్రవీణ్ సింగ్ పిలుపునిచ్చారు. మండల కేంద్రంలో ఎన్ఎస్ఎస్ ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకుని స్వచ్ఛత ఐ సేవ లో భాగంగా మంగళవారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు మండల కేంద్రంలో అద్దంకి - నార్కట్ పల్లి- విజయవాడ హైవే పై వెంట స్వచ్ఛత కార్యక్రమం నిర్వహించారు. ప్లాస్టిక్ వాడకం,తగ్గించడం పై అవగాహన కల్పిస్తూ .ర్యాలీ నిర్వహించారు. అనంతరం విద్యార్థులకు డైరీ ,పెన్ను ,క్యాప్‌లను అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ మహమ్మద్ ఇస్మాయిల్ ,స్వచ్ఛంద ఆసరా సంస్థ అధ్యక్షులు మేడి హరికృష్ణ, ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎన్ఎస్ఎస్ పీవో సంజీవ్ ప్రకాష్ ,కొండా నాయక్, అధ్యాపకులు వి వెంకటేష్, శంబయ, కమర్ సుల్తానా, యామిని ,అస్మ తేజస్విని, వెంకటేశ్వర్లు, సంతోషి రాణి . పాల్గొన్నారు.

క్రీడలు మానసికోల్లాసానికి దోహదం

నవతెలంగాణ- హాలియా

క్రీడలు మానసికోల్లాసానికి దోహదపడ్తాయని ఎస్సై సతీష్ రెడ్డి అన్నారు. ఎస్ఎఫ్ఐ నాగార్జునసాగర్ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో భగత్ సింగ్ జయంతి సందర్భంగా స్థానిక జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో నియోజకవర్గస్థాయి బాలబాలికల క్రీడా పోటీలు ప్రారంభించారు. అనంతరం మండల విద్యాధికారి బాలు నాయక్, ఎస్సై మాట్లాడుతూ క్రీడా పోటీల ద్వారా విద్యార్థులకు స్నేహపూరిత వాతావరణం ,పోటీ తత్వం నెలకొంటుందన్నారు. కార్యక్రమం లో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆకారపు నరేష్ కంభంపాటి శంకర్ , నాయకులు నల్లబెల్లి జగదీష్, కోరే రమేష్, వెంకట్రాంరెడ్డి, పీఈటీలు పరమేష్, రమేష్ ,నరేష్ రాము చంద్రం, కోటి,సురేష్, గిరి,ముత్తు, చందు వర్షిత్ జానీ తదితర విద్యార్థులు పాల్గొన్నారు.

నెస్ట్స్ సభ్యునిగా డాక్టర్ శరత్ ఎంపిక పట్ల హర్షం

నవతెలంగాణ-మిర్యాలగూడ

నేషనల్ ఎడ్యుకేషన్ సొసైటీ ఫర్ ట్రైబల్ స్టూడెంట్స్ (నేస్ట్స్) సభ్యుడిగా గిరిజన సంక్షేమశాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ డాక్టర్ శరత్ ను కేంద్ర ప్రభుత్వం ఎంపిక చేయడం పట్ల బంజారా ఉద్యోగుల సంఘం,బంజారా సంఘం ఆధ్వర్యంలో హర్షం వ్యక్తం చేస్తున్నట్లు సంఘం రాష్ట్ర కన్వీనర్ మాలోత్ దశరథ్ నాయక్,బంజారా సంఘం నాయకులు సీతారాం నాయక్, మాజీ నీటి సంఘంచైర్మెన్ జాను నాయక్ లు తెలిపారు.మంగళవారం స్థానిక అమరవీరుల స్తూపం వద్ద విలేకర్లతో మాట్లాడుతూ దేశంలోని అన్ని రాష్ట్రాలలో గిరిజన జనాభా ఎక్కువగా వుండి అక్షరాస్యత తక్కువ వున్న రాష్ట్రాలలో శరత్ అద్వర్యంలో విద్యార్థుల కోసం గురుకుల పాఠశాలలు , కళాశాలలు,ఏకలవ్య పాఠశాలలు ఏర్పాటు చేసి గిరిజనుల అభివృద్ధికి పాటుపడాలని వారు కోరారు..కార్యక్రమంలో సూర్య నాయక్,శ్యాం నాయక్,మాన్య నాయక్ తదితరులు పాల్గొన్నారు.

ఎన్నెస్పీ భూముల పరిశీలన



నవతెలంగాణ - నిడమానూరు

ఎన్నెస్పీ భూములను ఆక్రమిస్తే కఠిన చర్యలు ఉంటాయని తహసీల్దార్ జంగాల క్రిష్ణయ్య, ఎన్నెస్పీ డీఈ గోపి నాద్ రెడ్డి హెచ్చరించారు. మంగళవారం మండల కేంద్రం పరిధి లోని సాగర్ ఎడమ కాలువ వెంట ఉన్న అక్రమనకు గురైన ఆ భూములను వారు పరిశీలించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన తరువాత కాలువల పాటిష్టత పై భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అధికారులను నివేదిక సమాపర్చించాలని ఆదేశించారు. దింతో మిర్యాలగూడ సబ్ కలెక్టర్ అమిత్ నారాయణ్ ఆదేశాల మేరకు రెవిన్యూ , ఎన్నెస్పీశాఖల ఆధ్వర్యంలో భూములను పరిశీలించి నివేదికను తయారు చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ చివరి భూములకు నీరు అందించాలనే సంకల్పం తో ప్రభుత్వం చర్యలు తీసుకుందని పేర్కొన్నారు. భూములనీ స్వాధీనం చేసుకొని కాలువల పాటిష్టత ను పెంచేందుకు తగిన చర్యలు తీసుకోనున్నట్లు పేర్కొన్నారు. వారి వెంట ఈఈ లక్ష్మణ్ ఉన్నారు.

ప్రెస్ క్లబ్ సభ్యత్వాల నమోదు

నల్గొండ కలెక్టరేట్ : నల్గొండ ప్రెస్ క్లబ్ సభ్యత్వం కోసం అర్హులైన జర్నలిస్టుల నుండి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు సీనియర్ జర్నలిస్ట్ టి యు డబ్ల్యూ జే (ఐజేయు) రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ప్రభాకర్ రెడ్డి, నల్లగొండ జిల్లా టీయుడబ్లుజె (ఐజెయు) అధ్యక్షుయు గార్లపాటి కృష్ణారెడ్డి తెలిపారు. మంగళవారం నల్గొండ లోని స్థానిక టీఎన్జీవోఎస్ భవన్లో లో జర్నలిస్టులతో సమావేశాన్ని ఏర్పాటు చేసి అనంతరం సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడారు.నల్గొండ టౌన్ లో పనిచేస్తున్న ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా, చిన్న పత్రికల సంపాదకులు, కెమెరామెన్లు, ఫోటోగ్రాఫర్లు, ఎడిషన్ ఇంచార్జీలు, డెస్క్ జర్నలిస్టుల తోపాటు నల్గొండ టౌన్ లో వివిధ హోదాలో పనిచేస్తున్నటు రిపోర్టర్ లు సభ్యత్వ నమోదు కార్యక్రమానికి హాజరై నల్గొండ ప్రెస్ క్లబ్ సభ్యత్వం నమోదు ఫారాలను అందచేశారు. ఈ కార్యక్రమంలో నల్గొండ ప్రెస్ క్లబ్ అడక్ కమిటీ కన్వీనర్లు, కో కన్వీనర్లు,సభ్యులు, వివిధ పత్రికల జర్నలిస్టు పాల్గొన్నారు.

మున్సిపల్ కార్మికులకు ఆరోగ్య రక్షణ ఏది?

- **సాంకేతిక అవగాహన లేకుండా పనులు చేపిస్తున్న అధికారులు**
- **అనారోగ్యం పాలవుతున్న కార్మికులు**

నవతెలంగాణ-భువనగిరి

భువనగిరి పట్టణ మున్సిపల్ కార్మికులకు ఆరోగ్య రక్షణ చర్యలు చేపట్టడం లేదు.సాంకేతిక అవగాహన లేకుండా అధికారులు పనులు చేయించడంతో వారు అనారోగ్యం పాలవుతున్నారు.మున్సిపల్ కార్మికులకు అవసరమైన రక్షణ పరికరాలు,పనిముట్లు ఇవ్వడం లేదు.కార్మిక రక్షణ వృత్తిపరమైన ఆరోగ్యభద్రతలు కల్పించడం లేదు.దీంతో వారు నిత్యం అనారోగ్యం పాలవుతున్నారు.

పాత పద్ధతుల్లోనే పనులు

దేశంలో ఆధునిక పద్ధతుల పనిముట్లతో తో పనులు చేస్తుంటే భువనగిరి మున్సిపాలిటీలో పాత పద్ధతిలోనే నిర్వహణ పనులు చేయిస్తూ మున్సిపల్ కార్మికుల అనారోగ్యాన్ని కారణమవుతున్నారు.భువనగిరి పట్టణం హనుమాన్ వాడకు వెళ్లే రహదారిలో వేసిన పైప్‌లో సాలిడ్‌తో జమ అయ్యింది. దీంతో నీళ్ల ప్రవాహం నిలిచిపోయింది. ఆ పైప్‌లైన్‌లో మురుగు కాలువలో ప్లాస్టిక్ కాగితాలు, ఇసుకతో మొత్తం నిండిపోయింది. ఇటీవల పక్కన మురుగు కాల్వ నూతన నిర్మాణం కోసం పైప్‌లైన్‌లోకి నీరు రాకుండా ఇసుక పోశారు. దీంతో ఆ ఇసుక మొత్తం పూడిక పోయింది.నీరు నిల్వ ఉండి దోమలకు, ఈగలకు నిలయమైపోయింది.నీరు వెళ్లక పోవడంతో కార్మికులు పైపులైన్ ద్వారా నీరును తొలగించడానికి అధునాతన పద్ధతులు అవలంబించలేదు.పొడవాటికట్టతో మట్టిని తొలగించడానికి మూడు గంటలు శ్రమ పడాల్సి వచ్చింది.అయినా పూర్తిస్థాయిలో నీటి ప్రవాహం పోవడం లేదు. మూతికి మాస్కులు కానీ,కనీసం వారి చేతులకు గ్లౌజులు కూడా లేవు. ఆ మురుగుకాలువలో మానవ మల, బురద ప్రవహిస్తుంది.



కార్మికుల ఆరోగ్యాన్ని కాపాడాలి
సీపీఐ(ఎం) పట్టణ కార్యదర్శి మాయ కృష్ణ

మురుగు కాలువలు పరిశుభ్రం చేయడానికి కార్మికులకు రక్షణ పరికరాలు, పనిముట్లు, రైన్ కోట్లు, సబ్బులు, కొబ్బరి నూనె, బూట్లు, చేతిగ్లౌజులు ఇవ్వాలి.
కార్మికులు జీవ, రసాయన ప్రమాదాలకు తరచూ అనారోగ్యాన్ని ఎదుర్కొంటున్నారు.కార్మికుల ఆరోగ్యాన్ని కాపాడడానికి పరికరాలు ఇవ్వడంతో పాటు వారికి నెలకోసారి వైద్యం శిబిరాలు ఏర్పాటు చేసి వైద్యం అందించాలి.భువనగిరి పట్టణంలో మురుగునీరు ప్రవాహానికి అంతరాయం కలిగే ప్రదేశాలను గుర్తించి ప్రత్యేకమైన చర్యలు చేపట్టాలి.

కల్వర్టు నిర్మించాలి.
మత్రిపల్లి వెంకటేశ్

పాత బస్టాండ్ నుండి హనుమాన్ వాడకు వెళ్లే రహదారిపై ఉన్న పైపులైన్ తీసివేసి కల్వర్టు నిర్మించాలి.తరచుగా పైప్‌లైన్‌లో ఇసుక మట్టి ప్లాస్టిక్ కాగితాలు నిండిపోవడంతో నీరు మురుగు కాలువ నుండి రోడ్డుమీదికి వస్తుంది.దుర్గంధమైన వాసన, దోమలు, ఈగలు పెరిగి ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. వెంటనే కల్వర్టు నిర్మించాలి.

తండ్రి కల.. భర్త ప్రోత్సాహంతో ఫలించిన ప్రతిభ

నవతెలంగాణ -తిరుమలగిరి



మండలంలోని తాటిపాముల గ్రామానికి చెందిన మందుల సరిత హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్‌గా మంచి ప్రతిభను కనబరిచారు. యాదాద్రి జోన్ 211వ ర్యాంకు కమ్యూనిటీ మహిళ విభాగంలో 4ర్యాంకుతో ప్రభుత్వ ఉద్యోగం సాధించారు. ప్రభుత్వం ఉద్యోగంలో స్థిరపడాలన్న తండ్రి కలను నెరవేర్చారు. పలు సార్లు విఫలంఅయినా పట్టు విడవకుండా చదివి భర్త ప్రోత్సాహంతో ఉద్యోగం సాధించిందని తెలిపారు.

విద్యుద్ఘాతంతో గేదె మృతి

నవతెలంగాణ -పెద్దవూర

విద్యుద్ఘాతంతో గేదె మృతిచెందిన సంఘటన మండల కేంద్రంలో మంగళవారం పోలీస్ స్టేషన్ పక్కనచోటు చేసుకుంది. బాధిత రైతు తెలిపిన వివరాల ప్రకారం.. మండల కేంద్రానికి చెందిన రైతు మట్టపల్లి గురువారెడ్డి దే ఇంటివద్దనుంచి గేదెలను తన పొలంలో మేపేందుకు వెళుతుండగా గేదెలు బెదిరి పరుగెత్తాయి. అందులో ఒకటి ట్రాన్స్ ఫార్మర్‌కు తగలడంతో విద్యుద్ఘాతానికి గురై అక్కడికక్కడే మృతి చెందింది. ఈ విషయం వెంటనే లైన్‌మెన్‌కు ఫోన్లో సమాచారం ఇవ్వగా కరెంటు బందు చేశారు. దగ్గరికి వెళ్లి చూడగా అప్పటికే మృతి చెందిది. గేదే విలువ సుమారు రూ.70వేలుఉంటుంది. రెండు నెలలు అయితే గేదె ఈనేదని, గేదె మృతిచెందడంతో జీవనధారం పోయిందని విలపించారు. జనావాసాల మధ్య ట్రాన్స్‌పార్మర్ ఏర్పాటు చేశారు కానీ ఎలాంటి రక్షణ గోడ లేదని ఉంటే గేదే బతికుండేదని తెలిపారు.

నారాయణ స్కూల్ ప్రిన్సిపాల్‌పై చర్యలు తీసుకోవాలి

నవతెలంగాణ-సూర్యాపేట కలెక్టరేట్



సూర్యాపేట జిల్లా కేంద్రంలోని నారాయణ స్కూల్‌లో పాఠాలు చెప్పాల్సిన ప్రిన్సిపాల్ నిత్యం విద్యార్థులను బూతులు తిడుతుంటాడని విద్యార్థులు ఆరోపిస్తున్నారని పీడీఎస్‌యూ రాష్ట్ర ఉపాధ్యక్షులు పోలెబోయిన కిరణ్, జిల్లా అధ్యక్షులు పుల్లూరి సింహాద్రిలు అన్నారు. ఈ చర్యలకు వ్యతిరేకంగా మంగళవారం విద్యార్థుల తల్లిదండ్రులతో పాఠశాల ముందు ధర్నా నిర్వహించి మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రిన్సిపాల్ నిర్లక్ష్య వైఖరితో విద్యార్థులు ప్రతిరోజూ ఇబ్బందులకు గురవుతున్నారని వాపోయారు. ఈ సంఘటన పై జిల్లా విద్యాశాఖ అధికారి తక్షణమే స్పందించి పాఠశాల యాజమాన్యం పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో పీడీఎస్‌యూ డివిజన్ ప్రధాన కార్యదర్శి పిడమర్తి భరత్ విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

సూర్యనారాయణుని సన్నిదిలో మాజీ ఎమ్మెల్యే

నవతెలంగాణ-అర్వపల్లి

మండల పరిధిలోని తిమ్మాపురం గ్రామ శివారులోని శ్రీ సూర్యనారాయణ స్వామి క్షేత్రం క్షేత్రాన్ని హుజూర్నగర్ మాజీ ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి ఆలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం క్షేత్ర వ్యవస్థాపకులు సౌరహరదకులు జనార్ధన స్వామి దంపతులు సైదిరెడ్డిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఘనపురం నరేష్ అర్చకులు వికాస్ పాండే అంకిత్ పాండే శ్రీరామ్ పాండే పాల్గొన్నారు.

లక్ష్మయ్య మృతికి ఐలు నల్లగొండ జిల్లా కమిటీ సంతాపం

నవతెలంగాణ -నల్గొండ కలెక్టరేట్

సీనియర్ న్యాయవాది ఐలు మాజీ రాష్ట్ర ఉపాధ్యక్షులు, కేంద్ర కమిటీ సభ్యులు, బోడిగే లక్ష్మయ్య మృతికి ఐలు నల్లగొండ జిల్లా కమిటీ మంగళవారం సంతాపాన్ని తెలిపింది. నల్గొండ జిల్లా అధ్యక్షులు అంజయ్య, కార్యదర్శి అనంతుల శంకరయ్య, లు మాట్లాడుతూ న్యాయవాదుల హక్కుల కోసం, వారి సమస్యల సాధన కోసం అనేక పోరాటంలో పాల్గొని రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా కేంద్ర కమిటీ సభ్యుడు గా కమిటీలు ఇచ్చిన పిలుపుల్లో పాల్గొని సమరశీల పోరాటాలు నడిపిన వ్యక్తి చని పోవడం న్యాయవాదులుగా తీరని లోటు అని అన్నారు. వారి పార్థివ దేహాన్ని ఏయిమ్స్ బీబీనగర్ అప్పజెప్పడం గొప్ప నిర్ణయం తీసుకున్నాడని కొనియాడారు. ఈ కార్యక్రమం లో జిల్లా ఉపాధ్యక్షులు నర్సాజి, బ్రహ్మాచారి, తదితరులు పాల్గొన్నారు.

చిట్యాల : సీనియర్ అడ్వకేట్, ఆల్ ఇండియా లాయర్స్ అసోసియేషన్ నాయకులు బొడిగె లక్ష్మయ్య అకాల మరణం పట్ల అడ్వకేట్ లు జిట్ట నగేష్, మాదగోని వెంకటేశం సంతాపం వ్యక్తం చేశారు. రామన్నపేట మండలం శోభనాద్రి పురం గ్రామానికి చెందిన లక్ష్మయ్య రామన్నపేట కోర్టులో చాలా కాలం న్యాయవాది గా పని చేశారని తెలిపారు.మలిదశ తెలంగాణ ఉద్యమం సందర్భంగా అనేక ఆందోళన, పోరాట కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొన్నారని కొనియాడారు.వారి మరణం పట్ల కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతి, సంతాపం వ్యక్తం చేశారు.



స్వచ్ఛత హి సేవా కార్యక్రమం

నవతెలంగాణ-నేరేడుచర్ల

నేరేడు చర్ల మండల పరిధిలోని ముకుందాపురం, పెంచికల్ దిన్న గ్రామాల్లో కొనసాగుతున్న స్వచ్ఛత సేవ కార్యక్రమంలో మంగళవారం పాల్గొన్న ఎంపిడిఓ సోమ సుందర్ రెడ్డి.అనంతరం అంగన్వాడీ కేంద్రాన్ని తనిఖీ చేశారు.ప్రాథమిక పాఠశాలలో క్రీడలు, సంగీతం, పెయింటింగ్ పోటీలు,పారిశుద్యం, మధ్యాహ్న భోజనం గురించి పరిశీలించారు.అలాగే ఎంపీడబ్ల్యూలకు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పంచాయతి కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

రక్తదానం వెలకట్టలేనిది

నవతెలంగాణ-కోదాడటౌన్

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జన్మదిన వారోత్సవాల్లో భాగంగా బీజేపీ ఆధ్వర్యంలో మంగళవారం రక్తదాన శిబిరం నిర్వహించారు. కోదాడ పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో బీజేపీ శ్రేణులు ఏర్పాటుచేసిన రక్తదాన శిబిరాన్ని సూర్యాపేట జిల్లా అధ్యక్షులు బొబ్బ భాగ్యరెడ్డి పాల్గొని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కోదాడ నియోజకవర్గ కన్వీనర్ కనగాల నారాయణ, రాష్ట్ర ఓబిసి మోర్చా నాయకులు బోలిశెట్టి కృష్ణయ్య,అక్కిరాజు యశ్వంత్, వంగవీటి శ్రీనివాసరావు, సాతులూరి హనుమంతరావు, భాగ్యరాజ్, ఓరుగంటి కిట్టు, దుగ్గి వెంకటేష్, నరేష్, పటేల్, హర్ష పాల్గొన్నారు.



అన్నదాన కార్యక్రమాలు

నవతెలంగాణ-కోదాడ టౌన్

కోదాడ లోని శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయ ప్రాంగణంలో వేంచేసి ఉన్న శ్రీ అభయాంజనేయ స్వామి వారి సన్నిధిలో 114వ మంగళవారం అన్నప్రసాద వితరణ సుమారు 350 మంది భక్తులకు పబ్బిశెట్టి.కళావతి మన్నేపల్లి.వెంకటేశ్వర్లు షేక్. కమ్రుంబి పెనుగొండ.అప్పారావు పోలా.చైతన్య వి.శ్రీనివాసరావు నిర్వహించారు. ఆలయ అధ్యక్షుడు జూకూరి.అంజయ్య మాట్లాడుతూ ప్రతి మంగళవారం ఆలయంలో అన్నదానం నిర్వహించడం చాలా అభినందనీయమని భవిష్యత్తులో మరింత మంది దాతలు ముందుకు రావాలని కోరారు ఈ కార్యక్రమంలో హనుమంతరావు సెక్రటరీ తిరుపతయ్య పి.నారాయణరావు వ డాక్టర్ ఇరుగు.శ్రీకాంత్ .శేషు వి.పుల్లయ్య మరియు ఆలయ అర్చకులు వెంకటకృష్ణ తదితర ప్రముఖులు పాల్గొన్నారు

అభయాంజనేయ స్వామి దేవాలయంలో

కోదాడ పట్టణంలోని వీరబ్రహ్మేంద్ర స్వామి దేవాలయంలో కొలువై ఉన్న అభయాంజనేయ స్వామి ఆలయంలో మంగళవారం కావడంతో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని స్వామి వారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో భక్తుల కొరకు అన్నదానం దాతలు పబ్బిశెట్టి రాంబాబు జ్ఞాపకార్థం సతీమణి కళావతి, మన్నేపల్లి వెంకటేశ్వర్లు, వరలక్ష్మి షేక్ జానీబియా జ్ఞాపకార్థం సతీమణి షేక్ ఖమ్రున్ బి పెనుగొండ అప్పారావు, నాగమణి లతో పాటు నెలవారి దాతల సహకారంతో ఏర్పాటు చేసిన అన్నదానాన్ని దాతలు, ఆలయ కమిటీ సభ్యులు కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు జూకురి అంజయ్య,ఆలయ సెక్రటరీ కోట. తిరుపతయ్య, అన్నదాన నిర్వాహకులు దేవరశెట్టి. హనుమంతరావు ఆలయ కమిటీ సభ్యులు కృష్ణమూర్తి, సత్యం, బ్యాటరీ చారి, వంశీకృష్ణ తదితరులు పాల్గొన్నారు



మంచినీటి సహాయకులకు శిక్షణ

నవతెలంగాణ-రామన్నపేట

కలెక్టర్ అదేశాల ఆదేశాల మేరకు మంచినీటి సహాయకుడు మిషన్ భగీరథ శాఖ ఆధ్వర్యంలో మంగళవారం మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలలో పనిచేయుచున్న సహాయకులకు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో శిక్షణాకార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా స్థానిక ఎంపీడీవో యాకూబ్ భూక్యానాయక్ మాట్లాడుతూ మంచినీటి సహాయకుడిగా నియమించబడిన వారు ఈ శిక్షణ కార్యక్రమాన్ని చేసుకోవాలన్నారు. గ్రామాలలో మంచినీటి సమస్య లేకుండా చూసుకునే బాధ్యత కూడా మీదేనని ఆయన సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో మిషన్ భగీరథ ఏఈలు, ఎంపీఓ, అన్ని గ్రామ పంచాయతీల గ్రామ మంచినీటి సహాయకులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డికి సన్మానం

నవతెలంగాణ- మునుగోడు

మండలంలోని కొరటికల్ గ్రామానికి పలు అభివృద్ధి కార్యక్రమాలకు మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కోట్ల రూపాయల నిధులు మంజూరు చేయడంతో మంగళవారం ఆ గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు హైదరాబాదులోని ఎమ్మెల్యే నివాసంలో ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి పుష్పగుచ్ఛం అందజేసి ఘనంగా సన్మానించారు . ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కొరటికల్ గ్రామము నుండి శిర్ధపల్లి గ్రామానికి వెళ్లే రోడ్డు నిర్మాణంకు3 కోట్లు 45 లక్షలు , కొరటికల్ నుండి మునుగోడు వరకు దుబ్బ కాలువ మీదుగా ఉన్న రోడ్డు కు 50 లక్షలు . కొరటికల్ దుబ్బాకాలువ గ్రామాల మధ్య సోలిపురం వాగు పైన చెక్ డ్యాం, దుబ్బకాలువ లక్ష్మీదేవి గూడెం గ్రామాల మధ్య మర్రి వాగుపై చెక్ డ్యాం నిర్మాణపనులకు 4 కోట్ల పైచిలుకు నిధులు మంజూరు చేసినట్లు తెలిపారు . ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు దండు లింగస్వామి ,మందుల అంజయ్య



,మందుల బీరప్ప ,యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి మందుల సైదులు , మాజీ సర్పంచ్ అరకంటి పాపయ్య ,గంజి ధనుంజయ , మందులస్వామి, చిలకరాజు నరసింహ, పాలంచి రాజు , మందుల సైదులు తదితరులు పాల్గొన్నారు.

కక్కిరేణి జెడ్పీహెచ్‌ఎస్‌లో సీసీకెమెరాలు ప్రారంభం

నవతెలంగాణ-రామన్నపేట

మండలంలోని కక్కిరేణి గ్రామ జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో దాతల సహకారంతో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను సీఐ నిగిడాల వెంకటేశ్వర్లు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీసీ కెమెరాలు పెట్టుకోవడం శుభ పరిణామమని, దాతలు ముందుకు వచ్చి సీసీ కెమెరాలు అందించడం అభినందనీయమన్నారు.సీసీ కెమెరాల అందించిన దాతలు ప్రభావతి రామకృష్ణ, పీఏసీఎస్ డైరెక్టర్ పిట్ట రాంరెడ్డి, మాజీ సర్పంచ్ పిట్ట కృష్ణారెడ్డి, జగన్‌లను సత్కరించారు. పాఠశాల ఆవరణలో సీఐ, ఎస్ఐ, ఉపాధ్యాయులు కలిసి మొక్కలు నాటారు.పాఠశాల హెచ్ఎం ఎన్.హనుమంతు అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమంలో రామన్నపేట సబ్ఇన్‌స్పెక్టర్ మల్లయ్య, సామాజిక కార్యకర్త వేముల సైదులు, సోమేశ్వరరావు, ముక్కాముల శ్రీను, పాఠశాల ఉపాధ్యాయులు ప్రద్యుమ్నాచారి, చొల్లేటి రాజన్‌బాబు, భద్రయ్య, రమేష్, శేఖర్‌రెడ్డి, శ్రీనివాసరావు, జ్యోతి, ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు గణేష్, గోపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.





పీడీఎస్‌యూ అర్ధశతాబ్ధ సభలను జయప్రదం చేయండి

నవతెలంగాణ-నకిరేకల్

అక్టోబర్ 24న హైదరాబాద్ ఉస్మానియా యూనివర్సిటీ ఠాగూర్ ఆడిటోరియంలో జరిగే పీడీఎస్‌యూ అర్ధ శతాబ్ద సభలను విజయవంతం చేయాలని ఆ సంఘం జిల్లా కార్యదర్శి పోలే పవన్, పూర్వ విద్యార్థి నాయకుడు అంబటి చిరంజీవి కోరారు. మంగళవారం నకిరేకల్ పట్టణంలో అర్ధ శతాబ్ది ఉత్సవాల పోస్టర్ ను విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు పిట్టల అనిల్, హేమంత్,రాజశేఖర్, ప్రసాద్, నరేష్, హరికృష్ణ, నాగార్జున, సురేష్, ప్రభు,శంకర్, సాత్విక, కేతన్, ఎల్లేశ్, నరహరి తదితరులు పాల్గొన్నారు.



పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

నవతెలంగాణ-తిరుమలగిరి

ప్రతి ఒక్కరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని తిరుమలగిరి మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ సంజీవ్ తెలిపారు. స్వచ్ఛత హి సేవా కార్యక్రమంలో భాగంగా మంగళవారం మున్సిపాలిటీ చైర్మన్ శాగంటి అనసూయ రాములు ఆదేశానుసారం కమిషనర్ బుచ్చిబాబు ఆధ్వర్యంలో అనంతారం మోడల్ స్కూల్లో విద్యార్థులు, ఉపాధ్యాయులు కలిసి చెట్లు నాటారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, విద్యార్థులు మున్సిపాలిటీ సిబ్బంది



విద్యార్థులకు మెటీరియల్ అందజేత

నవతెలంగాణ-అర్వపల్లి

విద్యార్థులకు మెటీరియల్ అందజేయడం చాలా సంతోషకరమని మండల ఎంఈఓ బాలు నాయక్ అన్నారు. మంగళవారం టిపియూఎస్ సంఘం ఆధ్వర్యంలో ఆ సంఘం బాధ్యురాలు సంధ్యారాణి చేతుల మీదుగా రాజారెడ్డిగూడెం పాఠశాలకు చెందిన 8వ తరగతి విద్యార్థులు ఎన్ఎంఎస్‌కు చదువుతున్న సందర్భంగా విద్యార్థులకు మెటీరియల్లు అందజేశారు.

'హాస్టల్స్‌ను గాలికొదిలేసిన ప్రభుత్వం'

నవ తెలంగాణ- దేవరకొండ

ఎస్సీ,బీసీ,ఎస్టీ హాస్టల్స్ ను కాంగ్రెస్ ప్రభుత్వం గాలికి వదిలేసిందని బీఆర్ఎస్వీ దేవరకొండ నియోజకవర్గ అధ్యక్షులు బొడ్డుపల్లి కృష్ణ ఆరోపించారు. మంగళవారం స్థానికంగా అయన మాట్లాడుతూ ఇష్టం వచ్చినట్టు వ్యవహరిస్తున్న హాస్టల్స్ వార్డెన్లు, పట్టించుకోని అధికారులు అన్నారు. కాస్మొటిక్,మెస్ చార్జీలు ప్రభుత్వం విడుదల చేయాలని డిమాండు చేశారు.ప్రభుత్వం వచ్చి 9నెలలు గడుస్తున్న నేటికీ ఒక్క రూపాయ కూడ కాస్మొటిక్,మెస్ చార్జీలు ప్రభుత్వం విడుదల చేయలేదన్నారు.